# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
31-07-2023

వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 180
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


శ్రావణ మాసం, సోమవారం, తిథి : త్రయోదశి ఉ.07.26 వరకు, నక్షత్రం: పూర్వాషాడ, సా :06.58 వరకు, వర్జ్యం: ఉ.02.00-03.24 వరకు, దుర్ముహూర్తం: మ.03.21-04.12 వరకు, రాహుకాలం: ఉ.07.34-09.10 వరకు



## కశ్మీర్ లోయలోకి తేజస్ యుద్ధ విమానాలు

ఫైటర్ పైలట్లకు మరింత మెరుగైన అభ్యాసాలు
విస్తృతంగా ఈ విమానాలను నడపనున్నారు
రక్షణ శాఖ అధికారులు వెల్లడి 8

# అమరవీరుల గౌరవార్థం

## మేరీ మతి మేరా దేశ్..

ఆకాశవాణి ద్వారా ప్రధాని మోదీ మన్ కీ బాత్

అమెరికా వందకుపైగా కళాఖండాలు భారత్‌కు తిరిగి ఇచ్చింది

కళాఖండాలు ఇచ్చిన అమెరికా ప్రభుత్వానికి ధన్యవాదాలు : ప్రధాని

దేశం నలు మూలల నుంచి 7500 కలశాల్లో మట్టి, మొక్కలు తీసుకెళ్తాం

'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'కు ప్రతీకగా నిలిచే మట్టి, మొక్కలను కలిపే 'అమృత వాటిక' నిర్మిస్తాం

ప్రధాని మోదీ ప్రకటన





**న్యూఢిల్లీ, జూలై 30 (మనం న్యూస్) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నెలవారీ రేడియో ప్రసంగం మన్ కీ బాత్‌లో ఆదివారం దేశంలోని అమరవీరుల యోధులకు గౌరవం కోసం 'మేరీ మతి మేరా దేశ్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. భారత దేశానికి పురాతన కళాఖండాలను తిరిగి ఇచ్చినందుకు అమెరికా ప్రభుత్వానికి మరియు మగ తోడు లేకుండా మహిళలు హజ్‌కు వెళ్లేందుకు అనుమతించినందుకు సౌదీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వారం ఎపిసోడ్‌లో మోదీ కీలక ప్రకటన చేశారు. 'మేరీ మతి మేరా దేశ్' ప్రచారం కింద, మన అమర అమరవీరుల స్మారకార్థం దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతుందని ప్రధాని మోదీ అన్నారు. 'ఈ దిగ్గజాల జ్ఞాపకార్థం, దేశంలోని లక్షలాది గ్రామ పంచాయతీలలో ప్రత్యేక శాసనాలు కూడా ఏర్పాటు చేయబడతాయి,' అని ఆయన చెప్పారు, దేశవ్యాప్తంగా 'అమృత్ కలష్ యాత్ర' కూడా నిర్వహించబడుతుంది. 'అమృత్ కలాష్ యాత్ర'లో భాగంగా దేశంలోని నలుమూలల నుంచి ఢిల్లీకి 7,500 కలశాల్లో మట్టి, మొక్కలు తీసుకెళ్తామని ప్రధాని మోదీ తెలిపారు. జాతీయ యుద్ధ స్మారకం సమీపంలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'కు ప్రతీకగా నిలిచే మట్టి, మొక్కలను కలిపే 'అమృత వాటిక' నిర్మిస్తామని చెప్పారు. 'నేను గత సంవత్సరం ఎర్రకోట నుండి అమృత్ కాల్ యొక్క తదుపరి 25 సంవత్సరాలు ..మిగతా 2లో




## వెజ్-నాన్‌వెజ్ వివాదం

ఐఐటీ బాంబేలో కొత్త వివాదం..

నాన్ వెజిటేరియన్లు వేరే చోట కూర్చోవాలంటూ..

సామాజిక మాధ్యమాల్లో విద్యార్థుల పోస్టులు!

**ముంబయి, జూలై 30 :** ఐఐటీ బాంబేలో ఆహార అలవాట్లపై వివక్ష చూపుతున్నారనే కొత్త వివాదం తెర మీదకు వచ్చింది. హాస్టల్ క్యాంటీన్‌లో నాన్వెజ్ భుజించే ఓ విద్యార్థిని మరో విద్యార్థి అవమానపరిచారని ఓ స్టుడెంట్ తెలిపాడు. హాస్టల్ క్యాంటీన్ 12లో ఈ ఘటన వెలుగులోకి వచ్చినట్లు చెప్పాడు. క్యాంటీన్‌లో శాఖాహారం తినే వారికి మాత్రమే ఇక్కడ కూర్చోవాలి అంటూ పోస్టర్లు కూడా అంటించినట్లు వెల్లడించాడు. ఆ ప్రదేశాల్లో నాన్ వెజిటేరియన్లు ఖాళీ చేయాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నాడు. హాస్టల్లో తినే ఆహారం ఆధారంగా ఏమైనా విభజన ఉందా? అనే అంశంపై ఆర్టీఐలో సమాధానం కోరినట్లు విద్యార్థులు తెలిపారు. అయితే.. ఈ ప్రశ్నకు ఫుడ్ ఆధారంగా ఎలాంటి వివక్ష లేదని యాజమాన్యం నుంచి ..మిగతా 2లో



## పీఎస్ఎల్వీ సీ-56 విజయవంతం

నింగిలోకి దూసుకెళ్లిన పిఎస్ఎల్‌వి సీ-56
సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు : సోమనాథ్
సెప్టెంబర్‌లో మరో పిఎస్ఎల్‌వి ప్రయోగం : ఇస్రో చైర్మన్ 2



## శాంతి పునరుద్ధరణే తక్షణ కర్తవ్యం

గవర్నర్‌తో 'ఇండియా' నేతలు భేటీ
21 మంది ఎంపీలు గవర్నర్‌కు మెమోరాండం సమర్పణ
రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయి
శాంతి, సామరస్యాన్ని తక్షణం పునరుద్ధరించాలని కోరుతున్నాం
బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపీల బృందం 8



## ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం

125 మంది పేషంట్ల తరలింపు
పది అంతస్తులున్న ఈ ఆస్పత్రి బేస్‌మెంట్‌లో మంటలు ఎగసి పడి దట్టంగా పొగ కమ్ముకుంది 8



## రాష్ట్రపతికి అధికారాల ఐఐఎంల బిల్లు.. 8

# కార్మికుల శ్రమతోనే ప్రగతి

ప్రతి ఒక్క కార్మికుడికి కార్మిక బీమా తప్పని సరి

జిల్లాకో కార్మిక భవన్

కార్మిక శాఖమంత్రి మల్లారెడ్డి ప్రకటన

కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు



**సిద్దిపేట, జూలై 30, (మనం న్యూస్ ప్రతినిధి):** ప్రభుత్వమైనా, ప్రైవేటైనా నడిచేది కార్మికుడి కష్టం మీదనే నని, కార్మికుడి చెమట చుక్కతోనే ప్రగతి ముందుకు సాగుతుందని రైతుబీమా తరహాలో కార్మికులకు కార్మిక బీమాను చేయాలని నిర్ణయించినట్లు మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీశైలం అధ్యక్షతన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన భవన నిర్మాణ కార్మికుల బహిరంగ సభ జరగగా ఈ సభకు మంత్రి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో భవన నిర్మాణ రంగ కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. కార్మికులు కుటుంబ బాధ్యతను మరువద్దని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. కార్మికుల బీమాకు డిజిటల్ కార్డుల రూపకల్పనకు స్పెషల్ డ్రైవ్ చేపడుతామన్నారు. మార్గదర్శకాలకు అనుగుణంగా సభ్యత్వం పొందిన కార్మికుడికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు అందేటట్టు కృషి చేస్తానన్నారు. డిజిటల్ కార్డు రెన్యువల్ పది సంవత్సరాలకు పెంచినట్లు తెలిపారు. కార్మిక బీమా ..మిగతా 2లో

# పాలమూరుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల్లో ఫామ్‌హౌస్

కేటీఆర్‌కు వంద ఎకరాల్లో

కానీ దత్తత తీసుకున్న పాలమూరు జిల్లా మాత్రం పడావు

టీపీసీసీ చీఫ్ రేవంత్ ధ్వజం

పార్టీలో పలువురు చేరిక



**హైదరాబాద్, జూలై 30 (మనం న్యూస్):** పాలమూరు జిల్లా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో మోసపోయిందని టీపీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికల్లో సిఎం కెసిఆర్ పాలమూరు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రేవంత్ రెడ్డి కోరారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలలో, కేటీఆర్‌కు వంద ఎకరాలలో ఫామ్ హౌస్‌లు, రూ.వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూ ములు, టీవీలు, పేపర్లు వచ్చాయి కానీ దత్తత తీసుకున్న పాలమూరు మాత్రం పడావు పడిందన్నారు. ఉద్యమ సమయంలో ఎంపీగా గెలిపించిన మహబూబ్‌నగర్ జిల్లాకు, ..మిగతా 2లో



## సర్వం కోల్పోయాం ప్రాణాలే మిగిలాయి

కేంద్ర మంత్రితో మొరంచ పల్లె వాసులమొర

అన్యాయం అయిపోయాం ఆదుకోండి

మోరంచవాసుల కన్నీరు గాథ

వివరాలు.. 2లో

# మోరంచపల్లి ప్రజలను ఆదుకుంటాం

బాధితులను చూసి చలించి పోయిన కేంద్ర మంత్రి

రాష్ట్రప్రభుత్వం సాయం చేయదు.. కేంద్రాన్ని చేయనియ్యదు

రూ.900 కోట్ల విపత్తు నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడాలి

మృతుల కుటుంబాలకు రూ.4లక్షలు ఎక్స్‌గ్రేషియా

హైకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవట్లే



ఆపద వేళ రాజకీయాలొద్దు.. : కిషన్ రెడ్డి

నేడు వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటించనున్న కేంద్ర బృందం

## నేడు కేబినెట్ భేటీ

**హైదరాబాద్, జూలై 30 (మనం న్యూస్):** నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన సెక్రటేరియట్ లో మధ్యాహ్నం 2 గంటల నుంచి జరిగే మీటింగ్ లో దాదాపు 40 నుంచి 50 అంశాలపై చర్చ జరగనుంది. రాష్ట్రంలో వరదలు, ప్రభుత్వం తీసుకున్న చర్యలపై కేబినెట్ సమీక్ష చేయనుంది. అకాల వర్షాలతో రాష్ట్ర వ్యవసాయ రంగంలో తలెత్తిన పరిస్థితులను అంచనా వేస్తూ, అనుసరించాల్సిన ప్రత్యామ్నాయాలపై మంత్రులు చర్చించనున్నారని ప్రభుత్వం తెలిపింది. వర్షాలు, వరదలకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టాన్ని కేబినెట్ అంచనా వేయనుందని ప్రకటించింది. ఆగస్టు 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్నందును వీటిపై కూడా కేబినెట్ భేటీలో చర్చించనుంది.

## మంచిమాట

ఒకరి తలరాతను మంచిగా మార్చే శక్తి మనకు లేకపోవచ్చు.. ఒకరు మన వల్ల సంతోషంగా జీవించేలా మార్చే శక్తి మనలోనే ఉంది. అది కేవలం కల్మషం లేని మనస్సుతోనే సాధ్యం..!

శుభోదయం

## పీఎస్ఎల్వీ సీ-56 విజయవంతం



శ్రీహరికోట, జూలై 30 (మనం న్యూస్): పీఎస్ఎల్వీ సీ-56 ప్రయోగం విజయవంతమైంది. దీని ద్వారా సింగపూర్‌కు చెందిన డీఎస్-సార్ ప్రధాన ఉపగ్రహంతో పాటు ఆరు చిన్న ఉపగ్రహాలను ఎర్త్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టారు. మొత్తం 420కిలోల బరువుగల 7 ఉపగ్రహాలను పిఎస్ఎల్‌వీ సీ-56 మోసుకెళ్లింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ఆదివారం ఉదయం 6.31 గంటలకు పిఎస్ఎల్‌వీ-సి56 వాహకనౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ఏడాది ఇస్రో ప్రయోగించిన వాణిజ్య ఉపగ్రహ ప్రయోగాల్లో ఇది మూడోది కావడం విశేషం. ప్రయోగం విజయవంతమైన అనంతరం ఇస్రో అధిపతి డా.సోమనాథ్ మాట్లాడుతూ ఉపగ్రహాలను కచ్చితమైన కక్ష్యలోకి వాహకనౌక ప్రవేశపెట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. 'పిఎస్ఎల్‌వీ శ్రేణిలో మరిన్ని ప్రయోగాలు చేపట్టబోతున్నాం. ఇస్రోపై నమ్మకం ఉంచిన సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని సోమనాథ్ అన్నారు. ఇది సింగపూర్ ప్రభుత్వంలోని వివిధ ఏజెన్సీలకు ఉపగ్రహ చిత్రాలను తీసి పంపిస్తుంది. తాజా ప్రయోగంతో ఇస్రో శాస్త్రవేత్తల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. శాస్త్రవేత్తలను ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ అభినందించారు.

### సెప్టెంబర్‌లో మరో పిఎస్ఎల్‌వీ ప్రయోగం : ఇస్రో ఛైర్మన్

పిఎస్ఎల్‌వీ సీ 56 రాకెట్ ప్రయోగం విజయవంతమైందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ చెప్పారు. ఇదే శ్రేణిలో మరిన్ని ప్రయోగాలు చేపడుతున్నామన్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో మరో పీఎస్ఎల్వీ ప్రయోగం ఉంటుందని ఆయన తెలిపారు. గగన్‌యాన్, ఎస్ఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ మార్క్ 3 ప్రయోగాలకు సిద్ధమవుతున్నామని చెప్పారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఒకే నెలలో రెండు ప్రయోగాలను విజయవంతంగా చేపట్టింది.

## వెజ్-నాన్‌వెజ్ వివాదం

(మొదటిపేజీ తరువాయి)

బదులు సమాధానం కూడా వచ్చిందని పేర్కొన్నాడు. అయినప్పటికీ ఈ విధంగా వివాదం కొనసాగుతోందని తెలిపాడు. ఈ రకమైన వివక్ష తమకు అవమానకరమని కొంత మంది విద్యార్థులు ట్విట్టర్లో పోస్టు చేశారు. అంబేద్కర్ పెరియార్ పూలే స్టడీ సర్కిల్ (ఏపీపీఎస్సీ) విద్యార్థులు ఈ అంశంపై స్పందించారు. ఆహారం ఆధారంగా ఎలాంటి విభజన లేదని ఆర్టీఐలో సమాధానం వచ్చినప్పటికీ కొందరు ఈ రకమైన వివక్షను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'విజిటేరియన్స్ ఓన్లీ' అనే పోస్టర్లని క్యాంటీన్ గోడలకు అంటించారని తెలిపారు. తాము ఉన్నత వర్గాలమని చాటుకోవడానికే కొందరు ఈ రకమైన వివక్ష చూపుతున్నారని విద్యార్థులు చెప్పారు. అట్టడుగు వర్గాల విద్యార్థులను అవమానపరచడమేనని అన్నారు. ఈ అంశంపై ఐఐటీ డైరక్టర్ నుంచి గానీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. నాన్‌వెజిటేరియన్ విద్యార్థులు ప్రత్యేక ప్లేట్లను ఉపయోగించాలనే ఘటనలు 2018లోనూ జరిగినట్లు చెప్పారు.

## పాలమూరుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కాంగ్రెస్లో చేరిన మహబూబ్ నగర్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాధ అమర్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అమరెందర్ రాజు, కౌన్సిలర్ రమాదేవితో పాటు ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీగా గెలిపిస్తే తన ఇల్లును అమ్మి పాలమూరును అభివృద్ధి చేస్తానని చెప్పిన కేసీఆర్ సీఎం అయి తొమ్మిదేళ్లయినా అతీగతీ లేకుండా పోయిందన్నారు. పాలమూరు జిల్లాను అద్దంలా మారుస్తానన్న హామీ ఏమైందన్నారు.

### వక్ఫ్ భూములనూ వదలని మంత్రి శ్రీనివాస్ గౌడ్

జిల్లాలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ భూకబ్జాలకు పాల్పడుతున్నారని, వక్ఫ్ భూములను సైతం వదలకుండా ఆక్రమణలకు పాల్పడుతున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ల్యాండ్, శాండ్, మైన్, వైన్.. ఏ దందాలో చూసినా బీఆరెస్ నేతలే ఉన్నారని, వాళ్ల అరాచకాలను ఎదిరించేందుకు కాంగ్రెస్‌లో చేరడం అభినందనీయమన్నారు. పోలీసులు, అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరించవద్దని, అక్రమ కేసులు పెడితేమిత్తితో సహా చెల్లిస్తామని రేవంత్ హెచ్చరించారు.

## తెలంగాణలో రానున్న 3 రోజులు మోస్తరు వర్షాలు!



హైదరాబాద్: తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళవారం (ఆగస్టు 1న) ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం రాష్ట్రంలో పశ్చిమ దిక్కు నుంచి గాలులు వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

# అమరవీరుల గౌరవార్థం




(మొదటిపేజీ తరువాయి)

'పంచ ప్రాణ' గురించి మాట్లాడాను. 'మేరి మతి మేరా దేశ్' ప్రచారంలో పాల్గొనడం ద్వారా, ఈ 'ఐదు సంకల్పాలను' నెరవేర్చడానికి మేము కూడా ప్రమాణం చేస్తాము, అని ఆయన అన్నారు. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు దేశం మొత్తం 'హర్ ఘర్ తిరంగ అభియాన్' కోసం తరలివచ్చిన విషయాన్ని హైలైట్ చేస్తూ, ప్రమాణ స్వీకారం చేస్తూ, దేశంలోని పవిత్ర మట్టిని పట్టుకుని తమ సెల్ఫీలను yuva.gov.inలో అప్‌లోడ్ చేయాలని ఆయన ప్రేక్షకులకు పిలుపునిచ్చారు. 'అలాగే, ఈసారి కూడా మనం ప్రతి ఇంటిలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి మరియు ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలి. ఈ ఏడాది వరదలు, కొండచరియలు విరిగిపడటం మరియు తుఫానుల వల్ల నష్టపోయిన ప్రజల ప్రాణాలను కాపాడినందుకు జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సిబ్బందిని కూడా ప్రధాని మోదీ ప్రశంసించారు. యమునా సహా అనేక నదులలో వరదల కారణంగా, అనేక ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడవలసి వచ్చింది. కొండ ప్రాంతాలలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. ఇదిలా ఉండగా, దేశంలోని పశ్చిమ ప్రాంతంలో, బైపార్జోయ్ తుఫాను కొంతకాలం క్రితం గుజరాత్లోని ప్రాంతాలను కూడా తాకింది. కానీ ఇన్ని విపత్తుల మధ్య, మనమందరం దేశవాసులం మరోసారి సమిష్టి కృషి శక్తిని తెరపైకి తెచ్చాము, అని ప్రధాని అన్నారు. 'స్థానిక ప్రజలు, ఎన్‌డిఆర్‌ఎఫ్ జవాన్లు, స్థానిక పరిపాలన నుండి వచ్చిన వారు ఇటువంటి విపత్తులను ఎదుర్కోవడానికి పగలు మరియు రాత్రి శ్రమించారు. వందకు పైగా అరుదైన, పురాతన కళాఖండాలను భారత్‌కు తిరిగి అందించినందుకు అమెరికా ప్రభుత్వానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశానికి తిరిగి వచ్చిన ఈ కళాఖండాలు 2,500 నుండి 250 సంవత్సరాల నాటివి. ఈ అరుదైన వస్తువులు దేశంలోని వివిధ ప్రాంతాలకు సంబంధించినవని తెలుసుకుంటే మీరు కూడా సంతోషిస్తారు అని, వీటిని టెర్రకోట, రాయి, మెటల్ మరియు కలపతో తయారు చేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో కొన్ని మీలో ఆశ్చర్యాన్ని నింపే విధంగా ఉంటాయి. వాటిని ఒక్కసారి చూస్తే మైమరచిపోతారు. వీటిలో 11వ శతాబ్దానికి చెందిన అందమైన ఇసుకరాయి శిల్పాన్ని కూడా మీరు చూడవచ్చు. ఇది మధ్యప్రదేశ్‌కు చెందిన 'అప్సర' డ్యాన్స్ యొక్క ఆర్ట్‌వర్క్, అని అతను చెప్పాడు. ఈ జాబితాలో చోళుల కాలం నాటి అనేక విగ్రహాలు ఉన్నాయని, 12వ శతాబ్దానికి చెందిన దేవి మరియు మురుగన్ విగ్రహాలు తమిళనాడు యొక్క గొప్ప సంస్కృతితో ముడిపడి ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దాదాపు వెయ్యి సంవత్సరాల నాటి గణేశుడి కాంస్య విగ్రహం కూడా భారతదేశానికి తిరిగి వచ్చింది. లలితాసన్‌లోని ఉమా-మహేశ్వర విగ్రహం 11వ శతాబ్దానికి చెందినదని చెబుతారు, ఇందులో ఇద్దరూ నందిపై కూర్చున్నారు. జైన తీర్థంకరుల రెండు రాతి విగ్రహాలు కూడా భారతదేశానికి తిరిగి వచ్చాయి. భగవాన్ సూర్య దేవ్ యొక్క రెండు విగ్రహాలు కూడా మిమ్మల్ని ఆకర్షించగలవు, అని అతను చెప్పాడు. వీటిలో ఒకటి ఇసుకరాయితో తయారు చేయబడింది. తిరిగి వచ్చిన వస్తువులలో కలపతో చేసిన ప్యానెల్ ఉంది, ఇది సముద్ర మథనం యొక్క కథను తెరపైకి తెస్తుంది. 16-17వ శతాబ్దానికి చెందిన ఈ ప్యానెల్ దక్షిణ భారతదేశంతో ముడిపడి ఉందన్నారు. గతే డాది అక్టోబర్‌లో ఉత్తరాఖండ్ మహిళల నుంచి తాను ప్రత్యేకంగా అందుకున్న భోజ్‌పత్ర గురించి ప్రధాని మోదీ ఈ కార్యక్రమంలో మాట్లాడారు. విభిన్నమైన కళాకృతిని భోజ్‌పత్రంపై వారు తనకు బహూకరించినట్లు తెలిపారు. పురాతన కాలం నుంచి గ్రంథాలు, పుస్తకాలను భోజ్‌పత్రాలలోనే భద్రపరుస్తున్నట్లు ప్రధాని మోదీ చెప్పారు. ఉత్తరాఖండ్‌కు వెళ్లే పర్యాటకులు స్థానిక ఉత్పత్తులను ఎక్కువగా కొనేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఐరోపా, ఆసియాతోపాటు హిమాలయాల్లో పెరిగే బెతులా యుటిలిస్ లేదా హిమాలయన్ బిర్చ్ అనే మొక్క బెరడునే భోజ్‌పత్ర అని పిలుస్తారు. కాగితం కనిపెట్టక ముందు ఈ చెట్టు బెరడుపైనే గ్రంథాలు రాసేవారు. మహాభారతం కూడా భోజపాత్రపై వ్రాయబడిందని చెప్పాడు. మగ సహచరుడు లేదా మెహ్రం లేకుండా హజ్ చేసిన 4,000 మందికి పైగా మహిళల గురించి మాట్లాడుతూ, ఇది చాలా పెద్ద పరివర్తన అని అన్నారు. ఇంతకుముందు, ముస్లిం మహిళలు మెహ్రం లేకుండా హజ్ చేయడానికి అనుమతించబడలేదు. మన్ కీ బాత్ ద్వారా సౌదీ అరేబియా ప్రభుత్వానికి కూడా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మెహ్రం లేకుండా హజ్‌కు వెళ్లే మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా సమన్వయకర్తలను నియమించారు. గత కొన్నేళ్లుగా హజ్ విధానంలో చేసిన మార్పులను ప్రస్తావిస్తూ, ఇప్పుడు, ఎక్కువ మంది ప్రజలు హజ్‌కు వెళ్లే అవకాశాన్ని పొందుతున్నారు. హజ్ తీర్థయాత్ర నుండి తిరిగి వచ్చిన ప్రజలు, ముఖ్యంగా మా తల్లులు మరియు సోదరీమణులు తమ లేఖల ద్వారా ఇచ్చిన ఆశీర్వాదం చాలా స్ఫూర్తిదాయకం. రెండు వారాల క్రితం డ్రగ్స్‌పై భారత్ భారీ చర్య తీసుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సుమారు 1.5లక్షల కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత, దానిని ధ్వంసం చేశారు. 10 లక్షల కిలోల డ్రగ్స్‌ను నాశనం చేసిన భారత్ కూడా అద్వితీయ రికార్డు సృష్టించింది. ఈ డ్రగ్స్ ఖరీదు రూ.12,000 కోట్లకు పైగా ఉంది' అని ఆయన చెప్పారు. వారణాసి, అయోధ్య, మధుర మరియు ఉజ్జయిని వంటి భారతీయ పుణ్యక్షేత్రాలు ప్రపంచవ్యాప్తంగా సందర్శకులను ఆకర్షిస్తున్నాయని ఆయన సూచించారు. అమర్నాథ్ యాత్ర చేయడానికి కాలిఫోర్నియా నుండి ఇక్కడికి వచ్చిన ఇద్దరు అమెరికన్ స్నేహితుల గురించి నేను తెలుసుకున్నాను. ఈ విదేశీ అతిథులు అమర్నాథ్ యాత్రకు సంబంధించిన స్వామి వివేకానంద అనుభవాల గురించి ఎక్కడో విన్నారు. వారు ఎంతగానో స్ఫూర్తి పొందారు, వారే అమర్నాథ్ యాత్రకు వచ్చారు... ఇది భారతదేశ ప్రత్యేకత, ఆమె ప్రతి ఒక్కరినీ అంగీకరిస్తుంది, ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి లేదా మరొకటి ఇస్తుందని ప్రధాని మోడీ చెప్పాడు.

# సర్వం కోల్పోయాం ప్రాణాలే మిగిలాయి



భూపాలపల్లి, జులై 30, మనం న్యూస్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వారితో సర్వం కోల్పోయాం ప్రాణాలే మిగిలాయి పంటలు పశువులు ఇంట్లోని వస్తువులను కోల్పోయామని కేవలం ప్రాణాలతో బయటపడ్డామని తమను ఆదుకోవాలని మోరంచపల్లి గ్రామస్తులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విన్నవించుకున్నారు. ఆదివారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భూపాపల్లి జిల్లాలోని మొరంచ పల్లి గ్రామాన్ని సందర్శించి వరదకు గురైన ఆ గ్రామాన్ని పరిశీలించి సందర్భంగా గ్రామములోని సుమారు 300 మంది బాధిత కుటుంబ వాసులు తమ దీన గాధను కేంద్ర మందికి కన్నీటి పర్యాయంతంగా తమ బాధను విన్నకుంచుకున్నారు. తమ ఇండ్లు వాహనాలు పశువులు ఇంట్లోని వస్తువులు బట్టలు అన్ని కొట్టుకుపోయాయని కేవలం మనుసులము మాత్రమే మిగిలామని తమకు దిక్కేదని వారు తమను ప్రభుత్వము అన్ని విధాలుగా ఆదుకుంటే తప్ప తాము బ్రతికే పరిస్థితిలో లేమని వారు తమ దీనవస్థను పంట పొలాల్లో ఇసుక మేట వేయడం వలన ఈ సంవత్సరం భూముల్లో ఏ పంట పండే పరిస్థితులు లేవని తాము ఎలా బ్రతకాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు దిక్కు ఎవరు లేరని ప్రభుత్వమే తమను అన్ని విధాలుగా ఆదుకో వాలని వారు కేంద్రం మంత్రికి తెలియజేశారు. మోరంచపల్లి గ్రామం లో కిషన్ రెడ్డి పర్యటన సందర్భంగా పలువురు తమ బాధను విన్న వించుకున్నారు. ఇటీవల వర్షాలతో దెబ్బతిన్న గ్రామాన్ని పరిశీలించిన రాష్ట్ర బీజేపీ చీఫ్ స్పెషల్ ఆఫీసర్‌తో కలిసి కేంద్రమంత్రికి పరిస్థితిని కలెక్టర్ భవేశ్ మిశ్రా వివరించారు. బురదమయమైన ఇళ్లను, కొట్టుకు పోయి చెట్లకు ఇరుక్కుపోయిన వాహనాలను రాష్ట్ర బీజేపీ చీఫ్ పరిశీ లించారు. గ్రామంలో పరిస్థితిని చూసి కిషన్ రెడ్డి చలించిపోయారు. ర్యాకం విజయ, నర్సారెడ్డితో పాటు పలువురు బాధిత కుటుంబాలను పరమార్శించారు. నాటి ఘటనను, వరదల సమయంలో ప్రాణాలు కాపాడుకునేందుకు అన్నింటినీ వదిలి పరిగెత్తిన పరిస్థితిని కిషన్ రెడ్డికి వివరించినారు. ఊరు ఊరంతా కొట్టుకుపోయింది.. ఒక్క ఇల్లు కూడా మళ్లీ ఉండేందుకు పనికిరాకుండా పోయిందని గ్రామస్తుల ఆవేదన వ్య క్తం చేశారు. గూడు, గొడ్డు అంతా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు ఇంట్లో వస్తువులేవీ పనికిరాకుండా పోయాయని విలపించిన స్థానికులువారి బాధను చూసి ఉద్వేగానికి కేంద్రమంత్రి గురైనారు.

# మోరంచపల్లి ప్రజలను ఆదుకుంటాం



భూపాలపల్లి, జులై 30, మనం న్యూస్ : రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు అతలాకుతలమైన మోరంచపల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. బురదమయైన ఇళ్లను, కొట్టుకుపోయి చెట్లకు ఇరుక్కుపోయిన వాహనాలను పరిశీలించి గ్రామంలో పరిస్థితిని చూసి చలించిపోయారు. వరదలకు గల్లంతైన గడ్డం మహాలక్ష్మి, గంగిడి సరోజన, ర్యాకం విజయ, నర్సారెడ్డితో పాటు పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. నాటి ఘటనను వరదల సమయంలో ప్రాణాలు కాపాడుకునేందుకు అన్నింటిని వదలి పరిగెత్తిన పరిస్థితిని కిషన్ రెడ్డికి బాధితులు గ్రామస్తులు వివరించారు. ఊరు ఊరంతా కొట్టుకుపోయింది, ఒక ఇల్లు కూడా మళ్లీ ఉండేందుకు పనికిరాకుండా పోయిందని, గూడు, గొడ్డు అంతా పోయిందంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో వస్తువులేని పనికిరాకుండా పోయాయని విలపించారు. వారి బాధను చూసి ఉద్వేగానికి గురైన కిషన్ రెడ్డి బాధితులతో మాట్లాడి వారి బాధలను విని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ విపత్తు కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ.900 కోట్లు ఉన్నాయని ఆనిధులతో బాధితులను విధాల ఆదుకోవాలన్నారు. మృతులకు ఇచ్చే రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియాలో 75 శాతం (3లక్షలు) కేంద్రం ఇచ్చినవేనని తెలిపారు. దానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లిష్టపరిస్థితిలో బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని బాధితులను కేంద్ర ప్రభుత్వం కూడా అనుకుంటుందని తెలిపారు. కేంద్ర బృందాలు వరదముంపు ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేస్తాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. 2020 నుంచి రైతులకు ఫసల్ బీమా అందడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు.. కేంద్ర ప్రభుత్వాన్ని ఇవ్వనివ్వదని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని సూచించారు. వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట భూపాపల్లి బీజేపీ ఇంచార్జి యూత్ రెడ్డి తోపాటు బీజేపీ నాయకులు ఉన్నారు.

### కోలుకోని మోరంచుపల్లి

వర్షాలు తగ్గినా మోరంచపల్లి ఇంకా కోలుకోలేదు. రెండు రోజుల నుంచి వరద బురదలోనే మోరంచపల్లి వాసులు కాలం గడుపుతున్నారు. అధిక వర్షాలతో వరదలతో అనేక గ్రామాలు నీటమునిని ఇళ్ళు, రోడ్లు చెబ్బతిన్నాయి. పంటపొలాలు వరదలో కొట్టుకుపోయాయి బురదను కడుక్కుంటూ సాయం కోసం గ్రామస్తులు ఎదురుచుసున్నారు. మరో వైపు మోరంచపల్లిలో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇంటింటా అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ఇక వర్షాలకు గల్లంతైన వజ్రమ్మ, మహాలక్ష్మీల అచూకీ ఇంకా లభించలేదు.

### తెలంగాణకు కేంద్ర బృందం

సోమవారం తెలంగాణకు కేంద్ర బృందం రానుంది. తెలంగాణలో వరద నష్టం అంచనా వేయనుంది. మొత్తం 8 శాఖల అధికారులతో తెలంగాణ కేంద్ర బృందం రానుంది. డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సలహాదారు కునాల్ సత్యార్థి నేతృత్వంలో కేంద్ర అధికారుల బృందంలో నేడు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనుంది. కేంద్ర అధికారుల బృందంలో ఆర్థిక, వ్యవసాయ, జలశక్తి, విద్యుత్, రోడ్డు రవాణా, స్పేస్ డిపార్టుమెంట్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అధికారులు ఉన్నారు.

# మిషన్ కాకతీయను కమీషన్ల కాకతీయగా మార్చేశారు



నిజామాబాద్, జులై 30, మనం న్యూస్ : రాష్ట్రంలో మిషన్ కాకతీయను కమీషన్ల కాకతీయగా మార్చారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. వరద బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. చెరువుల అభివృద్ధి పేరుతో నాసిరకం పనులు చేపట్టారని దుయ్యబట్టారు. నాణ్యత పాటించకపోవడం వల్లే చెరువులకు గండ్లు పడ్డాయని ఆరోపించారు. 'వరదల బారిన పడిన రైతుల వద్దకు రాష్ట్ర ప్రభుత్వం వచ్చింది లేదు. పరామర్శ చేసింది లేదు. చెక్ డ్యాంల నిర్మాణాల లోపాల వల్లే వందలాది ఎకరాలు నిట మునిగాయి. రైతుల నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. నష్ట పరిహారం వెంటనే అందించాలి' అని డీకే అరుణ డిమాండ్ చేశారు.

## కార్మికుల శ్రమతోనే ప్రగతి

(మొదటిపేజీ తరువాయి)

రూ.3 లక్షలకు పెంపుకు కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. మందపల్లిలో కార్మిక భవనం నిర్మాణం కోసం ఎకరం స్థలం కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. రూ. 5 లక్షల వరకు ఉచితంగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు వర్తించేలా చర్యలు తీసకుంటామని మంత్రి తెలిపారు. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డితో మంత్రి హరీష్‌రావు సభలో నుండే ఫోన్ చేసి మాట్లాడగా మంత్రి మల్లారెడ్డి సభలో ఉన్న కార్మికులందరినీ తనదైన శైలిలో మాట్లాడుతూ ఉత్సాహపరిచారు. కార్మికులను ఉద్దేశించి కష్టపడ్డా... పాలు అమ్మినా...పూలు అమ్మినా... ఎమ్మెల్యేగా, కార్మిక శాఖ మంత్రిగా ఇవాళ మీతో మాట్లాడుతున్నానని మాట్లాడి సభలో ఉత్సాహాన్ని నింపారు. మంత్రి హరీష్‌రావు సూచన మేరకు సిద్దిపేట జిల్లాతోపాటు రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు కార్మిక భవనం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీబంధును సద్వినియోగం చేసుకోవాలి : హరీష్‌రావు

హైదరాబాద్, జూలై 30 (మనం న్యూస్): స్వయం ఉపాధి పొందేలా సీఎం కేసీఆర్ ఇస్తున్న రూ.లక్ష బీసీబంధుని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి హరీష్‌రావు సూచించారు. సిద్దిపేట వయోలా గార్డెన్స్లో ఆదివారం బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కులవృత్తుల ప్రోత్సహం కోసం రూ.లక్ష గ్రాంట్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై.. రాష్ట్రంలోనే తొలిసారిగా సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని 300 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది ఆరంభమని, నిరంతర ప్రక్రియ అన్నారు. దశల వారీగా అర్హులైన వారందరికీ అందిస్తామన్నారు. కులవృత్తులను బలోపేతం చేయాలని సీఎం కేసీఆర్ ఆలోచించి.. వృత్తిపైన ఆధారపడిన వారందరికీ ప్రోత్సాహకంగా రూ.లక్ష గ్రాంట్ అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు బ్యాంకు లింకేజీ పేరిట బీసీలకు ప్రభుత్వం 60శాతం సబ్సిడీ, బ్యాంకులు 40శాతం పెడుతూ తదితర కొర్రీలతో ఎన్నో లింకులు ఉండేవి, ఆ రుణం కోసం షూరిటీ కావాలని తిరిగి తిరిగి చెప్పులరిగేవని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ఇవేమీ షూరిటీ, డాక్యుమెంట్స్ లేకుండా నేరుగా గ్రాంట్ రూపంలో రూ.లక్ష అందిస్తున్నారన్నారు.

## ఆగస్టు 8న ఛలో ఢిల్లీ

### కార్యక్రమానికి ఆర్.కృష్ణయ్య పిలుపు

### పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్

### ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరణ



హైదరాబాద్, జూలై 30 (మనం న్యూస్): పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 8న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. అసెంబ్లీ, పారమెంట్ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలి డిమాండ్ చేస్తూ పార్లమెంటు వద్ద ఆగస్టు 8వ తేదీన ప్రదర్శన, ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ.. ఆదివారం ఛలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు 8న పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరపాలని ఆర్. కృష్ణయ్య బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 75 సంవత్సరాలుగా బీసీలకు ఏ నాయకుడు కూడా న్యాయం చేయలేదన్నారు. బీసీల వాటా బీసీలకు ఇవ్వాలనే తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీల విషయంలో స్పందించకపోతే రాబోయే రోజుల్లో విప్లవం తప్పదని హెచ్చరించారు. జన గణనలో కులగణన కూడా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున వేలామందితో భారీ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసుకుంటూ వస్తోందని ఆరోపించారు ఆర్.కృష్ణయ్య. బీసీలకు రాజ్యాంగ హక్కులు కావాలన్నారు. ఈ దేశంలో బీసీలు వాటాదారులని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే దేశంలో తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. ఈ దేశంలో బీసీలకు సంపదలో, అధికారంలో, విద్యలో వాటా రాలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ వర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి.. బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీలకు ప్రధాని న్యాయం చేయకపోతే భవిష్యత్తులోనూ ఏ నాయకుడు చేయరని చెప్పారు.

# ఆర్థికంగా ఎదగడానికి బీసీ బంధు

- రాష్ట్రంలోనే తొలిసారిగా 300 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత
- కులవృత్తులను కాపాడడమే సీఎం కేసీఆర్ సంకల్పం
- దశల వారీగా అన్ని కులాలకు వర్తింపు
- అత్యంత పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు



సిద్దిపేట, జూలై 30, మనం న్యూస్ ప్రతినిధి: కులవృత్తులను బలోపేతం చేయాలని సీఎం కేసీఆర్ ఆలోచించి కులవృత్తి మీద ఆధార పడిన వారికి ప్రోత్సాహకంగా లక్ష రూపాయల గ్రాంట్‌ను అందిస్తున్నా రని మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట వయోలా గార్డెన్‌లో బిసి వెల్ఫేర్ ఆధ్వర్యంలో కులవృత్తుల ప్రోత్సాహం కోసం రూ.1 లక్ష గ్రాంట్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హాజరై రాష్ట్రంలోనే తొలిసారిగా సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని 300 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ఇది ఆరంభం మాత్రమేనని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అన్నారు. దశల వారీగా అర్హులైన వారందరికీ లక్ష రూపాయల చెక్కును అందిస్తామన్నారు. స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదుగుతూ కులవృత్తులను కాపాడాలనే సదుద్దేశంతో బిసిబంధును తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలుబ్యాంకు లింకేజీ పేరిట ఎన్నో కొర్రీలు పెట్టేదని, ష్యూరిటీ కోసం చెప్పులరిగేలా తిరగాల్సి వచ్చేదని కానీ నేడు సీఎం కేసీఆర్ ఎలాంటి షూరిటీ లేకుండా, డాక్యుమెంట్‌లు లేకుండా నేరుగా గ్రాంట్ రూపంలో లక్షరూపాయలు అందించేలా ఆలోచన చేశారని మంత్రి అన్నారు. కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వచ్చాక అన్నికులాలు బాగుండాలని ఎన్నో పథకాలను తీసుకువచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడు వందల బిసిరె సిడెన్షియల్ హాస్ట ళ్లు వచ్చాయని, మరో వారం రోజుల్లో సిద్దిపేటకు డిగ్రీ బిసి రెసిడెన్షియల్ తేబోతున్నట్లు తెలిపారు. బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు చేనేత చీరలు అందించి చేనేత వృత్తిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. అత్యంత



పారదర్శకంగా అర్హులైన వారం దరికీ దశల వారీగాఅన్ని కులాల వారికి ఈ పథకాన్ని అమలు చేస్తామ న్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ బిసి రుణం కోసం 12 వేల దరఖాస్తులు రాగా మంత్రి ఆదేశాల మేరకు ప్రాధాన్యత ప్రకారం లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. కులవృత్తులను కాపాడుకోవాలని, వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## మున్సిపాలిటీ వద్దు.. గ్రామ పంచాయతీ ముద్దు



హుస్నాబాద్,జూలై 30,(మనం న్యూస్): మున్సిపాలిటీ వద్దు గ్రామ పంచాయతీ ముద్దు అంటూ మండలంలోని పోతారం(ఎస్) గ్రామస్తులు ధర్నా చేపట్టారు. పోతారం (ఎస్) గ్రామాన్ని హుస్నాబాద్ మున్సిపాలిటీలో కలపవద్దని సంవత్సర కాలంగా ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌కు విన్నవిస్తున్న తమ అంగీకారం లేకుండానే గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపడానికి తాము అంగీకరించినట్లు కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించడం పట్ల గ్రామ సర్పంచ్ బత్తిని సాయిలు నిరసన వ్యక్తం చేసారు. గ్రామంలో 50 శాతం మంది భూమిలేని నిరుపేదలు ఉన్నారని, 600కుపైగా ఉపాధి హామీ కూలీలు ఉన్నారని, తమ గ్రామాన్ని హుస్నాబాద్‌లో కలిపితే ఇంటి పన్ను, నీటిపన్ను, నల్ల పన్నులు పెరిగి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామంలోని ప్రజలందరూ తమ గ్రామాన్ని హుస్నాబాద్ మున్సిపాలిటీలో కలిపడాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయన తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ వెంటనే స్పందించితమ గ్రామాన్ని హుస్నాబాద్ మున్సిపాలిటీలో కలిపే ఆలోచనను విరమించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. లేకుంటే గ్రామస్తులతో కలిసిపెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొమ్మగాని శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు హరిబాబు, తదితరులున్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్



హుస్నాబాద్, జూలై 30, (మనం న్యూస్): ఆగస్టు 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చలో ఇందిరాపార్క్ గోడ ప్రతులను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రమేర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయలేదని ఆయన మండిపడ్డారు. వెంటనే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. 2001 నుండి కేసీఆర్ వెంట నడిచింది తెలంగాణ ఉద్యమకారులే అన్నారు. ఉద్యమకారులను వద్దనుకుంటే తాము కూడా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వద్దునుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వచ్చే నెల 20 వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ బత్తుల చంద్రమౌళి, తదితరులున్నారు.

## కోనసీమకు ధీటుగా సిద్దిపేట

- మంత్రిని కలిసిన మత్స్యకారులు



సిద్దిపేట రూరల్, జూలై 30, మనం న్యూస్: సిద్దిపేట చేపలుఆంధ్రా, కలకత్తా, మహారాష్ట్రకు ఎగుమతి అవుతున్నాయని, మత్స్య పరిశ్రమ అంటే ఒకప్పుడు కోనసీమ గుర్తొచ్చేదని, కానీ ఇప్పుడు సిద్దిపేట గుర్తుకు రావాలని మంత్రి హరీష్‌రావు అన్నారు. ఆదివారంమంత్రి క్యాంప్ కార్యాలయంలో సిద్దిపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మత్స్యకారులు తమ ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. హైదరాబాద్, విజయవాడ, రాజమండ్రి, మహారాష్ట్ర వంటి పక్క రాష్ట్రాలకు సిద్దిపేట చేపలు ఎగుమతి అవడంతో ఇక్కడ మత్స్యసంపదపై ఆధారపడి ఉన్న మత్స్యకారులు ఆనందం వెలిబుచ్చుతున్నారు. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగి కాళేశ్వరం ప్రాజెక్టుతో సంవత్సరం పొడవునా చెరువులు నిండి ఉండడంతో చేపలకు కొదువ లేకుండాపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను జలాశయాల్లోకి వదలడం ద్వారా సిద్దిపేట జిల్లాలో చేపల ఉత్పత్తి పెరిగింది. ఏకంగా ఇప్పుడు ఆంధ్రాకే చేపలను ఎగుమతి చేసే స్థాయికి ఎదిగింది. ఈ సందర్భంగా మత్స్యసంపద పెరగడంపై మత్స్యకారులను మంత్రి అభినందించారు.

## మృతుని కుటుంబానికి గ్రామ సేవ కమిటీ చేయూత

తొగుట, జూలై 30, మనం న్యూస్‌: తొగుట మండలం పెద్దమాసాన్‌పల్లి మధిర గ్రామం ఇందిరానగర్ కాలనీలో గత 20 రోజుల క్రితం క్రిమిసంహారక మందు తాగి చనిపోయిన నాంచార్‌పల్లి రవి కుటుంబానికి పెద్దమాసాన్‌పల్లి గ్రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో రూ. 21,700 వేలు అందజేసి మృతుని కుటుంబానికి చేయూతనిచ్చారు. మృతుడు రవికి నలుగురు ఆడపిల్లలు ఉన్నందున ముననుందు వారి చదువులకు కావాల్సిన పుస్తకాలు తదితరాలను అందించేందుకు సైతం తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని ఎంపిటిసి భరోసానిచ్చినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలకు లయన్స్‌క్లబ్ సేవలు తోడు

- సిద్దిపేట లయన్స్ స్మైల్ బడులకు ఒక వరం
- లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం
- జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ

సిద్దిపేట అర్బన్, జూలై 30, మనం న్యూస్: పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు లయన్స్‌క్లబ్ వివిధ రంగాల్లో చేపట్టిన సేవా కార్యక్రమాలు తోడవడం అభినందనీయమని జెడ్పి ఛైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. ఆదివారం లయన్స్ భవన్లో 2023-2024 సంవత్సరానికి నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య, వైద్యం సామాజిక సేవా తదితర రంగాల్లో లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమన్నారు. సిద్దిపేట లయన్స్ క్లబ్‌కు మహిళా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం శుభసూచకమన్నారు . ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు లయన్స్‌క్లబ్ వారు హితోధికంగా నోట్‌బుక్కులు, స్పోర్ట్స్ డ్రెస్‌లు, గ్లాసులు, ప్లేట్లు పంపిణీ చేస్తూ వారికి చేయూతనివ్వడం గొప్పవిషయమన్నారు. సిద్దిపేట లయన్స్‌క్లబ్ నూతనంగా ఏర్పాటు చేసిన స్మైల్ ప్రోగ్రామ్ ద్వారా ఎన్ఆర్‌ఐల నుండి సేకరించిన డాలర్స్‌తో ప్రభుత్వ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమన్నారు. లయన్స్‌క్లబ్‌తోపాటు మరింతమంది దాతలను చైతన్యపరిచి సమాజ హితం కోసం





సేవా కార్యక్రమాలను విస్తరించాలని కోరారు. లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

### 85 వేల స్పోర్ట్స్ డ్రెస్‌లు, గ్లాసుల పంపిణీ

సిద్దిపేట లయన్స్ స్మైల్ ప్రోగ్రామ్ ద్వారా చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాలకు చెందిన 165 మంది విద్యార్థులకు రూ. 75 వేల విలువైన స్పోర్ట్స్ డ్రెస్‌లను, ములుగు ఉన్నత పాఠశాలకు చెందిన 400 మంది విద్యార్థులకు రూ. 10 వేల విలువ గల అంబలి తాగడానికి గ్లాసులను జెడ్పి ఛైర్‌పర్సన్ చేతుల మీదుగా అభినందించారు.

### సిద్దిపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలిగా జ్యోతి

సిద్దిపేట లయన్స్ క్లబ్ మహిళా అధ్యక్షులుగా జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా నిర్మల రాణి, కోశాధికారిగా సుధ, క్లబ్ కమిటీలచే ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ సూర్యరాజ్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ - 2 అమర్‌నాథ్‌రావు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, ప్రవీణ్, పద్మావతి, రాధాకృష్ణ, డా. శ్రీనివాస్, శ్రీధర్, సుజాత, గంప రమేష్, వినోద్ మోదాని, రవిందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం కక్ష సాధింపు

- 25 రోజులుగా సమ్మె చేస్తే పట్టించుకోరా
- పంచాయతీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి



హుస్నాబాద్,జూలై 30,(మనం న్యూస్): గ్రామ పంచాయతీ కార్మికులు గత 25 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకుండా కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 25 రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే చర్చలకు పిలువకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. గ్రామాల్లో ప్రతిరోజు కష్టపడి పనిచేసే కార్మికుల కష్టాలు ప్రభుత్వానికి పట్టదా అంటూ ఆయన ప్రశ్నించారు. కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మరో 60 రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే అందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు దుర్గయ్య, సదానందం, వెంకటేశం, అనిల్, మహేందర్, తిరుమల, నర్సవ్వ, తదితరులున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- సొసైటీ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి



తొగుట, జూలై 30, మనం న్యూస్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నందున మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సొసైటీ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి సూచించారు. తొగుట మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని వీధుల్లో పిచ్చి మొక్కలు భారీగా పెరగడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తున్నాయని గ్రామస్తులు తెలపడంతో ఆదివారం సొసైటీ ఛైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణారెడ్డి, సర్పంచ్ గంగినమల్ల మల్లయ్యతో కలిసి వీధుల్లో తిరుగుతూ స్వయంగా గడ్డిమందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.గత 25 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెబాట పట్టడంతో వీధుల్లో చెత్త, పిచ్చిమొక్కలు పేరుకుపోయాయని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది మంత్రి హరీష్‌రావు సూచనల మేరకు వెంటనే విధుల్లో చేరాలని కోరారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాల నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైరారెడ్డి, గ్రామపంచాయతీ తాత్కాలికసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోహెడకు 108 అంబులెన్స్ వాహనమివ్వండి

- రోడ్డుపై ఐదు గంటల పాటు ధర్నా
- పోలీసుల జోక్యంతో ధర్నా విరమించిన యువత

కోహెడ, జూలై 30, (మనం న్యూస్): కోహెడ మండలానికి 108 అంబులెన్స్ వాహనం కావాలంటూ కోహెడ మండల యువత రోడ్డెక్కారు. వివరాళ్లకెళితే కోహెడ మండలంలోని యువకులు ఆదివారం 12 గంటల నుండి 5 గంటల వరకు అంబులెన్స్ వాహనం కావాలంటూ ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా కోహెడ మండల యువత మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినపుడు ఆకస్మాత్తుగా గుండె నొప్పో మరే ఇతర అనారోగ్య కారణాలు ఎదురై అత్యవసర వైద్యం అవసరమైన పరిస్థితుల్లో గుర్తొచ్చేది కుయ్...కుయ్...అంటూ వచ్చే వాహనం 108 అన్నారు. ఈ వాహనాలను అత్యవసర చికిత్సల కోసం మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లేందుకు అంబులెన్స్ వాహనం వాడుతారు కానీ మన కోహెడ మండల కేంద్రానికి 108 అంబులెన్స్ వాహనం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు మండిపడ్డారు. కోహెడ మండలానికి 108 సౌకర్యం అందనంత దూరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నో మార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి సమస్యను ఇప్పటి వరకు కూడా పరిష్కరించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏదైనా ప్రమాదం జరిగితే అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ వాహనం



లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని వారు తెలిపారు. ప్రైవేట్ వాహనాలలో తరలించిన సమయంలో మృతి చెందిన బాధితులెందరో ఉన్నారని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కోహెడ మండలానికి 108 అంబులెన్స్ వాహనం కేటాయించాలని లేని యెడల అందోళనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రోడ్డు పై 5 గంటల పాటు ధర్నా చేయడంతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అవ్వడంతో హుస్నాబాద్ సి.ఐ.కిరణ్ యువకులతో ఫోన్ మాట్లాడి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్న హామీతో యువకులు ధర్నాను విరమించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కోహెడ మండల యువకులు, తదితరులున్నారు.

## భౌతికకాయాలకు ఎమ్మెల్యే నివాళి



వికారాబాద్ జూలై 30 మనం న్యూస్: వికారాబాద్ పట్టణ పరిధిలోని కొత్తగడి గ్రామ వాసి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే, లక్ష్మారెడ్డి, మరియు గంగారంకు చెందిన రిటైర్డ్ టీచర్ బి, నారాయణ రెడ్డి, మర ణించగా వారి ఇళ్లకు వెళ్లి వారి భౌతిక కాయాలకు పూలమాల వేసి, నివాళులర్పించిన,వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారా బాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



పరిగి జూలై 30 మనం న్యూస్: పరిగి మండలం సుల్తాన్పూర్ తండాలో ఇటీవల కురిసిన వర్షాలకు హేమ్లు నాయక్ ఇంటిపై కప్పు కూలింది స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి బాధితులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి అన్ని విధాల. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే రెంట ప్రజాప్రతినిధులు పలువురు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

# మోరంచ గ్రామస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

భూపాలపల్లి, జూలై 30, మనం న్యూస్ : భూపాపల్లి జిల్లా మొరంచ పల్లె గ్రామస్తులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని తక్షణమే సహాయం అందించాలని మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఆదివారం రోజు భూపాపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యన్నారాయణ రావు తో కలిసి మోరంచే పల్లె గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల మోరంచ పల్లే గ్రామం వరద ముంపు గురై అనేకమంది గ్రామస్తులు నిరాశలైనారు చాలామంది అన్ని విధాలుగా నష్టపోయారు ఈ సందర్భంగా ఆయన వరద బాధితులను పరమర్శించి వారికి ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోరంచిపల్లి గ్రామం వరద తాకిడి గురై గ్రామంలోని 300 కుటుంబాలు త్రీవ నష్టాన్ని గురి అయ్యాయని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రతి ఒక కుటుంబానికి 50 వేల నష్టపరిహారంతో పాటు ప్రతి ఎకరానికి 50 వేల నష్టపరిహారం చనిపోయిన కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రకతి వైపరిత్యం వల్ల నష్టపోయిన ఆ గ్రామాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడం కాకుండా తక్షణమే అన్ని విధాలైన సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులకు నీటి సౌకర్యంతో పాటు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్తలు చర్య తీసుకొని గ్రామంలో తగు విధమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉం



దని ఆయన అన్నారు. ఆయన వెంట ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అరగుండు, అరమీసంతో గ్రామపంచాయతీ కార్మికుల నిరసన



కాటారం, జూలై 30, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో, కాటారం మండలంలోని అంబేద్కర్ కూడలిలో రాష్ట్ర పంచాయతీ కార్మికుల జేఏసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరావధిక సమ్మె ఆదివారం 25వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ఆదివారం అరగుండు, అరమీసంతో వినూత్న నిరసన చేశారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల శశికుమార్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు సుమారు 25 రోజుల నుండి నిరావధిక సమ్మె చేస్తున్న. ప్రభుత్వానికి కనీసం కనికరం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో కాటారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## మల్హార్ లో ఇంటింటా ఫీవర్ సర్వే



మల్హార్, జూలై 30, మనం న్యూస్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాల్లో విష జ్వరాలు వ్యాపించకుండా ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్నారు. మండలంలోని దబ్బగట్టు, కొయ్యూరు, వల్లెంకుంట, మల్లారం, తాడిచెర్ల, రుద్రారం, పెద్ద తూండ్ల పీవీ నగర్, చిన్న తూండ్ల ఎడ్లపల్లి, అన్సాన్ పల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. ఇంట్లో ఎవరైనా జర్వం, జలుబు, వొళ్ళు నొప్పులతో బాధపడుతున్నారా, లక్షణాలు ఏంటి అని ఆరాతీయడంతో పాటు అవసరమైన వారి రక్త నామూనాలు సేకరించి పరీక్షిస్తున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారికి మెడిసిన్స్ ని పంపిణీ చేస్తున్నారు. అలాగే, అన్ని గ్రామాల్లో మిషన్ ఇంద్రధనుస్సు (ఎంఐ) సర్వేను వైద్య సిబ్బంది చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం షఫియా సుల్తానా, సుజాత, ఎస్తేరు, విజయలక్ష్మి, సవిత, భాగ్యలక్ష్మి, లక్ష్మి, స్వప్న, వనమల, సాధన, సరిత, ఉమ, ఆశ వర్కర్లు శారద, వసంత, వాసుమతి, హసీన బేగం తదితులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిక



నర్సంపేట, జూలై 30, మనం న్యూస్ : నియోజకవర్గంలోని ఖానాపురం మండలంలో రాగంపేట, కొత్తూరు గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఏఐసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అభివద్ధి సంక్షేమ రంగంలో ప్రజలు అభివద్ధి చెందుతారు అనుకుంటే ఆశ నిరాశలు చేసి ప్రజలతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరుద్యోగులు పోరాడితే విద్యార్థులు, నిరుద్యోగులు ఆత్మబలిగానాలు చేసుకుంటే చెలించిన సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే వచ్చిన రాష్ట్రంలో ప్రజలకు ఏమి అభివద్ధి చేయక కేవలం కెసిఆర్ కుటుంబమే అభివద్ధి చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలను నట్టేట ముంచే ప్రయత్నం చేసిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకొని రైతులకు, నిరుద్యోగులకు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని అన్నారు. కొత్తూరు, రాగంపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీకి అభిమానులై కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమని వచ్చిన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించిన వారిలో కొత్తూరు బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు కోరే రాములు, వల్లే రవి తోపాటు 31 కుటుంబాలు, రాగంపేట గ్రామం నుండి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరబోయిన సంతోష్ కుమార్, బైరబోయిన నరేష్ లను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాద్, సిరియా నాయకులు పరుచూరి రత్నాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాఖమూరి ముఖేష్, ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల బిక్షం రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్కేముస్తఫా, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పల్నాడు శ్రీనివాస్, వార్డు సభ్యుడు కందుల సాంబయ్య, మజ్జిగ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ మెచ్చా సుడిగాలి పర్యటన



దమ్మపేట, జూలై 30(మనం న్యూస్) : మండలంలోని పలు గ్రామాల్లో అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సుడిగాలి పర్యటన చేశారు. తొలుత ఆసన్నగూడెంలో గుండె సంబంధిత వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మోరంపుడి సత్యం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం నాగుపల్లిలో పానుగంటి వెంకటేశ్వర్లును పరామర్శించారు. అలాగే పెంకే సాగర్ అమ్మ ఇటీవలే మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. తదనంతరం ఆర్లపెంటలో పాండ్ర భద్రయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు, కొయ్యల అచ్యుత్ రావు, సోడెం గంగరాజు, మల్లేష్, ఉదయ్ భాస్కర్,ఇళ్లవత్ శ్రీనివాస్ రావు,నాగాచారి, సూరి నారాయణ,రాంబాబు, కుంజ ప్రసాద్, రవి, శంకర్, నవీన్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌ను వీడనున్న వల్లెంకుంట మాజీ సర్పంచ్?



మల్హార్, జూలై 30, మనం న్యూస్ : జయశంకర్ భూపాల పల్లి జిల్లా మల్హార్ మండలం ఉమ్మడి వల్లెంకుంట గ్రామ మాజీ సర్పంచ్ అయిత తిరుపతి రెడ్డి త్వరలో కాంగ్రెస్ పార్టీని వీడనున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో తిరుపతి రెడ్డికి సరైన గుర్తింపు లభించట్లేదని ఆయన అనుచరులు భావిస్తున్నారు. వల్లెంకుంట, కుంభంపల్లి, కొయ్యూరు, పీవీ నగర్, ఇప్పలపల్లి, కొండంపేట గ్రామాల్లో వేలాది మంది ఓటర్లతో ప్రత్యక్ష సంబంధాలు కలిగిన తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి మరో పార్టీలో చేరే విషయంపై కాటారం సబ్ డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ అసంతప్తులతో జోరుగా చర్చలు జరుపుతున్నట్లు మండలం లోని గ్రామాల్లో చర్చ జరుగుతుంది.

## పేదలకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూములు నిర్మించాలి

- సొంత ఇంటి స్థలాలలో ఇల్లు నిర్మించుకొనుటకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలి
- జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి
- ఆగస్టు 7న సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్
- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి



కాజీపేట, జూలై 30, మనం న్యూస్ : పేదల ఇంటి నిర్మాణాల కోసం ఇంటి స్థలాలను, డబుల్ బెడ్ రూమ్ లను ప్రభుత్వమే నిర్మించి పేదలకు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాజీపేటలోని ఏఆర్ఆర్ సిపిఐ శాఖ సమావేశం కుడిసామి అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిక్షపతి హాజరై మాటాడుతూ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ పిలుపుమేరకు ఆగస్టు 7న పేదల ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు నిర్మించాలని, సొంత స్థలాల్లో ఇంటి నిర్మాణాల కోసం అర్హులైన పేదవారికి 5 లక్షల రూపాయలు, జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించుటకు యువతను ఆదుకోవాలని, రైతులు తీసుకున్న పాత బకాయిలను మాఫీ చేయాలని, పెరిగిన జనాభాను దష్టిలో పెట్టుకొని రేషన్ కార్డ్స్ అందించాలని, వయవద్ధులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు అందించాలని బిక్షపతి కోరారు. ఇటీవల నగరం లో భారీ వర్షాలకు అనేక కాలనీలలో ముంపుకు గురై నానా అవస్థలు పడి నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని, రానున్న రోజుల్లో శాశ్వత నివారణ కోసం అండర్ డ్రైనేజ్, రోడ్ల సౌకర్యం అందించి ప్రజలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దష్టి పెట్టి హైదరాబాద్ తర్వాత పెద్ద నగరమైన వరంగల్ నగరం. ఈ నగరంలో రోడ్ల పరిస్థితి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయుటకు తగిన నిధుల ను అందించాలని, రాజకీయాల అతీతంగా కేంద్రం, రాష్ట్రం కషి చేయాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, మండల కార్యదర్శి మునగాల బిక్ష పతి, మాలోత్ శంకర్ నాయక్, రాసమల్ల దీన, రాజమణి, రామంచా లియా, బొట్టు బిక్షపతి, జయ, ఐలయ్య, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై భారీ శాంతి ర్యాలీ

- పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ




పినపాక, జులై 30 (మనం న్యూస్): మణిపూర్ ఘటనలో జాతులు, మతాల మధ్య జరుగుతున్న హింసాత్మక ఘటనలో స్త్రీలపై అత్యాచారాలు చేయడం అమానుషమని పినపాక, కరకగూడెం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక మండల కేంద్రం నుండి ఈ. బయ్యారం క్రాస్ రోడ్ వరకు క్రైస్తవ సంఘాలు భారీ ర్యాలీ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మనమంతా భారతీయులమని, మతాలు, కులాలు పేరుతో విడిపో కూడదని అన్నదమ్ముల వలె అందరూ మెలగాలని నినదించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలను వెంటనే నిలుపుదల చేసి శాంతిని పునరుద్ధరింప చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉమ్మడి పినపాక మండలం పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాండా పరం జ్యోతి, బిషప్ ప్రవీణ్ మాట్లాడారు. మణిపూర్‌లో వివిధ తెగల మధ్య ప్రారంభమైన ఘర్షణలు అనేక అకృత్యాలకు దారి తీసాయని అన్నారు. స్త్రీలను నగ్నంగా ఊరేగించడం అనాగరికమైన చర్య అని తెలిపారు. ఈ ఘర్షణలో 250 ప్రార్థన మందిరాలను ధ్వంసం చేశారని అన్నారు. ఈ సందర్భంగా శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ శాంతి ర్యాలీలో మండల ప్రెసిడెంట్ పాండాపరం జ్యోతి, సుందర్ రావు, ప్రభుదాస్, ఇజ్రాయెల్, ఏసోబు, జయ ప్రకాష్, కరుణ, మేరీ, పెద్ద ఎత్తున మహిళలు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహనాలను క్రమ పద్ధతిలో నిలుపుకోవాలి

- ఎస్సై అభినవ్



కాటారం, జూలై 30, మనం న్యూస్ : కాటారం మండలం లోని గారపల్లి దుకాణ యజమానులకు వాహన దారులకు ఎస్సై అభినవ్ ఆదివారం ముఖ్య సూచన చేశారు. కాటారం, గారపల్లిలో గల మెయిన్ రోడ్డు మీద ఎటువంటి వాహనాలను నిలపరాదని, రోడ్డు మీద వాహనాలను నిర్లక్ష్యంగా పెట్టరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల ముందు క్రమ పద్ధతిలో వాహనాలను నిలుపుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై కోరారు.

## గుంతల రోడ్లపై నాట్లు వేసి రాందాస్‌నాయక్ నిరసన



ఏన్కూరు, జూలై 30, (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలు ఏర్పడ్డ రోడ్లపై టిపిసిసి సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోత్ రాందాస్ నాయక్ నాట్లు వేసి నిరసన తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని తూతక్క లింగన్నపేట, బురదరాఘ వపురం, తిమ్మారావుపేట గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లను ఆయన సందర్శించి, వాహనదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలతో మునిగిన పత్తి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తిమ్మారావుపేట, బురదరాపురం గ్రామాలలో పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, తిమ్మారావుపేట ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, గుర్రం రవి, అప్పికట్ల నాగేశ్వర రావు, సోంధుమియా, తాళ్లూరు గోపి, బాదావత్ వెంకట్, వర్ధబోయిన నరసింహారావు, మీసాల నరసింహారావు, ఆంగోత్ వినోద్, అయోధ్య, పంతగాని నరేష్, యంద్రాతి సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ప్రాధాన్యతను తెలుసుకోవాలి

బూర్గంపహాడ్, జూలై 30 (మనం న్యూస్) : సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పాల్వంచ సీఐ వినయ్ కుమార్ సూచించారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ప్రధాన రహదారులపై ఉన్న వ్యాపారస్తులు, గృహ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయన్నారు. సీసీ కెమెరాల సహాయంతో తెలంగాణ పోలీసులు ఎన్నో జటిలమైన దొంగతనాలు, హత్యలు, కిడ్నాపులు, మారకద్రవ్యాల స్మగ్లింగ్, హిట్ అండ్ రన్ (రోడ్డు ప్రమాదాలు) తదితర కేసులను చేదించడమే కాక నేరస్తులను పట్టుకుని కోర్టు ద్వారా శిక్షలు పడేలా చేయడం జరిగిందన్నారు. ప్రతి షాపు యజమాని ఇది ఒక బాధ్యతగా గుర్తించి తమ తమ షాపులలో బయటికి కనిపించేలా రెండు, షాపు లోపల రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాల నియంత్రణలో పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా తారసపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్ కుమార్, స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐని కలిసిన టేకుమట్ల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



టేకుమట్ల, జులై 30, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల పోలీస్ స్టేషన్ కు బదిలీలో భాగంగా నూతన ఎస్ఐ గట్ల సుధాకర్ చార్జి తీసుకున్న సందర్భంగా టేకుమట్ల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రేణికుంట్ల సంపత్, రేణికుంట్ల శంకర్, ఎల్కటి నరసయ్య, వీరేశం ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## తుఫాను వల్ల నష్టపోయిన ప్రజలని ఆదుకోవాలి

- కలెక్టర్‌కు సిపిఐ(ఎంఎల్) వినతి



ఇల్లందు, జూలై 30, (మనం న్యూస్) : గుండాల మండలంలో తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని కలెక్టర్ ప్రియాంక ఆలకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఆల్ ఇండియా ఆదివాసి ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ గుండాల ఎంపీపీ ముక్తి సత్యం వినతిపత్రం అందచేశారు. గుండాల ప్రాంతాన్ని కలెక్టర్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పది పదిహేను రోజులు కురుస్తున్న వర్షాల వలన ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, వారికి పరిహారం చెల్లించాలని కోరారు. పత్తి, మొక్కజొన్న, మిరపనారు నీటిలో మునిగిపోయాయని, పంట చేలన్నీ ఇసుకమేటలతో నిండి వ్యవసాయానికి అనుకూలంగా లేని పరిస్థితి ఏర్పడిందని, పశువులు, మేకలు, గొర్రెలు, మూగజీవాలు చనిపోయాయని, వందలాది ఇల్లు నీట మునిగి వస్తువులన్నీ వరదకు కొట్టుకుపోయి ప్రజలు సర్వస్వం కోల్పోయారని తెలిపారు. నష్టపోయిన వారిని ఆదుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల జడ్పీటిసి వాగబోయిన రామక్క, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ఉపసర్పంచ్ మానాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్, జూలై 30 (మనం న్యూస్): సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండగ అని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కే పురం డివిజన్ లోని ఖిల్లా మైసమ్మ దేవాలయములో బోనాల పండుగ ఉత్సవ కార్యక్రమానికి మంత్రి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ సిబ్బంది మంత్రికి దేవాలయ విశిష్టత తెలిపే పుస్తకమును అందజేశారు. మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా దేవాలయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఖిల్లా మైసమ్మ దేవాలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటురి రవీందర్ రెడ్డి, రామ్ నర్సింహ గౌడ్, గొడుగు శ్రీనివాస్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి ముప్పిడి లింగస్వామి గౌడ్, కొంద్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేష్ గౌడ్ ,పెంబర్తి శ్రీనివాస్, ఎస్కే మహమ్మద్, రమేష్, నియోజకవర్గం మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు ఊర్మిల రెడ్డి, పుష్పలత రెడ్డి, స్వప్న రెడ్డి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేద్దాం

- అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్



ఎల్బీనగర్ జూలై 30 (మనం న్యూస్): మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దామని మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ అన్నారు. ఆదివారం ఎల్బీనగర్‌లో ప్రైవేట్ పాఠశాలలో ఎల్బీనగర్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం మహాజన సోషలిస్టు పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని చేస్తున్న విషయాన్ని మీ అందరికీ తెలిసిన విషయమే అని గుర్తు చేశారు. ఆగస్టు రెండో వారంలో జరుగు మాదిగల మరో విశ్వరూప మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో జరగవచ్చు అని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి మాదిగల ఆకాంక్ష నెరవేరే అంతిమ ఉద్యమ గనుక ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలోమహాజన సోషలిస్ట్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి ప్రకాష్ మాదిగ, డివిజన్ నాయకులు శేఖర్,రాజు,రవి, బస్తి నాయకులు మౌలాలి, హుస్సేన్, కృపారాజు, నాగరాజు, అశోక్, కిరణ్, నాగరాజు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేడుక కన్వెన్షన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ




ఎల్బీనగర్ జూలై 30 (మనం న్యూస్) : నూతనంగా ఏర్పాటు చేసిన వేడుక కన్వెన్షనన్ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, అమరవాది లక్ష్మీనారాయణ ముఖ్య అతిదిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వ్యాపార రంగంలో పోటీతత్వం నెలకొందని, వ్యాపారరంగంలో రాణించాలంటే వారి నైపుణ్యం మీద ఆధారపడి వుంటుందని తెలిపారు. నాణ్యమైన సేవలందిస్తూ కస్టమర్లకు తగిన విధంగా సేవలందించి వ్యాపారరంగాన్ని పెంచుకోవాలని తెలిపారు. యువత ప్రభుత్వాలపై ఆధారపడకుండా వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని రాణించడం శుభపరిణామమన్నారు. నిర్వాహకులు వరుణ్, సురేష్, శ్రీనివాస్, నవీణ్‌లను అభినందిస్తూ వ్యాపార రంగంలో రాణించి మరిన్ని వ్యాపార కార్యాకలాపాలు కొనసాగిస్తూ వృద్ధిలోకి రావాలని సూచించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఆదునిక వసతులతో మా కన్వెన్షన్ హాల్ను రూపొందించామని, అన్ని తరగతు వారు మా హాల్లో వేడుకలు జరుపుకునే విధంగా ధరలను అందుబాబులో వుంచామని తెలిపారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ



ఎల్బీనగర్, జూలై 30 (మనం న్యూస్): బోనాల పండుగను పురస్కరించుకుని బిఎన్ రెడ్డి డివిజన్ ఆఫీసర్ కాలనీలోని శ్రీ.శ్రీ.శ్రీ. రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంగం ప్రేమ్‌నాధ్, కాలనీ అద్యక్షుడు బాలాజీ, ముద్దగౌని చంద్రకాంత్ గౌడ్, తిరుమలేష్, రాజశేఖర్, మోహన్రెడ్డి, సుమన్, రామ్మోహన్, అమృత, స్పందన, పావని, యాదగిరి, మహేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోలేదు

- సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికలు బహిష్కరిస్తాం
- బిఎన్ రెడ్డి డివిజన్ శివారు ప్రాంత కాలనీల ఐక్యవేదిక



ఎల్బీనగర్ జూలై 30 (మనం న్యూస్): ఎల్బీనగర్ బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీల ప్రజలు ఆదివారం ఏపిఆర్ కృష్ణ దగ్గర ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం 21కాలనీలు ఏర్పడి 5 వేల కుటుంబాలు నివాసము ఉన్నాయని తెలిపారు. కనీస అవసరాలు అయినా నీరు, డ్రైనేజీ, రోడ్ల వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగిన పరిష్కారమైన దాఖలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చిన వేళ ప్రజాప్రతినిధులు మా కాలనీలకు రావడం మా సమస్యలు వినటం పరిష్కరిస్తామని చెప్పటం పరిపాటైందని ఆగ్రహం వ్యక్తం చేసారు. నెల రోజుల్లో మా సమస్యలు తీర్చకపోతే వచ్చే ఎన్నికలు బహిష్కరిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. డ్రైనేజ్ ట్రంక్ లైన్ సాదన కోసం ఏర్పడిన ఐక్యవేదిక పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిత్ర రంజన్ ,రవికుమార్, విద్యా రెడ్డి, గాయత్రి, ఆంజనేయులు, ఎస్కే అంజద్ అలీ, ఆమనగంట నరసింహ కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 3న తాండూర్‌కి మందకృష్ణ మాదిగ రాక

- ఆగస్ట్ రెండో వారంలో హైదరాబాద్ కేంద్రంగా మాదిగల విశ్వరూప మహాసభ
- బిజెపి మాదిగలకిచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ కె.మల్లికార్జున్ మాదిగ



తాండూర్ జులై 30 మనం న్యూస్: తాండూర్ నియోజవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నియోజకవర్గ నాలుగు మండలాలు పెద్దేముల్. యలాల్. బషీరాబాద్. తాండూర్ మండల ఇంఛార్జిల ముఖ్యనాయకుల పాల్గొన్నారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కన్వీనర్ కె.మల్లికార్జున్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 29సం`రలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం పోరాటం జారుతున్న యావత్ భారత దేశానికి తెలిసిందే దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో వర్గీకరణ కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి కానీ కేంద్ర ప్రభుత్వం 2014లో ప్రధానమంత్రి అభ్యర్థిగా ఇప్పటి ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా సమక్షంలో బిజెపి కేంద్రంలో అధికారం కొస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా దాని గురించి మాట్లాడడం లేదు అందులో భాగంగానే బిజెపి కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఆగస్ట్ రొండో వారంలో హైదరాబాద్ కేంద్రంగా జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతానికై ఆగస్ట్ 3న తాండూర్ నియోజకవర్గ సన్నాహక సదస్సును నిర్వహించానున్నరని పేర్కొన్నారు ఈ నియోజకవర్గ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ వస్తున్నారు కావున తాండూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వున్న మాదిగ మరియు ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపఅద్యక్షుడు మెట్ల ఆశన్న. బషీరాబాద్ మండల ఇన్చార్జ్ బి.కృష్ణ మాదిగ. పెద్దెముల మండల ఇన్చార్జ్. స్వామిదస్ మాదిగ. యాలల్ మండల ఇంఛార్జి మహేందర్ మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ప్రకాష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ నాయకులు చెంద్రప్ప బల్రామ్ జుంటుపల్లి వెంకట్ .విజయ్ కుమార్ దవిడ మల్లేశం ఎంఎస్ఎఫ్ యాలాల మండలం కన్వీనర్ జాను మాదిగ. నరేష్ మాదిగ. అంజి మాదిగ మధు మాదిగ శ్రీనివాస్ మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంగా జమున తహజీబ్‌లకు నిర్వచనం హాజీపూర్

- కుల మతాలకతీతంగా ప్రజాసేవలో సర్పంచ్ శ్రీనివాస్
- ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధి



యాలాల్, 30 జూలై, మనం న్యూస్ : కుల మతాలకతీతంగా గంగా జమున తహెజీబ్‌లకు నిదర్శనంగా హాజీపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నానని హాజీపూర్ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హాజీపూర్ గ్రామ రూపురేఖలను మార్చే విధంగా తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు. మైనార్టీ సోదరులు తన వద్దకు వచ్చి ఈద్గా కోసంసహాయం చేయవలసిందిగా కోరిన వెంటనే తన పొలంలోని ఐదు నుండి పది గుంటల స్థలాన్ని ఈద్గా కోసం కేటాయిస్తున్నానన్నారు. గ్రామ అభివృద్ధికి, దేవాలయాల నిర్మాణానికి, ఈద్గా మసీదుల నిర్మాణానికి, చర్చ్ నిర్మాణానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. అన్ని మతాలను, కులాలను సమానంగా గౌరవించడం తన గుణమన్నారు. గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధికి ఏది అడిగినా చేయడానికి ధన, వస్తు రూపేనా అందించడానికి తాను ఎప్పుడు ముందుంటానన్నారు. ఈద్గా నిర్మాణానికి తన పొలంలో కొంత భాగం ఇవ్వడమే కాకుండా దాని నిర్మాణ ఖర్చును మొత్తం తానే భరిస్తానన్నారు. హిందూ ముస్లిం క్రిస్టియన్ అని తేడా లేకుండా అభివృద్ధిలో పాటుపడుతున్నందుకు ప్రజలు తనకు బ్రహ్మారథం పడుతున్నారన్నారు. గౌరవ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్తానన్నారు. రాజకీయపరంగా తాను సర్పంచ్ అయినప్పటికీ ప్రజలలో ఒకరిగా అనునిత్యం ప్రజాసేవకు అంకితమవుతున్నానన్నారు. ఈద్గా నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గ్రామ మొల్సాబ్ షకీల్ సర్పంచ్ శ్రీనివాస్ గారిని శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ మొల్సాబ్ షకీల్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, సలీం, సద్దాం హుస్సేన్, కాసిం ఫిరోజ్ ఖాన్, ఆటో మెహబూబ్ తదితరులున్నారు

## నిరుపేద కుటుంబాలకు చేయూత

- గ్రామ ప్రజల మన్ననాలు పొందుతున్న ఆర్ సి గౌడ్
- ఘనంగా సన్మానించిన పబ్లిక్ వాయిస్ ఫోరం ప్రతినిధులు



తాండూర్ టౌన్ జూలై 30 (మనం న్యూస్) తాండూర్ నియోజకవర్గ పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త ఆర్సి గౌడ్ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు, చేయూతనందిస్తున్నాడు. మల్కాపూర్ గ్రామంలో ఈ శుభకార్యం జరిగిన, ప్రమాదవశత్తు ఎవరైనా చనిపోయినా, ప్రతి ఒక్కరిని తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటూ తనకు తోచినంత సహాయ సహకారాలు అందిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్న ఆర్సి గౌడ్. ఈయన యొక్క సేవలను కొనియాడుతూ పబ్లిక్ వాయిస్ ఫోరం ప్రతినిధులు ఆర్సి గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఎంతో మంది ధనికులు ఉన్నారు. కానీ సహాయం చేసే గుణం మాత్రం కొద్ది మందికే ఉంటుంది. అటువంటి వారిలో ఆర్ సి గౌడ్ ఒకరని వారు కొనిఆడారు. తదనంతరం ఆర్సి గౌడ్ మాట్లాడుతూ మనం సంపాదించిన దానిలో సగభాగం నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని దృఢ సంకల్పంతో సమాజ సేవ చేస్తున్నానని, నేను దానికున్న కాకపోయినప్పటికీ నేను సంపాదించిన దానిలో సగభాగం నిరుపేద కుటుంబాలను, ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటానని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని ఎదుటివారి కష్టాలను తన కష్టాలుగా భావించి సహాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాదులు మల్లు యాదవ్, అరుణ్ నాయక్, ఉపాధ్యాయులు మమ్మద్ కమ్మలుద్దీన్, తాండూర్ మండల కో ఆప్షన్ శంషుద్దీన్, షేక్ హుస్సేన్ పటేల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు లక్ష సాయం సువర్ణావకాశం

- మైనారిటీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- మైనారిటీ సెల్ నాయకులు ఎఫ్ ఎస్ సలాం

కోడంగల్ జులై 30 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్థికంగా వెనకబడిన ముస్లిం మైనారిటీలకు లక్ష రూపాయల ఆర్థికసాయం అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారు అని బిఆర్ఎస్ బొంరాస్ పేట్ మైనారిటీ సెల్ మండల అధ్య క్షుడు ఎఫ్ ఎస్ సలామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమం త్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నారని, తాజాగా, ఆర్థికంగా వెనకబడిన ముస్లిం మైనా రిటీ ప్రజలకు ఇదొక సువర్ణావకాశం అని ఆయన అన్నారు. అర్హులైన ముస్లిం మైనారిటీ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చే సుకోవాలన్నారు. ఈనెల 31 నుంచి ఆగ ష్టు14 వరకు ఆన్లైన్లో దర ఖాస్తులు చేసుకోవాలి ఆయన తెలిపారు.

## నేటి నుంచి మైనార్టీల లక్ష రూపాయల ఆర్థిక సాయం

- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి : కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రజాక్



బషీరాబాద్ జూలై 30 మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు ఆర్థిక సాయం కోసం లక్ష రూపాయలు అందించబోతుందని బషీరాబాద్ మండల్ కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ రజాక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రతి ఒక్కరికి అందేటట్లు సంక్షేమ పథకాలు ఏర్పా టు చేయడం జరిగిందని అదేవిధంగా మైనార్టీలకు కూడా అర్హులైన మైనా ర్టీలకు ఈనెల 31 ఆగస్టు 14 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మరి యు పట్టణ ప్రాంతంలో వారికి రెండు లక్షలు, గ్రామీణ ప్రాంతాల వారికి ఒక లక్ష యాభై వేలు వార్షిక ఆదాయం ఉన్నవారు ఈ పథకానికి అర్హులని అన్నారు.

## శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్‌లకు హెల్మెట్‌లు

- కుటుంబ భద్రత కోసమే ఇన్సూరెన్స్
- తాండూర్ పట్టణ ఎస్ఐ మహిపాల్ రెడ్డి



తాండూర్ జులై 30 మనం న్యూస్ : కుటుంబ భద్రతా రీత్యా ప్రతి ఒక్కరి హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని తాండూరు పట్టణ ఎస్ఐ మహిపాల్ రెడ్డి సూచించారు. ఆదివారం రోజు గంజి మార్కెట్ యార్డులోని సమావేశం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ కంపెనీ తాండూర్ ఏరియా మేనేజర్ కృష్ణమాచారి ఆధ్వర్యంలో ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తాండూరు పట్టణ ఎస్ఐ మహిపాల్ రెడ్డి, హైదరాబాద్ జోన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్, వికారాబాద్ రీజినల్ మేనేజర్ యం.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఏజెంట్లుగా పనిచేస్తున్న వారికీ భద్రత కోసం హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా ద్విచక్ర వాహనదారులు భద్రతారీత్యా హెల్మెట్‌లు వాడలని పోలీసులు ఎన్నోసార్లు సూచనలు చేసారని చెప్పారు. తాండూర్ ఏరియా మేనేజర్ కృష్ణమా చారి, పిడియం శివకుమార్‌ల సూచనల మేరకు ఏజెంట్లు ఇన్సూరెన్స్ చేయించడంలో మంచి ప్రతిభ కనబర్చిన ఏజెంట్‌లకు శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ద్వారా హెల్మెట్‌ల బహుమతులను అందజేసామని చెప్పారు. ఈ సమావేశంలో తాండూర్ ఏరియా పరిధిలోని ఏజెంట్లు యువకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గాడిబాయి శివాలయంలో ప్రత్యేక పూజలు



కోడంగల్ జులై 30 మనం న్యూస్ : అధిక శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని కోడంగల్ పట్టణంలోని గాడిబాయి శివాలయంలో ఆదివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శివాలయంలోని శివలింగానికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, నవగ్రహ హోమం, రుద్ర హోమం, మన సుక్త హోమం, విష్ణు పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ రెండో వార్డు కౌన్సిలర్ ఆర్. మధుసూదన్ యాదవ్ ఆలయ అర్చకులు కిట్టు స్వామి, లక్ష్మీనారాయణ జోషి, అశోక్ కుమార్ కులకర్ణి,శిలాదేవి, రవిబాబు తోపాటు సభాపతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వికారాబాద్ అభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జూలై 30 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,ఆదివారం నాడు వికారాబాద్ పట్టణంలోగల లింకు రోడ్లు అన్నీ స్కూటీపై తిరిగి చూసారు. వికారాబాద్ పట్టణంలో అవసరమైన లింకు రోడ్లను వేయడానికి ప్రణాళికలు రూపొందించి రోడ్ల నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. ప్రజలు తెలిపిన పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే పురం డివిజన్ పరిధిలో ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా డివిజన్‌లోని వివిధ దేవాలయలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి.

– ఎల్బీనగర్ (మనం న్యూస్)

# కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తేవాలి : మంత్రి



సూర్యాపేట టౌన్ జూలై 30 మనం న్యూస్ః విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి కనిపెంచిన తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన పద్మశాలి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కష్టపడకుండా ఏదిరాదు, వచ్చిన ఎక్కువకాలం నిలబడదన్నారు. వచ్చే ప్రతి ఆటంకాలను ఎదుర్కొని పట్టుదలతో విజయాన్ని సాధించాలని పేర్కొన్నారు. అందుకు ఉదాహరణ ఆసు యంత్రాన్ని తయారు చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. చింతకింది మల్లేశం ఉదాహరణ అని, తన తల్లి పడుతున్న కష్టాన్ని చూడలేక అడ్డంకులను ఎదురొడ్డి ఆసుయంత్రాన్ని తయారు చేసి ఎంతో మంది తల్లుల కష్టాలను తీర్చాడని పేర్కొన్నారు. మల్లేశం ఎంతోమందికి ఆదర్శమన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ చాటిన పద్మశాలి ప్రతిభావంతులను సన్మానించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని గ్రీన్ బకెట్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించారు.



అనంతరం పిరమిడ్ స్పిరిట్యూవల్ ట్రస్ట్ హైదారాబాద్, తెలంగాణ పిరమిడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో మెగా మహాకరుణ సద్భావన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. అదేవిధంగా అంజనపురి కాలనీలో నూతన బాలుమ్యాన్, గోయల్ అపారల్స్, బట్టల దుకాణాలను ప్రారంభించారు. జివివి ఫంక్షన్‌హాలులో ఆర్టీసి ఉద్యోగి, టిఎంయూ సీనియర్ నాయకుడు శ్రీ బెల్లి నరసయ్య పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ గండూరి పావని బిఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాశ్, గండూరి కృపాకర్, ఉప్పల ఆనంద్, పెండెం పాండు, గూడా వెంకటేశ్వర్లు, పెండెం కృష్ణమోహన్, కిరణ్‌కూమార్, సుదర్శన్, గోయల్ అపారల్స్, పట్టెటి వినోద్‌కూమార్, కొప్పుల నరసింహారెడ్డి, గడ్డం లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాలను పర్మనెంట్ చేయండి

రెగ్యూలర్ ఉద్యోగులకు సమానంగా ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ హోంగార్డులను రెగ్యూలర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతు ఆదివారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హోం గార్డులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆర్గనైజేషన్ సభ్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ సమావేశంలో హోంగార్డుల ఉద్యోగాలను రెగ్యులైజ్ చేస్తామని, నెలవారి జీతాన్ని పెంచుతామని చెప్పారన్నారు. ఈ విషయమై మరోక సారి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కొరుతూ మంత్రిని కలిసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు లింగానాయక్, మల్లారెడ్డి, యాదగిరి, రఘు వెంకట్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్, రమణ, భాగ్యమ్మ, జయమ్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన నూతన ఆర్‌డిఓ



సూర్యాపేట టౌన్ జూలై 30 మనం న్యూస్ః సూర్యాపేట నూతన ఆర్‌డిఓగా పదవి బాధ్యతలు స్వీకరించిన వీరబ్రహ్మాచారి ఆదివారం రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని మర్యాధపూర్వకంగా కలిశారు.

## ప్రజా నాణ్యమండలి కళాకారుడు పగిడిమర్రి రాజుకు పలువురు నివాళులు



జాజిరెడ్డిగూడెం, జూలై 30(మనం న్యూస్)ః ప్రజానాణ్య మండలి సీనియర్ కళాకారుడు పగిడిమర్రి రాజు ఆకాల మరణం చెందడంతో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ రూ. 10వేలు, సూర్యాపేట జడ్పీటీసీ జీడి బీక్షం రూ. 5వేలు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ రూ. 5వేలు ఆర్ధిక సాయం అందజేశారు.

## మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి భాధ్యత



నడిగుడెం జూలై 30 మనం న్యూస్ః మొక్కలను పెంచడం ప్రజలందరి భాధ్యతని స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో హరితహరంలో భాగంగా మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... భావి తరాలకు ప్రకృతి వనరులను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె నసీమా, రాజు, గంగరాజు, వెంకన్న, కలిల్, జలిల్, ఉపేందర్, వీరబాబు, ఉదయ్, శ్రీను, కార్యదర్శి రాము, ఎఫ్ఎ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిరుమలగిరి జూలై 30 మనం న్యూస్ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సం. బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధనలు నెర్పిన గురువులను సత్కరించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గత జ్ఞపకాలను నెమరు వేసుకుంటు ఒకరినోకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగ క్షేమాలు తెలుసుకుంటు సరదగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఏడుదోడ్ల మధుసుదన్‌రెడ్డి, శ్రీను, యాదగిరి, పులిమామిడి మల్లేష్, వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి, రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 104వ మన్‌కీ బాత్



సూర్యాపేట టౌన్ జూలై 30 మనం న్యూస్ః పట్టణంలోని 19వ వార్డులో ఆదివారం బిజెపి జిల్లా కార్యదర్శి ఆకారపు పరిపూర్ణ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి 104వ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మన్‌కీబాత్ ప్రసంగాన్ని వీక్షించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు పాల్గొన్నారు. ఆయనతో పాటుగా కార్యక్రమాన్ని వీక్షించినవారిలో బిజెపి నాయకులు ఎండి అబిద్, పల్స మల్సూర్, సుశీందర్‌రెడ్డి, కృష్ణ, కొప్పుల క్రాంతి, గోపి, శ్రీనివాస్, ప్రవీణ్, సాయి, రాములు, వెంకన్న, నరసింహ, నాగచారి తదితరులు ఉన్నారు.

## అమరుల యాదిలో...



సూర్యాపేట టౌన్ జూల 30 మనం న్యూస్ః ఆగస్టు 2 (బొల్లగాని పుల్లయ్య 35వ వర్ధంతి) నుండి 18న సర్వాయి పాపన్న 373వ జయంతి వరకు సామాజిక చైతన్య యాత్ర అమరుల యాదిలో పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తా మని, ఈ యాత్ర విజయవంతం చేయాలని రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు ఆదివారం గోడ పోస్టర్‌ను స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు ఎలుగురి గోవింద్, మడ్డి అంజిబాబు, నాగేశ్, అన్నపూర్ణ, నాగమల్లయ్య, వెంకన్న, కృష్ణ, ఇస్తారి, శ్రీనివాస్, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నడిగూడెం, జూలై30(మనం న్యూస్)ః గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దనియాకుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12769 గ్రామ పంచాయతీలో 50వేల మంది కార్మికుల పనిచేస్తున్నారు. వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని జేఏసీ ఆధ్వర్యంలో 2023 జూలై6 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తన మొండి వైఖరి విడనాడి వెంటనే జేఏసీతో చర్చలు జరపాలి పంచాయతీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాం బాబు అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు,



మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర, ఉపాధ్యక్షుడు పరుశ రాములు, తిరుపతయ్య, లక్ష్మినారాయణ, నాగరాజు, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి సంఘ సమావేశం



నడిగుడెం జూలై 30 మనం న్యూస్ః జిల్లా మండల పరిధిలో రూరల్ మెడికల్, ప్రైవేటు మెడికల్ ప్రాక్టీస్ చేస్తున్న వైద్యుల సమస్యలను తనవంతుగా కృషి చేస్తానని, నూతన సంఘం అధ్యక్షుడు ఎ శ్రీరాములు అన్నారు. ఆదివారం ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి ఎన్నికలు జరిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ...... స్థానికంగా అనారోగ్యానికి గురైన రోగులను రక్షించి చికిత్స అందించి ప్రాణాలను కాపాడుతున్న ఆర్ ఎంపిల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. వర్షకాలం ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు నాగభూషణం, సైదులు, నాగేశ్వరావు, గురుస్వామి, కనకరత్నం, వెంకట్, నరేష్, సందీప్, అర్జున్, ఎల్లయ్యలు ఎన్నిక కావడం జరిగింది.

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

తిరుమలగిరి జూలై 30 మనం న్యూస్ః లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్‌హాలులో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మీ నర్సింహారావు కిరణ్, పద్మారెడ్డి, లక్ష్మయ్య, సురేష్ యాదవ్‌ల సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు చంద్ర శేఖర్, వెంకటేశ్వర్లు, విజయ్, కిరణ్, ఇమ్మడి సోమనర్సయ్య, నర్వోత్తమ్‌రెడ్డి, కొమ్మినేని సతీష్, కష్ణమాచారి, రామంచర్‌గౌడ్, శ్రీనివాస్, నర్సయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సోమేష్, రమేష్, అనిల్ కూమార్, గిరికూమార్, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి



పెన్‌పహాడ్, జూలై30(మనం న్యూస్)ః పెన్‌పహాడ్ మండల పరిధిలో ఆదివారం పొట్లపహాడ్ గ్రామంలో బాబాసాహేబ్ అంబేద్కర్ ముఖంపై మసిపూసి అవమానపరిచిన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని మాల మహానాడు (ఐక్యవేధిక) పిపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటి సమత సైనిక్ దళ్ సూర్యాపేట శాఖ మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇకపై ఎక్కడ అంబేద్కర్ విగ్రహాలను అవమానపరిచిన హేళన చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని ఇక ముందు ఎక్కడ ఇలాంటి చర్యలు జరకుండా చూడాలని కోరారు. పొట్లపహాడ్ గ్రామంలో అంబేద్కర్ ముఖంపై మసిపూసిన వ్యక్తులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో జాతీయ భీంసేన రాష్ట్ర అధ్యక్షులు యర్రమల్ల రాములు, మలమహానాడు జిల్లా అధ్యక్షుడు అశోక రవి, ప్రధాన కార్యదర్శి కట్ల మురళి, మండల మాలమహానాడు అధ్యక్షుడు తుమ్మకొమ్ము విజయ్, పిపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటి జిల్లా అధ్యక్షుడు జలగం కరుణాకర్, కంచి విజయ్, సమత, సైనిక్ దళా జిల్లా అధ్యక్షుడు చెవుల నాగరాజు, సరిత, సర్పంచ్ రామినేని పుష్పవతి, కృష్ణయ్య, పుట్టల శ్రావణ్, హిమకర్, నగేష్, సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సినారే జయంతి వేడుకలు

సూర్యాపేట టౌన్ జూలై 30 మనం న్యూస్ః జిల్లా కేంద్రంలోని బాల్ భవన్ కేంద్రంలో జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మభూషన్ డా. సి నారాయణరెడ్డి 92వ జయంతి, సంగీత విభావరిని వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డిసిఎంఎస్ చైర్మన్ వట్టెజానయ్య యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని నారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సినారే తెలుగు భాషా, యాస, ప్రాసలను ప్రయోగించి ప్రపంచప్రఖ్యాతి గడించారని పేర్కొన్నారు. ఆయన రచనల ద్వారా ఎంతో అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ బాల్ భవన్ సూపరిండెంట్ బండి రాధాకృష్ణ, జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నవోదయలో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్



కూసుమంచి, జూలై 30 (మనం న్యూస్)ః కూసుమంచి మండలం పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యుద్ఘాతానికి గురైై మృతిచెందిన నాగేందర్ కుటుంబానికి న్యాయం చేయాలని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. నవోదయ విద్యాలయంలో దుర్గ నాగేందర్ చిత్ర పటంకి నివాళి అర్పించిన మాట్లాడారు. జరగిన సంఘటన నీ, నవోదయ విద్యాలయల హైదరబాద్ రీజినల్ అసిస్టెంట్ కమిషనర్ అబిజీత్ బేరానీ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వెంటనే మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని, అదేవిధంగా గాయపడిన విద్యార్థులకు ,వారి కుటుంబాలకు కూడా న్యాయం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం నవోదయలో ఉన్న విద్యార్థులకు ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. భట్టి వెంట పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు .హాఫీజుద్దీన్. ఫెంద్ర అంజయ్య. తదితరులు ఉన్నారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన జెడ్పీ సీఈవో



పినపాక, జూలై 30 (మనం న్యూస్ ) ః వరద బాధితుల కోసం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల జీవి ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జడ్పీ సీఈవో విద్యాలత ఆదివారం పరిశీలించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ ప్రసాద్, ఎంపీఓ వెంకటేశ్వరరావును అడిగి పునరావాస కేంద్రం లో తలదాచుకున్న వారి వివరాలను ఆరా తీశారు. బాధితులకు నాణ్యమైన భోజనం, తాగునీటి వసతితో పాటు మరుగుదొడ్ల సౌకర్యం పైన పరిశీలించారు. అధికారులందరూ మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వరద పరిస్థితి పై అంచనావేసి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరదలు తగ్గుతున్న కూడా పూర్తిస్థాయిలో తగ్గేవరకు పునరావాస కేంద్రంలోనే ఉండాలని వరద బాధితులకు తెలియజేశారు.అలాగే ఇళ్లలోకి నీరు చేరిన బాధితుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకృష్ణ, ఫ్లడ్ స్పెషల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటా ఇదే పరిస్థితి ... ఎప్పుడు మారేను ఈ దుస్థితి ...!?

- హౌసింగ్ బోర్డు కాలనీ కష్టాలు తప్పేదెప్పుడు?
- వర్షాలు వస్తే చిగురుటాకుల్లా వణుకుతున్న జనం
- హామీలకే పరిమితమైన నేతల మాటలు



జమ్మికుంట, జులై 30, (మనం న్యూస్) : వర్షాకాలం వచ్చిందంటే చాలు. ఈ కాలనీ వాసుల గుండెల్లో రైళ్లు పరుగెడుతాయి.. వర్షాల వల్ల వచ్చే వరద నీరు తమ జీవితాలను ఏ విధంగా మార్చుతుందోననే భయంతో ఆ కాలనీ వాసులు చిగురుటాకుల్లా వణికిపోతుంటారు. అస్తవ్యస్తమైన డ్రేనేజీలు, దానికి తగ్గట్లుగా రోడ్లు వెరసీ ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ ప్రాంత ప్రజలు మురుగునీటి మధ్య సహవాసం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ప్రతి ఏటా ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ ఈ సమస్యను మాత్రం తీర్చిన మహానుభావులెవరూ కానరావడం లేదు. వరదలు వచ్చిన సమయంలో అది చేస్తాం. ఇది చేస్తామని ప్రకటనలిచ్చి కనుమరుగవుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులే కానీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసే దిశగా కృషి చేసిన వారే కరవయ్యారు. ప్రతి ఏటా వర్షాకాలంలో ప్రజలు అనుభవిస్తోన్న బాధలు, ఏ మూలనో ఉన్న కుగ్రామంలో కాదు.. కరీంనగర్ జిల్లాలోని అతి పెద్ద వాణిజ్య కేంద్రం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోనిదే. పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వాసుల వెతలే ఇవి.. 1984లో ఏర్పాటు చేసిన ఈ హౌసింగ్ బోర్డు కాలనీ ఆవిర్భవించిన నాటి నుంచి బాధలు తప్పడం లేదు. జమ్మికుంట మేజర్ గ్రామ పంచాయతీగా ఏర్పడిన తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి పెద్ద మార్కెట్ యార్డ్, అతిపెద్ద ఫుడ్ కార్పొరేషన్ సంస్థ కలిగిన ప్రదేశంగా గుర్తించి 1984వ సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జమ్మికుంట పరిధిలో హౌసింగ్ బోర్డ్ కాలనీ ఏర్పాటు చేసింది. కాలనీవాసులకు అనువుగా ఉండే విధంగా ఇండ్లను నిర్మించి తూతూమంత్రంగా మౌలిక సదుపాయాలను కల్పించి చేతులు దులుపుకుంది. నాటినుండి నేటి వరకు కాలనీవాసులు పరిస్థితి అగమ్యగోచరంగా దాపురించింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా కాలనీవాసులు చినుకు పడితే చిగురుటాకుల వణికి పోవాల్సిన పరిస్థితి. వానాకాలంలో తొలకరి పలకరించింది అంటే చాలు, కాలనీవాసులు కాలు బయట పెట్టా లంటే భయంతో వణుకుతున్నారు. వర్షాకాలంలో ఒక మోస్తారు వర్షం కురిసిందంటే కొత్తపల్లి నుండి వచ్చే వరద మొత్తం హౌసింగ్ బోర్డ్ కాలనీని ముంచెత్తుతోంది. కాలనీలోని ఇళ్లల్లోకి గజం ఎత్తు వరకు నీరు చేరి ఆహార పదార్థాలు విలువైన ఎలక్ట్రానిక్ గూడ్స్ వంటి వస్తువులు వరద నీటిలో కొట్టుకు పోయిన సందర్భాలు కోకొల్లలు. 200 కుటుంబాలు నివసించే కాలనీ పై నాటినుండి నేటి వరకు శాశ్వత పరిష్కారం దిశగా ఏ ఒక్క నాయకుడు చర్యలు చేపట్టక పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కురిసిన వర్షాలకు కాలనీ మొత్తం జలమయమై ప్రజలంతా బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దుస్థితి ఎదురయింది .



### హామీలకు పరిమితం.. ఆచరణ శూన్యం

గత కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో భారీ వర్షానికి వరద నీరు చేరి హౌసింగ్ బోర్డ్ కాలనీ మొత్తం బురదమయంగా మారి కాలనీవాసులు నానా తంటాలు పడుతున్న సమయంలో అధికార విపక్ష పార్టీల నేతలు వచ్చి తూతూమంత్రంగా హామీలకే పరిమితమైనారు. ఉప ఎన్నికల సమయంలో ప్రభుత్వంలోని పెద్దలందరూ జమ్మికుంటలో ఉన్న సమయంలో ఒక భారీ వర్షానికి హౌసింగ్ బోర్డ్ కాలనీ మొత్తం నీట మునిగి ఒక్కొక్క కుటుంబానికి సుమారు 50 వేల రూపాయల నష్టం జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదు. ఏడు సార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు మం త్రిగా పనిచేసిన ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శాశ్వ త పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపె స్థానికులు గుర్రుగా ఉన్నారు. అధికార పార్టీలోని పెద్దలు సైతం నీటమునిగిన కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి ఇప్పటివరకు చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతలు వర్షం కురిసినప్పుడు మాత్రమే వచ్చి హామీలు ఇవ్వడం తప్ప ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయకపోవడంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు అడగడానికి నాయకుల ఎవరైనా తమ కాలనీకి వస్తే తగిన గుణపాఠం చెబుతామని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు .

### పట్టణ ప్రగతిలో సైతం పట్టించుకోని అధికార గణం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన పట్టణ ప్రగతిలో భాగంగా మున్సిపల్ పరిధిలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారు. కానీ హౌసింగ్ బోర్డ్ కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. పట్టణ సుంద రీకరణ పేరుతో లక్షల రూపాయలు వెచ్చించి డంపింగ్ యార్డ్ మున్సిపల్ ప్రహరీ గోడ డంపింగ్ యార్డ్ ప్రహరీ లక్ష రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు తప్ప హౌసింగ్ బోర్డులో వర్షాకాలంలో చేపట్టా ల్సిన పనులపై అధికార యంత్రాంగం గాని ప్రజా ప్రతి నిధులు కానీ చర్యలు చేపట్టకపోవడం పై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరదల సమయంలో అధికార విపక్ష పార్టీల నేతలు వరద సహాయం కింద భోజనాలు పెట్టడం బియ్యం పంపిణీ చేయడం వరకు మాత్రమే పరిమితమవుతున్నారు తప్ప హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల చిరకాల వాంఛ నెరవే ర్చడంలో విఫలమవుతున్నారని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు.

### ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదు



### శ్రీపతి నరేష్ ఆరో వార్డు కౌన్సిలర్

హౌసింగ్ బోర్డ్ దయనీయ స్థితిపై రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, జిల్లా అధికార యంత్రానికి, స్థానిక మున్సిపల్ చైర్మన్, కమిషనర్లకు ఎన్నిసార్లు విన్నవించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. వరదల సమయంలో అధికారులు వచ్చి చూసి పోవడమే తప్ప ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం దిశగా ఎవరు కృషి చేయడం లేదు సరికదా కమీషన్లకు కక్కుర్తిపడి అక్కరకు రాని పనులకు లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు, చైర్మన్ తక్షణమే స్పందించి హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలి. లేనియెడల హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులతో తీవ్రస్థాయిలో నిరసన చేపడతాం.

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నాం..

### చిట్టి మల్ల మల్లికార్జున్, రిటైర్డ్ లెక్చరర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసులు

గత 22 సంవత్సరాలుగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉంటున్నాను. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతకాల్సిన దయానీయస్థితి. భారీ వర్షానికి కాలనీ మొత్తం నీటితో నిండి ఇళ్లల్లోకి వరద నీరు చేరి బురదమయంగా మారుతుంది. దీంతోపాటు ఇంట్లోని విలువైన వస్తువులు కొట్టుకుపోయి గత సంవత్సరం ఒక్కో కుటుంబానికి తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లింది. అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఇప్పటివరకు హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు గతంలోని మాస్టర్ ప్లాన్ అమలు చేసి అధికార పార్టీ నాయకుల అండదండలతో కబ్జాకు గురైన నాళాలను పునరుద్ధరించి కాలనీవాసుల కష్టాలు తీర్చాలి. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నాం

### రామ్ రెడ్డి, స్థానికుడు

ప్రతి సంవత్సరం వర్షాకాలం మొదలైతే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతకాల్సిన దుస్థితి ఎదురవుతుంది. హౌసింగ్ బోర్డ్ కాలనీ నీటితో నిండినప్పుడు మాత్రమే అధికారులు నాయకులు వచ్చి పోతూ మంత్రంగా హామీలు గుప్పించి వెళ్తున్నారు. తప్ప ఇప్పటివరకు ఏ ఒక్క నాయకుడు కూడా మాదయనీయ పరిస్థితి గురించి ఆలోచించిన దాఖలాలు లేవు. రేపు జరగబోయే ఎన్నికల సందర్భంగా ఎవరైనా నాయకులు వచ్చి ఓటు అడిగితే కాలనీవాసుల ఆగ్రహానికి గురికాకతప్పదు.

## మానవత్వం చాటుకున్న గోదావరి వాకర్స్ అసోసియేషన్

- మృతుని కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం



గోదావరిఖని, జులై 30, (మనం న్యూస్) ఇటీవల మృతి చెందిన వాకర్ సభ్యుడు భోగం హరిశంకర్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గోదావరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందజేశారు. ఆదివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గోదావరి వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దాసరి రఘు ఆధ్వర్యంలో తోటి వాకర్స్ సహాయంతో హరిశంకర్ కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. గోదావరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రతిరోజు వాకింగ్ చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు తోటి వాకర్స్ సభ్యుల కష్ట సుఖాలలో పాలు పంచుకోవడం జరుగుతుంది. ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నాము అనే భరోసాతో గోదావరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వస్తూ. తమకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కార్పొరేటర్లు, వ్యాపారస్తులు, ప్రభుత్వ, ప్రై వేటు ఉద్యోగస్తులు, పలురంగాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల స్వీట్ల పంపిణీ



కరీంనగర్, జులై 30, (మనం న్యూస్) : బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌ని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు రావ డం పట్ల నగర బిజెపి పశ్చిమజోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో ఆటో రిక్షా కార్మికులకు ఆదివారం మిఠాయి పంపిణీ చేశారు.అనంతరం ప్రధాని మోడీ తొమ్మిది సంవత్స రాల సేవా, సూపరి పాలన, పేదల సంక్షేమం గురించి ముద్రించిన బుక్ లెట్, కరపత్రాలను ఆటో రిక్షా కార్మికులకు అంద జేశారు. కార్యక్రమంలో జోన్ ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, దాసరి రమణారెడ్డి, సం జీవ్ కుమార్ పాల్గొన్నారు

## ఘనంగా జాడి బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



కరీంనగర్,జులై 30, (మనంన్యూస్) బిజెపి ఎస్.సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల రెడ్డి జన్మదిన వేడుకలు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ పూర్ణచందర్ రెడ్డి మాట్లాడుతూ జాడి బాల రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ ఉపాధ్యాయుల ఫోరం కన్వీనర్ బిజెపి నాయకు లు రాగి సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గుడి పాక రాములు, బిజెపి గంగాధర మండల అధ్యక్షులు కోల అ శోక్, ఓబీసీ మోర్చా చొప్పదండి మండల అధ్యక్షుడు పెద్ది వీరేశం, నాయకులు నాగుల వెంకటేష్ గౌడ్, సర్వు శ్రీనివాస్, ఎలుక అభిలాష్, రెండ్ల శ్రీనివాస్, ఎర్రోళ్ల ప్రశాంత్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, దుర్గం చందు, సంజీవరెడ్డి, మాజీద్, వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి



కరీంనగర్ బ్యూరో,జులై30( మనంన్యూస్)పద్మశాలీల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నగరంలో పద్మశాలి కళ్యాణ మండపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసి డైనింగ్ హాల్ ను మేయర్ సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు హ్యాట్రిక్ విజయాలను కట్టబెట్టడంలో పద్మశాలీల పాత్ర మరువలేనిదన్నారు. తాను చేపట్టిన బ్రహ్మోత్సవాల్లో అమ్మవారికి సారే పెట్టే అవకాశాన్ని కల్పించారన్నారు. స్వతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల్లో బీసీలు వెనక్కి నెట్టి వేయబడ్డారని మంత్రి గంగుల గుర్తు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో కరీంనగర్ ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. గత 10 సంవత్సరాల్లో కరీంనగర్ రూపురేఖాలు మార్చానని రాబోయేరోజుల్లో కరీంనగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని గంగుల తెలిపారు. హాస్టల్ నిర్మాణం కోసం కావల్సిన 40 లక్షల రూపాయలు విడుదల చేసేందుకు తగినచర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ ఛైర్మన్ రుద్ర రాజు,పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనది

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని,జులై 30, (మనం న్యూస్) భవిష్యత్ తరాలను తీ ర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైందని,ఎంతో వి లువైందని రామగుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్బం గాఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యా యులకు స్థానం ఉందని గుర్తు చేశారు. విద్యార్థుల బంగారు జీవితా లకు ఉపాధ్యాయులు మార్గదర్శకంగా0 నిలుస్తారన్నారు. సమాజంలో ఉన్నతమైన స్థానం ఉపాధ్యాయులదని, ఉపాధ్యాయ వృత్తిలో నిలవ డం పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత వారికే దక్కుతుందన్నా రు. ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులను చూసి ఉపాధ్యా యులు ఎంతో సంతోషిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తానిపర్తి గోపాల్ రావు, లయన్స్ క్లబ్ బాధ్యులు లక్ష్మి వాణి, ఆపిల్ కిడ్స్ పాఠశాల నిర్వాకులు సునీత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆరెపల్లి మోహన్



మానకొండూర్, జులై 30, (మనం న్యూస్): మండల కేంద్రానికి చెందిన ఆరెపల్లి పోచయ్య ఇటీవలే మృతి చెందడంతో పోచయ్యకుటుంబ సభ్యులను మానకొండూర్ మాజి ఎంఎల్‌ఏ ఆరెపల్లి మోహన్ ఆదివారం పరామర్శించారు.సుమన్, జాగిరి రమేష్ గౌడ్, పెంటి రాజు,హరీష్, బాబి, వికాస్, చింటు, క్రాంతి, మరియు తదిత రులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

- కలెక్టర్ బొర్కడే హేమంత్

కొమురంభీంఅసిఫాబాద్, జులై 30 (మనంన్యూస్): జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితుల కారణంగాసోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావుఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు గమనించి సహకరించాలని కోరారు.

## కరీంనగర్‌ను అద్దం తునకలా మారిస్తే రోడ్లెందుకు మునుగుతున్నాయి?

- నాణ్యత లేని పనులు చేసి.. విపక్షాలపై విమర్శలా.?
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి




కరీంనగర్, జులై 30, (మనం న్యూస్): కరీంనగర్‌ను అద్దం తునకలా మార్చామని మేయర్ సునీల్ రావు వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని, అంత అభివృద్ధి జరిగితే వర్షాలకు ప్రధాన రోడ్లే ఎందుకు నీట మునుగుతున్నాయని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అద్దం తునకలాంటి అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని సునీల్‌రావు వ్యాఖ్యలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలవల్ల నగరంలో చాలా ప్రాంతాల్లో ఇండ్లల్లోకి నీళ్ళు చేరాయని తెలిసి వెళ్లి పరిశీలించి మీడియా ద్వారా తెలియజేస్తే కావాలని కాంగ్రెస్ పార్టీనాయకులు విమర్శిస్తున్నారని మాట్లాడడం సరైందేనా అని ప్రశ్నించారు. అక్కడ సమస్యలు కళ్లకు కట్టినట్లు కనబడుతుంటే వాటిని పరిష్కరించాల్సిన మేయర్ ప్రతిపక్షాల విమర్శలని ప్రకటించడం నగర పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. వర్షాల వల్ల నెలకొన్న సమస్యలు ఏకరువు పెట్టింది కాంగ్రెస్ కార్యకర్తలు కాదని, అక్కడి బాధిత ప్రజలన్న విషయాన్ని మేయర్ గుర్తుంచుకోవాలని సూచించారు. కేబుల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కుంగలేదని కాంగ్రెస్ పార్టీ అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని అనడం సిగ్గు చేటన్నారు. రోడ్లు భవనాల శాఖ ఈఈ ఇచ్చిన ప్రకటనలో రెండు మూడు సెంటీ మీటర్లు మాత్రమే కుంగింది ఇది సహజం అని ఒక వర్షాకాలం పూర్తిగా చూసిన తర్వాత తారు వేస్తామని పేర్కొని ఎందుకు రాత్రికి రాత్రి మరమ్మతుల పనులు చేస్తున్నారని కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి గంగుల కమలాకర్‌కు చిత్తశుద్ధి ఉంటే నాణ్యత పై నమ్మకం ఉంటే విజిలెన్స్ కు ఫిర్యాదు చేయమని డిమాండ్ చేశారు. వాహనాలను ఎప్పటిలోగా అనుమతిస్తారో స్పష్టత ఇవ్వాలని తాత్కాలిక మరమ్మతులు చేసి ఎన్నికల వరకు కేవలం చిన్న వాహనాలకు మాత్రమే అనుమతించి ప్రజల దృష్టి మళ్ళించాలని చూస్తున్నారని కోమటిరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి. తాజ్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, కుర్ర పోచయ్య,ఎండి చాంద్,దన్న సింగ్,షబానా మహమ్మద్, ఊ రడి లత, ముల్కల కవిత,అన్నే జ్యోతి రెడ్డి,ముక్క భాస్కర్, చంద్రయ్య గౌడ్, సలిమోద్దిన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, కంకనాల అనిల్ కుమార్, మెతుకు కాంతయ్య,షేక్ శేహెన్న,మహమ్మద్ భారీ, ఇమామ్,కీర్తి కుమార్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# చెస్‌తో ఏకాగ్రత పెరుగుతుంది

- క్రీడలను ప్రోత్సహిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి
- జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్
- ముగిసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్



సూర్యాపేట, జూలై 30(మనం న్యూస్)ః క్రీడలను విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ప్రోత్సహించడం అభినందనీయమని ఇటీవల పట్టణంలో నిర్వహించిన జిజేఆర్ కప్ క్రీడా పోటీలు పండుగ వాతావరణంను తలపించాయని క్రమం తప్పకుండా చెస్ సాధన చేస్తే మేధాశక్తి పెంపొందడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కిరాణ అండ్ మర్చంట్స్ అసోసియేషన్ భవన్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి చెస్ క్రీడలను అలవాటు చేసుకోవడం వల్ల క్రమశిక్షణ ఏకాగ్రత అలవడుతుందన్నారు. అండర్ -11 గర్ల్స్ విభాగంలో చె. చిద్విలాషిని, సీహెచ్ తపస్విని, అండన్-19 విభాగంలో సీహెచ్ దివ్య, భవాని, ఎస్. వర్షిని ఎపికైనట్లు చెప్పారు. అండర్ -11 బాలుర విభాగంలో ఎండి అబీద్, వై. రక్షితచారి, కృష్ణ సుహాస్, ఎండి ఈజ్ అహ్మద్, అండర్-19 విభాగంలో ఆర్. కార్తీక్, ఎం. దీక్షిత్, పి. జయకృష్ణ, షేక్ రిజ్వాన్ ఎంపికైనట్లు తెలిపారు. అండర్-19 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 9 నుంచి 13వరకు హైదరాబాద్‌లో జరిగే పోటీలలో అండర్-11 విభాగంలో ఎంపికైన వారు సెప్టెంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఆనంతరం విజేతలకు ట్రోఫీలను బహుకరించారు. ఈకార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్. సతీష్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ సాయికుమార్, సంయుక్త కార్యదర్శి లింగారెడ్డి, కోశాధికారి మురళీ, ఈసీ మెంబర్స్ వరప్రసాద్, జానయ్య, సాలయ్య, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కశ్మీర్ లోయలోకి తేజస్ యుద్ధ విమానాలు..

జమ్మూ, జూలై 30 : పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్'. ఈ విమానాలను తాజాగా భారత వైమానిక దళం జమ్మూకశ్మీర్‌కు తరలించింది. పాకిస్థాన్‌తో సరిహద్దు పంచుకుంటున్న కశ్మీర్ లోయలో వీటి అభ్యాసాలను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకుంది. 'లోయలలో ప్రయాణించడంలో అనుభవం సంపాదించేందుకు, ఇతర ఆపరేషన్ల కోసం తేలికపాటి యుద్ధ విమానం సమూహాన్ని ఫార్వర్డ్ బేస్లకు తరలించాం. ఫైటర్ పైలట్లు అక్కడ విస్తృతంగా ఈ విమానాలను నడపనున్నారని' రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ కేంద్రపాలిత ప్రాంతంలో భారత వైమానిక దళం స్థావరాలున్నాయి. చైనా, పాక్లను ఎదుర్కోవడానికి ఈ స్థావరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. జమ్మూకశ్మీర్‌లోనే కాకుండా లద్దాఖ్‌కు సైతం భారత వైమానిక దళం యుద్ధ విమానాలను తరలిస్తోంది. విదేశీ విమానాలపై ఆధారపడకుండా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చెందిన తేజస్‌కు వైమానిక దళం ఎంతో ప్రాధాన్యతనిస్తోంది. దశలవారీగా ఈ విమానాలకు సరికొత్త సామర్థ్యాలను జోడిస్తోంది. మొదటి కార్యాచరణ క్లియరెన్స్లో భాగంగా ఐఏఎఫ్ ఇప్పటికే రెండు తేజస్ స్క్వాడ్రన్లను ప్రవేశపెట్టింది. తుది కార్యాచరణ క్లియరెన్స్ వెర్షన్లు 83 'మార్క్ 1ఎ' కోసం ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యాయి. మరి కొన్నేళ్లలో అవి అందుబాటులోకి రానున్నాయి. భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేస్తున్న 'ఎల్సీఏ మార్క్ 2', 'ఏఎంసీఏ'లపై సైతం వైమానిక దళం దృష్టి సారించింది. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. ఇవి పాక్, చైనా కలిసి అభివృద్ధి చేసిన జేఎఫ్-17 యుద్ధ విమానాల కంటే మెరుగ్గా ఉన్నట్లు వెల్లడైంది.

## రాష్ట్రపతికి అధికారాల ఐఐఎంల బిల్లు..

న్యూఢిల్లీ, జూలై 30 : దేశంలోని ఇండియన్ ఇనిస్టూట్స్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎంల)పై రాష్ట్రపతికి అధికారాలు కల్పించే నిబంధనల సవరణల బిల్లు వివాదాస్పదం అయింది. ఇందుకోసం ఇప్పటివరకూ ఉన్న చట్టాన్ని సవరించేందుకు కేంద్రం సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ బిల్లులో ఐఐఎంఎస్ల చట్టానికి సంబంధించి పలు సవరణలు తలపెట్టారు. రాష్ట్రపతి ఈ విద్యాసంస్థల పర్యవేక్షకులుగా ఉంటూ, సంస్థల నిర్వహణ మదింపు అధికారాలను కట్టబెట్టేందుకు వీలేర్పడుతుంది. ఆడిటింగ్, దర్యాప్తులకు ఆదేశాలు, నియామకాలు, డైరెక్టర్ల తొలిగింపుల వంటి ఆధిపత్యం అంతా ఇక రాష్ట్రపతి చేతికి అందేలా బిల్లులోని అంశాలను రూపొందించారు. దీనితో ఈ ప్రతిష్టాత్మక బి స్కూళ్ల అటానమీ ప్రమాదంలో పడుతుందని విమర్శలు తలెత్తాయి. గత శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఐఐఎం యాక్ట్ 2017 సవరణల బిల్లును ప్రవేశపెట్టింది. ఓ వైపు మణిపూర్ హింసాకాండపై ప్రతిపక్షాలు సభలో ప్రభుత్వాన్ని నిలదీస్తున్న దశలోనే ప్రభుత్వం ఈ కీలక బిల్లును తీసుకువచ్చింది. ఈ బిల్లుపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలకు దిగింది. ఈ విద్యాసంస్థలపై ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఒ) తన ఆధిపత్యం చాటుకోవడానికే ఈ సవరణల బిల్లు తీసుకువచ్చారని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ స్పందించారు. తమ సైద్ధాంతిక స్వచ్ఛతను ఆపాదించేందుకు పైకి రాష్ట్రపతి పేరు పెట్టి లోలోన తమ ఆధిపత్యం చాటుకుంటారని విమర్శించారు. ఈ బిల్లుతో ఈ సంస్థల అటానమీని లాగేసుకుంటూ వీటికి అధికారాలు లేకుండా చేసి, కేవలం జవాబుదారిని కట్టబెడుతారని పేర్కొన్నారు.

## నేడు నిర్మల్ ముంపు ప్రాంతాలకు ఈటల

హైదరాబాద్ : గత కొన్ని రోజులుగా నిర్మల్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను, ముంపుకు గురైన గ్రామాలను, వర్షం ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడానికి వస్తున్న బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పర్యటించనున్నారు. నేడు మధ్యాహ్నం 01.30 గంటలకు బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయానికి ఈటల రాజేందర్ చేరుకుంటారు. భోజనం అనంతరం నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండలంలో మలక్ చించోలి బ్రిడ్జి, సోన్ మండలం జాఫ్రాపూర్, అనంతరం కడెం ప్రాజెక్టును ఈటల రాజేందర్ సందర్శించనున్నారు.

## రూ.900 కోట్ల విపత్తు నిధులు..

- కిషన్ రెడ్డికి ఆ నిబంధనలు తెలియవా?
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

హనుమకొండ: రాజకీయాలు మాట్లాడనంటూనే.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటనను రాజకీయం చేశారని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న రూ.900 కోట్ల విపత్తు నిధులను ఖర్చు పెట్టాలన్న కిషన్ రెడ్డికి.. అందులో ఉన్న నిబంధనలు తెలియవా?అని ప్రశ్నించారు. ఈ మేరకు హనుమకొండలో ఆయన మాట్లాడారు. ఈ నిధులను ఖర్చు పెడితే, ఎందుకు ఖర్చు పెట్టారని అడిగేది కేంద్రం కాదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఏదో సాయం చేస్తుందని ఆశించిన వరద బాధితులకు కిషన్ రెడ్డి హామీలేవీ ఇవ్వకుండా నిరాశ పరిచారన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సాయం చేయడంలో.. భారాసకు ఎవరూ సాటి రారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును కించపరిచే విధంగా మాట్లాడవద్దని వినోద్ కుమార్ హితవు పలికారు.




- ఉమ్మడి పౌర స్మృతి కంటే ముందు వ్యక్తిగత చట్టాల్లో మార్పులు రావాలి
- సిపిఎం నాయకులు బివి రాఘవులు

# కేంద్రంలో బీజేపీని ఓడించడమే మా లక్ష్యం

హైదరాబాద్, జూలై 30 (మనం న్యూస్): భిన్న మతాలు, సంస్కృతులకు నిలయమైన భారత దేశంలో వివిధ మతాల వ్యక్తిగత చట్టాల్లో ఉన్న వివక్షను తొలగించిన తర్వాత మాత్రమే ఉమ్మడి పౌర స్మృతి అమలు సాధ్యమవుతుందని సిపిఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు బి వి.రాఘవులు అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికలకు ముందు పౌరస్మృతిని పాలకులు ముందుకు తీసుకొస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ (కేంద్రంలో)ని ఓడించడమే తమ లక్ష్యమన్నారు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు. బీజేపీని ఓడించడం కోసం వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలతో కలిసి పని చేస్తామని చెప్పారు. తాము చేసే పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తేనే ఆ పార్టీతో కలసి పని చేస్తామని స్పష్టం చేశారు. ఈసారి తెలంగాణలో15 నుండి 20 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. దోమలగూడలోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కార్యాలయంలో యూనిఫాం సివిల్ కోడ్, మణిపూర్ పరిణామాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్యతో పాటు పలువురు వక్తలు పాల్గొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత సీఎం కేసీఆర్ కు తమకు గ్యాప్ పెరిగిందని రకరకాల వార్తలు వస్తున్నాయని చెప్పారు బీవీ రాఘవులు. తాము అపాయింట్ మెంట్ కోసం, అధికారాల కోసం ఎన్నడూ పని చేయమన్నారు. తమ సిద్ధాంతాల కోసమే మాత్రమే పని చేస్తామన్నారు. ఎన్నికల పొత్తులు, సీట్ల కేటాయింపుపై ఇంకా చర్చలు జరగలేదన్నారు. యూనిఫాం సివిల్ కోడ్, మణిపూర్ వివాదాలపై కేంద్ర ప్రభుత్వం రాజకీయాలు మానుకోవాలన్నారు. ఎన్నికల కోసం యూనిఫాం సివిల్ కోడ్ ను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకువస్తోందన్నారు. మణిపూర్‌జూలో మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు.

# శాంతి పునరుద్ధరణే తక్షణ కర్తవ్యం



ఇంఫాల్, జూలై 30 : మణిపూర్‌లో దాదాపు మూడు నెలలుగా జాతులమధ్య రావణకాష్టంలాగా రగులుతున్న హింసాకాండను అదుపు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపిల బృందం పేర్కొంది. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహించడం పరిస్థితి పట్ల ఆయన పూర్తి ఉదాసీనతను చాటుతోందంటూ వారు మండిపడ్డారు. రాష్ట్రంలో రెండు రోజుల పాటు పర్యటిస్తున్న విపక్ష ఎంపీల బృందం ఆదివారం ఉదయం మణిపూర్ గవర్నర్ అనసూయ ఉయికీతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో శాంతి, సుహృద్భావాన్ని తిరిగి నెలకొల్పడానికి అత్యవసరంగా బాధిత ప్రజలకు పునరావాసం, జీవనోపాధి కల్పించాలని ఈ సందర్భంగా గవర్నర్‌కు సమర్పించిన వినతిపత్రంలో వారు కోరారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కొనసాగుతున్న కాల్పులు, గృహదహనాలను బట్టి దాదాపు మూడు నెలలుగా కొనసాగుతున్న హింసాకాండను అదుపు చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని స్పష్టంగా రుజువు అయిందని వారు ఆ వినతి పత్రంలో తెలిపారు. మూడు నెలలుగా ఇంటర్నెట్ నిషేధాన్ని కొనసాగించడం నిరాధారమైన పుకార్లకు కారణమవుతోందని, వివిధ తెగల పట్ల ప్రస్తుతం ఉన్న అపనమ్మకానికి ఇది మరింత ఆజ్యం పోస్తోందని వారన్నారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వహించడం మణిపూర్ హింస పట్ల ఆయన ఉదాసీనతను చాటుతోందని కూడా వారన్నారు. దాదాపుగా అన్ని వర్గాల ప్రజల్లో ప్రభుత్వాల పట్ల ఆగ్రహం, తమను పరాయి వారిగా చూస్తున్నారన్న భావన ఉందని, దీన్ని వెంటనే తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.' అన్ని పటిష్టమైన చర్యలు తీసుకొని రాష్ట్రంలో శాంతి, సామరస్యాన్ని తక్షణం పునరుద్ధరించాలని మేము మిమ్మల్ని వినమ్రంగా కోరుతున్నాం. బాధితులకు న్యాయం చేయడం అనేది దీనికి పునాదిగా ఉండాలి. రాష్ట్రంలో శాంతి, సామరస్యాన్ని పునరుద్ధరించడానికి బాధిత ప్రజలందరికీ ఎలాంటి జాప్యం లేకుండా పునరావాసం, జీవనోపాధి కల్పించడం అవసరం. గత 89 రోజులుగా రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయనే విషయాన్ని కేంద్రప్రభుత్వానికి వివరించాలని కూడా మిమ్మల్ని కోరుతున్నాం. దీనివల్ల వారు జోక్యం చేసుకుని రాష్ట్రంలో శాంతి సామరస్యాలను పునరుద్ధరించడానికి వీలవుతుంది' అని ఎంపీలు గవర్నర్‌కు అందజేసిన వినతిపత్రంలో కోరారు. వినతిపత్రంపై బృందంలోని 21 మంది ఎంపీలు సంతకం చేశారు.శనివారం మణిపూర్ చేరుకున్న ఈ బృందం తొలి రోజు క్షణం తీరిక లేకుండా జరిపిన పర్యటనలో ఇంఫాల్, బిష్ణుపూర్ జిల్లాలోని మోయిరంగ్, చుర్చంద్‌పూర్‌లోని పునరావాస కేంద్రాలను సందర్శించి అక్కడ తలదాచుకుంటున్న వందలాది మంది బాధితులను కలిశారు. బాధితుల్లో అటు గిరిజనులతో పాటుగా మెజారిటీ మెయిటీ తెగలకు చెందిన వారు కూడా ఉన్నారు. తాము గవర్నర్‌కు సమర్పించిన వినతిపత్రంలో బాధితులు తమతో పంచుకున్న ఆవేదన, కష్టాలకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నాయని ఎంపీలు తెలిపారు. సహాయక శిబిరాల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, ముఖ్యంగా చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. వివిధ సంస్కృతులకు చెందిన విద్యార్థులు అనిశ్చిత భవిష్యత్తును ఎదుర్కొంటున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తన ట్విట్టర్లో ఈ వినతిపత్రం కాపీని పంచుకుంటూ,ఈ విషయంలో ప్రధాని మోడీ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. మణిపూర్ ప్రజల ఆగ్రహం, ఆవేదన, బాధ, దుఃఖం, కన్నీళ్లు ఇవేవీ ప్రధానికి పట్టడం లేదంటూ మండిపడ్డారు.

### గవర్నర్‌ను కలిసిన 'ఇండియా' నేతలు

కల్లోలిత మణిపూర్‌లో 'ఇండియా' కూటమి నేతలు ఆదివారం పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. దేశంలోని అన్ని పార్టీలు కలిసి మణిపూర్ సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని కూటమి నేతలు అభిప్రాయపడ్డారు. మణిపూర్లో పర్యటిస్తున్న ఇండియా కూటమి నేతలు ఆదివారం ఉదయం గవర్నర్ అనుసూయ ఉకేను కలిశారు. ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన 21 మంది ఎంపీలు మెమోరాండం సమర్పించారు. మణిపూర్‌లో శాంతి పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

# దేశంలో మూడేళ్లలో 13లక్షల మహిళలు మిస్సింగ్!



న్యూఢిల్లీ, జూలై 30 : దేశవ్యాప్తంగా మూడేళ్లలో 13లక్షలకు పైగా అమ్మాయిలు, మహిళలు అదృశ్యమైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అత్యధికంగా మధ్యప్రదేశ్లో ఈ కేసులు నమోదైనట్లు తెలిపింది. 2019 నుంచి 2021 వరకు మధ్యప్రదేశ్లో సుమారు 2లక్షల మంది ఆచూకీ లేకుండా పోగా.. పశ్చిమ బెంగాల్లోనూ దాదాపు అదే సంఖ్యలో అమ్మాయిలు, మహిళల మిస్సింగ్ కేసులు నమోదైనట్లు పేర్కొంది. దేశవ్యాప్తంగా అదృశ్యమైన వారిలో 10.61 లక్షల మంది 18ఏళ్లకుపైగా ఉన్నవారు ఉండగా. 2.51లక్షల మంది బాలికలు ఉన్నట్లు ఇటీవల పార్లమెంటుకు ఇచ్చిన నివేదికలో కేంద్ర హోంశాఖ తెలిపింది. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, మధ్యప్రదేశ్లో మూడేళ్ల కాలంలో 1.60లక్షల మహిళలు, 38వేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. పశ్చిమ బెంగాల్లోనూ 1.56లక్షల మంది మహిళలు, 36వేల మంది బాలికలు తప్పిపోయారు. మహారాష్ట్రలో 1.78లక్షల మంది మహిళలు, 13వేల మంది అమ్మాయిల ఆచూకీ లేకుండా పోయినట్లు ఎన్సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఒడిశాలో 70వేల మంది మహిళలు, 16వేల మంది బాలికలు అదృశ్యమైనట్లు తెలిపింది. కేంద్రపాలిత ప్రాంతాల విషయానికొస్తే.. దిల్లీలో అత్యధికంగా ఈ మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. ఇక్కడ 61వేల మంది స్త్రీలు, 22వేల మంది బాలికలు తప్పిపోయారు. జమ్మూ కశ్మీర్లో 8617 మంది మహిళలు, 1148 మంది బాలికలు అదృశ్యమైనట్లు ఎన్సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఇక రెండు తెలుగు రాష్ట్రాల్లో గత మూడేళ్లలో 72,767 మంది అదృశ్యం కాగా వీరిలో 56,773 మంది మహిళలు, 15,994 బాలికలు ఉన్నారు.

**చిన్నారుల అక్రమ రవాణా.. టాప్-3లో ఆంధ్రప్రదేశ్**

మహిళలపై లైంగిక నేరాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే ది క్రిమినల్ (సవరణ) చట్టం-2013ను తీసుకువచ్చామని తెలిపింది. ఈ చట్టం ప్రకారం, అత్యాచార కేసుల్లో దర్యాప్తును రెండు నెలల్లో తప్పనిసరిగా పూర్తిచేయడంతోపాటు ఛార్జిషీటు కూడా దాఖలు చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా మహిళలకు ఆపద సంభవించినప్పుడు తక్షణమే స్పందించేందుకు వీలుగా దేశవ్యాప్తంగా ఒకే నంబర్ (112)ను అందుబాటులోకి తెచ్చామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

ఇక స్మార్ట్ పోలీసింగ్ అండ్ సేఫ్టీ మేనేజిమెంట్లో భాగంగా 'సేఫ్ సిటీ ప్రాజెక్టు'ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. తొలి విడతలో అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, లఖ్నవూ, ముంబయి నగరాలకు వీటిని మంజూరు చేసినట్లు తెలిపింది. అసభ్య కంటెంటుకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా 'సైబర్‌క్రైం' రిపోర్టింగ్ పోర్టల్‌ను 2018 సెప్టెంబర్ 20న ప్రారంభించిన విషయం తెలిసిందే.

# నీతీశ్ మావాడే..

- కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూలై 30 : సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో రాజకీయ వేడి క్రమంగా రాజుకుంటోంది. అధికార భాజపాపై సంయుక్తంగా పోరాడేందుకు ప్రధాన విపక్షాలన్నీ కలిసి 'ఇండియా' కూటమి ఏర్పాటు చేసిన వేళ.. కేంద్రమంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధినేత రామ్దాస్ అథవాలే చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఇండియా కూటమిలో విపక్షాలను ఏకతాటిపైకి తీసురావడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్కుమార్ తమవాడేనని, ఏ సమయంలోనైనా ఆయన ఎన్డీయేలోకి వచ్చేస్తారని అథవాలే సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి పేరును 'ఇండియా'గా ఖరారు చేయడంపై నీతీశ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో అథవాలే వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బెంగళూరులో విపక్షాలు నిర్వహించిన రెండో సమావేశంలో కూటమి పేరును కాంగ్రెస్ సభ్యులు 'ఇ్యాఐఅ'గా ప్రతిపాదించారు. కానీ, అందులో ్యాఅ అక్షరాలు ఉండటంతో నీతీశ్ ఆ పేరును వ్యతిరేకించారు. అయితే, మెజార్టీ పార్టీలు ఆమోదించడంతో అదే పేరును ఖరారు చేశారు. ఈ పేరును రాహుల్గాంధీ, మమతాబెనర్జీ సూచించినట్లు తెలుస్తోంది. మరోవైపు కూటమిలో కాంగ్రెస్, తృణమూల్ పార్టీల జోక్యం ఎక్కువగా ఉందని నీతీశ్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అథవాలే వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. మరోవైపు త్వరలో ముంబయిలో నిర్వహించబోయే సమావేశానికి కూడా హాజరు కావొద్దని నీతీశ్ను తాను కోరినట్లు అథవాలే పేర్కొన్నారు. నితీశ్కుమార్ ఎన్డీయే కుటుంబంలో సభ్యుడని, ఆయన ఎప్పుడు సొంతగూటికి తిరిగి రావాలనుకుంటే ద్వారాలు తెరిచే ఉంటాయని అథవాలే పేర్కొన్నారు. ఎన్డీయే కూటమిలో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దీనిపై అటు జేడీయూగానీ, నీతీశ్గానీ ఇప్పటి వరకు స్పందించలేదు. మరోవైపు నీతీశ్కుమార్ హయాంలో బిహార్లో జరిగిన అభివృద్ధిని రామ్దాస్ అథవాలే కొనియాడారు. ముఖ్యంగా ఎన్డీయే కూటమిలో భాగస్వామిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. మెరుగైన రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్రం ముందు వరుసలో నిలిచిందన్నారు. బిహార్కు కేంద్రం నుంచి న్యాయమైన వాటా అందడం లేదంటూ జేడీయూ మంత్రి విజయ్కుమార్ చేసిన ఆరోపణలను అథవాలే తిప్పికొట్టారు. కేవలం రాజకీయ ఉద్దేశంతో అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

## ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం..

అహ్మదాబాద్ : గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరం షాహిబాగ్ ప్రాంతంలోని రాజస్థాన్ ఆస్పత్రిలో ఆదివారం తెల్లవారు జామున 4.30 గంటల ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పది అంతస్తులున్న ఈ ఆస్పత్రి బేస్‌మెంట్‌లో మంటలు ఎగసి పడి దట్టంగా పొగ కమ్ముకు రావడంతో 125 మంది రోగులను తక్షణం అక్కడి నుంచి తరలించారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ప్రాణనష్టం జరగలేదు. ఆస్పత్రి బేస్‌మెంట్‌లో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో అక్కడ నిల్వ ఉంచిన అనేక వస్తువుల నుంచి పొగలు, మంటలు వచ్చినట్టు పోలీస్లు చెప్పారు. రెండో బేస్‌మెంట్ నుంచి మొదట మంటలు రావడంతో తెల్లవారు జామున 4.30 గంటల ప్రాంతంలో ఆస్పత్రి నుంచి తమకు సమాచారం అందిందని, వెంటనే దాదాపు 24 అగ్నిమాపక శకటాలు అక్కడకు వెళ్లి మంటలను ఆర్పడానికి ఎనిమిది గంటలు పట్టిందని డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్ జయేష్ ఖాడియా తెలియజేశారు. పొగ కమ్ముకోవడంతో అగ్నిమాపక సిబ్బంది గదుల్లోకి వెళ్లడం కష్టమైందని షాహిబాగ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎండి చంపావత్ చెప్పారు. ఈ 125 మంది రోగులను ముందు జాగ్రత్త చర్యగా వివిధ ఆస్పత్రులకు తరలించారని తెలిపారు.

## మోదీ.. పేదలకు 'మెస్సయ్య'లా మారారు

- హోంమంత్రి అమిత్ షా



ఇండోర్, జూలై 30 : కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం మధ్యప్రదేశ్లో పర్యటించారు. ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ పార్టీ శ్రేణుల్ని ఎన్నికలకు సమాయత్తం చేసేలా బూత్ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో పాకిస్థాన్ నుంచి ముష్కరులు మన దేశంలోకి ప్రవేశించి పేలుళ్లు జరిపేవారని.. ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశం సురక్షితంగా ఉందని వ్యాఖ్యానించారు. గత 70 ఏళ్లలో పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. కానీ, ఎన్డీయే సర్కార్ వచ్చాక పేదలకు సంక్షేమ కార్యక్రమాలతో ప్రధాని మోదీ పేదలకు 'మెస్సయ్య'గా మారారన్నారు. గతంలో శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రారంభించిన 51కి పైగా పథకాలను కాంగ్రెస్ సారథ్యంలోని కమల్నాథ్ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. 2014, 2019 ఎన్నికల్లో భాజపాపై ఓట్ల వర్షం కురిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

**పరశురాముడిని దర్శించుకున్న అమిత్ షా**

అంతకముందు, ఇండోర్ విమానాశ్రయానికి చేరుకున్న అమిత్ షాకు సీఎం శివరాజ్ సింగ్తో పాటు ఇతర భాజపా నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పరశురాముని జన్మస్థలంగా పేర్కొనే జనపవ్ కుటిని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం బూత్కార్యకర్తలతో నిర్వహించిన 'విజయ్ సంకల్ప్ సమ్మేళన్' పాల్గొన్నారు. జన్పవ్ కుటి ఇండోర్ నగరానికి 50కి.మీల దూరంలో ఉంటుంది. అమిత్ షా వెంట సీఎం శివరాజ్సింగ్ చౌహాన్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఉషా ఠాకూర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు వి.డి. శర్మ తదితరులు ఉన్నారు.

## నేటి ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- ముంపు ప్రాంతాలపై సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 30 (మనం ప్రతినిధి) : సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో జరుగనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అల తెలిపారు. ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదునుఅందచేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి అనంతరం వరదముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ, అంటువ్యాధులు ప్రభలకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలు, మంచినీరు సరఫరా తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని, అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ నివేదికలతో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

## వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం

- ఎంపీపీ రేగా కాళికా
- వరద ప్రాంతాలను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు
- నిత్యవసర సరుకులు దుప్పట్లు, బట్టలు, పంపిణీ



కరకగూడెం, జూలై 30 (మనం న్యూస్): ముంపు ప్రాంతాలను ఎంపీపీ రేగా కాళిక, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆదివారం పరిశీలించారు. మండల పరిధిలోని మోతే ,నర్సంపేట కాలనీ, వెంకటరావుపేట, తాటి గూడెం, తదితర గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లునీట మునిగిన ఇండ్లు, మేట పోసినా మిర్చి నారుమడి, పంట పొలాలను పరిశీలించారు. అనంతరం వరద బాధితులకు దుప్పట్లు, నిత్యవసర వస్తువులు, బియ్యం, బట్టలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల మండలం అతలాకుతలంఅయిందని రోడ్లు, పంట పొలాలు, మిర్చి నార్లు దెబ్బతిన్నాయని వారు తెలిపారు. భారీ వర్షాలు రైతులకు భార్య నష్టాన్ని తెచ్చిపెట్టాయని పంట పొలాలను పరిశీలించి నివేదిక పంపుతామని రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మార్కెటింగ్ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సోంద్ పాషా, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, ఉపాధ్యక్షుడు జాడి రామనాథం, సర్పంచులు పోలే బోయిన నరసింహారావు, కొమరం విశ్వనాథం, పాయం నరసింహారావు, సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ,ఉపసర్పంచ్ జాడి నాగరాజు, యూత్ అధ్యక్షులు గుడ్ల రంజిత్, సొసైటీ డైరెక్టర్ రావుల కనకయ్య, ఎలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, యాకోబ్ ఖాన్, పజిల్, ఎగ్గడి శ్రీనివాస్, దిలీప్, నరేష్, ప్రశాంత్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సిట్టిమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మరణం అత్యంత బాధాకరం : ఎమ్మెల్యే కందాళ



కూసుమంచి, జూలై 30 (మనం న్యూస్): కూసుమంచి మండలం పాలేరు నవోదయ విద్యాలయంలో శనివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాకు గురై మరణించిన కోక్యా తండా గ్రామానికి చెందినహాలవత్ దుర్గా నాగేందర్ పార్థివదేహానికి పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. వారి కుటుంబాన్నికి అండగా ఉండాలనే ఉద్దేశముతో దహన సంస్కరణల నిమిత్తం 20,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆశిఫ్ పాషా, రామ సహాయం బాలకృష్ణారెడ్డి, మళ్ళీ డి వెంకటేశ్వర్లు, ఎంపీపీ బానోత్ శ్రీనివాసరావు, కొక్కిరేణి వీరస్వామి, తంగేళ్ల బుచ్చిబాబు, కుక్కిరేణి సీతారాములు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అందరూ పాల్గొన్నారు.

## పాలేరు నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ వేటు

కూసుమంచి, జూలై 30 (మనం న్యూస్) : ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యుద్ఘాతంతో విద్యార్థి మృతి చెందిన నేపథ్యంలో ప్రిన్సిపాల్ చంద్రబాబును సస్పెండ్ చేశారు. ఈ మేరకు నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యాలయ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నట్లుగా కలెక్టర్ నివేదిక మేరకు చర్యలు తీసుకున్నారు.

# వైభవంగా పురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం

- నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం ప్రదానం
- కథల, కవితల సంకలనం ఆవిష్కరణ





ఖమ్మం, జూలై 30 (మనం న్యూస్) : పురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో వైభవంగా జరిగింది. పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పురిమళ్ల సునంద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారాన్ని ఖమ్మానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు ప్రదానం చేశారు. పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేశారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల, పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు పురస్కారాలు అందచేశారు. కథల పోటీల్లో ప్రథమ బహుమతిని శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు), ద్వితీయ బహుమతిని మరీదు వేణు (ఖమ్మం), తృతీయ బహుమతిని ఎనుగంటి వేణుగోపాల్(జగిత్యాల), కన్సోలేషన్ బహుమతులను శైలజామిత్ర(హైదరాబాద్), సింహప్రసాద్ (హైదరాబాద్), ఎల్.విజయదుర్గ(నెల్లూరు)ఆర్‌సి కృష్ణస్వామి రాజు (తిరుపతి) గెలుచుకున్నారు. వీరిలో మరీదు వేణు, ఎనుగంటి వేణుగోపాల్, ఆర్‌సి కృష్ణస్వామి రాజు సభకు హాజరై బహుమతిని అందుకున్నారు. కవితల పోటీల్లో ప్రథమ బహుమతిని కటుకోజ్వల రమేష్(ఖమ్మం), ద్వితీయ బహుమతిని సిహెచ్ వరహ కృష్ణ(కాకినాడ), తాళ్లపల్లి యాకమ్మ (మహబూబాబాద్), ప్రోత్సాహక బహుమతులను అనుసూరి వెంకటేశ్వరరావు(హైదరాబాద్), చొక్కర తాతారావు(వైజాగ్), పి.గాయత్రి (ప్రకాశం) గెలుచుకున్నారు. వీరు సభకు హాజరై బహుమతులను అందుకున్నారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖ విద్యావేత్త, సాహితీవేత్త ముద్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ పురిమళ్ల ఫౌండేషన్ చేస్తున్న సాహిత్య సేవలను కొనియాడారు. ఐదో వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ శుభాకాంక్షలు తెలిపారు. తినే తిండిపైనా ఆంక్షలు పెట్టే సమాజం నేడు కనిపిస్తోందని, అలాంటి వాటిని జనంలోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత కవులపైనే ఉందన్నారు. అలాంటి కవులను ప్రోత్సహిస్తున్న పురిమళ్ల సునందను అభినందించారు. అనంతరం కథల, కవితల పుస్తకాన్ని ప్రముఖ కవి, వాగ్గేయకారుడు కన్నెగంటి వెంకటయ్య సమీక్షించారు. కథల, కవితల సారాంశాన్ని విశదీకరిస్తూ వాటి ఔన్నత్యాన్ని సభికులకు వివరించారు. ఇంకా ఈ సభలో మహిళా భారతి అధ్యక్షురాలు, ప్రముఖ రచయిత్రి దాసోజు పద్మావతి మాట్లాడుతూ మన మూలాలను మరిచిపోవద్దని, తెలుగు భాష గొప్పతనాన్ని పదిమందికి చాటి చెప్పాలన్నారు. ప్రముఖ కవి డాక్టర్ పోతగాని సత్యనారాయణ, ప్రముఖ విమర్శకులు వంశీకృష్ణ మాట్లాడారు. అక్షరాలతోవ సాహిత్య సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ సభా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు హెచ్‌వీఎల్ ప్రసాద్ బాబు, సయ్యద్ షఫీ, ఇబ్రహీం నిర్గుణ్, లెనిన్ శ్రీనివాస్, పగడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ రచయిత్రులు తాళ్లూరి లక్ష్మి, తాళ్లూరి రాధ, ఫణిమా .దవి, తోట సుభాషిణి, ప్రముఖ కమెడియన్ మొగిలి, ప్రముఖ గాయకులు శ్రీనివాసరెడ్డి, పాగి వెంకన్న, మోదుగు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- 500 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక
- కాంగ్రెస్ కార్యకర్తల భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



భద్రాద్రి కొత్తగూడెం, జూలై 30 (మనం ప్రతినిధి) : కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం ధన్‌బాద్‌లో జిల్లా కాంగ్రెస్ నాయకులు స్వర్ణ జేమ్స్ సునీల్ కుమార్ అధ్వర్యంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో 500 వందల కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరికల సందర్భంగా ముందుగా రుద్రంపూర్ ఐటీఐ దగ్గర నుండి రుద్రంపుర్, గౌతంపుర్, దన్ బాద్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో ఎడవల్లి కృష్ణను ఊరేగించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కృష్ణ పార్టీలో చేరే వారికి కాంగ్రెస్ కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, సునీల్ కుమార్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరడం చాలా సంతోషంగా ఉందని, ఎవరికైనా ఎలాంటి సమస్య వచ్చినా, ఎవరైనావేరే పార్టీ వారితో ఒత్తుడులు వచ్చినా కాంగ్రెస్ పార్టీ, తాను ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. ఇది స్వతంత్ర్య భారతదేశం, ప్రతి పౌరుడు తనకు నచ్చిన పార్టీలో ఉండొచ్చు, రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే, కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం జరుగుతుందని, ఇప్పుడు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న బిఅర్‌యస్ పార్టీ ప్రజలను ఎన్ని రకాలుగా ఇబ్బంది పెడుతుందో, అందరూ కళ్ళతో చూస్తున్నారని, కేవలం కేసీఆర్ చెప్పిన హామీలు మటలకు మాత్రమే పరిమితం అయినాయి తప్ప, ఏ ఒక్కటి నెరవేర్చలేదని, బిఆర్‌ఎస్ నాయకులు ప్రజల వద్దకు ఏ ముఖం పెట్టుకొని ఓటు అడగడానికి వస్తారని? ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులకు మూడు ఎకరాల భూమి, రైతులు పండించిన ప్రతి గింజను, ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్లు, భూమి ఉన్న వారికి ఆయిదు లక్షల రూపాయలు కాంగ్రెస్‌ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, 500 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని, బిఅర్‌యస్ ప్రభుత్వంలో కెసిఆర్ కుటుంబం తప్ప మరెవరూ బాగుపడలేదని, బిఆర్‌ఎస్‌కు తెలంగాణలో నూకలు చెల్లిపోయాయని, కేసీఆర్ ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన రాష్టంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరడం పార్టీకి మరింత బలం చేకూరిందని, బిసి కోటాలో ఎడవల్లికి కాంగ్రెస్ టికెట్ రావాలని ఆశిస్తున్నట్లు ఊకంటి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అళ్ళ మురళి, యస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కల్లేపల్లి రాజు, కల్లెపల్లి రాజు, జిల్లా అధ్యక్షులు జలీల్,చుంచుపల్లి మండల బీసీ సెల్ అద్యక్షులు సిరంగి శ్రీను,చుంచుపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్,కొత్తగూడెం పట్టణ మైనార్టీ జనరల్ సెక్రెటరీ మతిన్, ఐఎన్ టియుసి జనరల్ సెక్రెటరీ కాలం నాగభూషణం, పట్టణ మైనార్టీ అధ్యక్షురాలు జెరిన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, కొలిపాక సత్యనారాయణ, బొజ్జ వెంకటస్వామి, రమేష్, ఎల్డిఎం అశ్వారావుపేట కో ఆర్డినేటర్ బద్ధి కిషోర్, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి, పట్టణ మహిళ అధ్యక్షురాలు వాలి, చుంచుపల్లి మండల బీసీ సెల్ నాయకురాలు రాజ్య లక్ష్మి , మండల పాల్వంచ నాయకులు కట్ట సోమయ్య, పాంచాల నాగభూషణం, గడ్డిగుట్ట నరేష్, పక్రొదిన్, రాజు, రఘునాథ్, రాజేష్, సురి, ఒదయ్య, శంకర్, డేవిడ్, నందన్, పాల్, గౌస్, ఇస్మాయిల్, నారాయణ, నరేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు: సారయ్య, మంద శ్రీరాములు, రాజేష్, నాగలక్ష్మి, రవి, సౌజన్య, తార, మూత్తమ్మ, హరి లక్ష్మి, మరియమ్మ, పాల్, విజయ్, బాబు రావు,నుక రాజు, ప్రసాద్, బయమ్మ, నరేష్, బండ కుమారి, భాస్కర్, రవి తదితరులు చేరారు.

## దాతృత్వాన్నిచాటుతున్న జాడి రామనాథం

- వరద బాధిత కుటుంబాలకు, దుప్పట్లు, నిత్యావసర సరుకులు, బట్టలు అందజేత



కరకగూడెం, జూలై 30 (మనం న్యూస్): కరకగూడెం మండల పరిధిలోని నర్సంపేట కాలనీ ఇప్ప చెట్టు గుంపు, మోతే వెంకట్రావుపేట గ్రామాలలో భారీ వర్షాలకు సర్వంకోల్పోయిన వరద బాధితులకు ఆదర్శ సేవ చైర్మన్ జాడి రామనాథం, శ్రీదేవి దంపతులు దుప్పట్లు నిత్యవసర సరుకులు బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండల వ్యాప్తంగా బాధితులకు దుప్పట్లు నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేశామని అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు దాతలు ముందుకు వచ్చి వారికి చేతనైనంత సహాయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడి నాగరాజు, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దమనిషి దుర్గ ముసలయ్య, జాడి సోమయ్య, లక్ష్మీనారాయణ, రాజు, సురేందర్, అలివేలు, అబ్బయ్య, సత్యం సమ్మక్క దినేష్ వంశీ, శరత్, బాబు, స్వాతి, గౌరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు బాధితులకు భోజన ఏర్పాట్లు

- రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రసేవ



బూర్గంపహాడ్, జూలై 30 (మనంన్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో సారపాకలో గోదావరి ముంపు బాధితులకు సుమారు 650 మందికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. గోదావరి ముంపుకు గురైనఅందరినీ బీపీఎల్ స్కూల్లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న రోటరీ క్లబ్ ఇన్ భద్ర వారు అక్కడ ఉన్న అందరికి రుచికరమైనటువంటి భోజనాలను మంచినీటిని ఏర్పాటు చేశారు. వారే స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జే.కే దాసు, శ్యామ్ కిరణ్, డివిఎం నాయుడు, చంగల్ రావు ప్రశాంత్ శివరామకృష్ణ పి శ్రీను సతీష్ చంద్ర, నాగమల్లేశ్వరరావు, మనీష్ శర్మ, రోటరీ క్లబ్ సభ్యులు నీలి మురళి, యల్లా కృష్ణ పి అరుణ తేజ శశిధర్ చిరంజీవి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలను సందర్శించిన మాజీ ఎంపీ విహెచ్

భద్రాచలం, జూలై 30 ( మనం న్యూస్) : గిరిజన అభ్యుదయ భవనంలో ఏర్పాటుచేసిన గోదావరి ముంపు వాసుల పునరావాస కేంద్రాన్ని సందర్శించిన భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య, మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి హనుమంత్ రావు, ఐఎన్‌టియుసి సెక్రెటరీ కొత్త సీతారాములు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం పట్టణం ప్రతి వర్షాకాలంలో ముంపు బారిన పడకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించి, భద్రాచలం పట్టణం ముంపు బారి నిండు కాపాడే ప్రయత్నం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదని, రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని,వచ్చిన వెంటనే భద్రాచల పట్టణానికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని, అదేవిధంగా ముంపు ప్రాంత వాసులు అందరికీ కూడా స్థలాలను కేటాయించి ఇల్లు నిర్మాణానికై చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, అడబాల వెంకటేశ్వర్లు, బలుసు సతీష్, సరెళ్ల వెంకటేష్, దేవకీ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్, పోలీస్ యంత్రాంగం సేవలు భేష్



బూర్గంపహాడ్, జూలై 30 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాలు రెడ్డిపాలెం సారపాక బూర్గంపహాడ్ మండల కేంద్రం ఎప్పుడు గోదావరి వచ్చిన గోదావరి ముంపునకు గురవుతున్నారు. ఆ సమయంలో ప్రజలు భయాందోళన గురవుతుంటారు. వరద బాధితులకు మేమున్నామని నిత్యం కంటికి రెప్పలా కాపాడుకుంటూ పోలీసు, రెవెన్యూ సిబ్బంది ప్రజలకు సేవలు అందిస్తున్నారు. బూర్గంపహాడ్ మండలంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది నిరంతరం ప్రజలకు సేవలో నిమగ్నమై కంటిమీద కునుకు లేకుండా నిద్రాహారాలు మాని ప్రజలకు సేవ చేస్తున్నారు. పోలీస్ వ్యవస్థ లేకుంటే ఈ వరదల సమయంలో ప్రాణనష్టంతోపాటు ఆస్తి నష్టం కూడా జరిగేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

### నిత్యం వరద బాధితుల మధ్య తిరుగుతున్న బూర్గంపహాడ్ తహసీల్దార్

బూర్గంపహాడ్ మండల పరిధిలో వరద బాధితులను నిత్యం పరామర్శిస్తూ వారికి కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేస్తూ నిత్యం ప్రజల్లో రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు ఉంటున్నారు. గోదావరి వరదల సమయంలో నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తూ తన సిబ్బందితో కలిసి ప్రజలకు కావలసిన వాహనాలు ఏర్పాటు చేస్తూ గ్రామంలో ఉన్న కొంతమంది ప్రజల సహకారం తీసుకుని వరద బాధితులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా తనదైన శైలిలో ప్రజలకు అండగా తహశీల్దార్ భగవాన్ రెడ్డి నిలిచారు. మండల పరిధిలోని ప్రజలంతా పోలీస్ యంత్రాంగం, తహసీల్దార్ సేవలు ఎన్నటికీ మరువలేనివని ప్రశంసలు కురిపించారు.

# గుడిసెల్లో వెలుగులు నింపిన ఎస్ఐ రామారావు

- సోలార్ దీపాలు అందజేత




కారేపల్లి, జూలై 30 (మనం న్యూస్): కఠినమైన ఖాకి చొక్కా వేసుకున్నా ఆ ఖాకి చొక్కా వెనుక కష్టాలు చూస్తే కరిగిపోయే మనసు కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావుకే సొంతం. ఏళ్ళ తరబడి చీకట్లో మగ్గుతున్న తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన ఎస్సై రామారావు గురించి అక్కడ ఆదివాసి ప్రజలు మాట్లాడుకుంటున్న వైనం. మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామానికి సమీపంలో ఉన్న ఊటవాకు గ్రామంలో ఆదివాసి ప్రజలు ఏళ్ల తరబడి చీకట్లోనే మగ్గుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని ఇటీవల కాలంలో కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు సింగరేణి సంస్థతో మాట్లాడి మూడు సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సమయంలోనే వారి గుడిసెల్లో చీకట్లో తొలగించాలని నిశ్చయించుకున్నారు. ఆదివారం గివ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో 26 కుటుంబాలకు సోలార్ దీపాలను అందజేసి వారి గుడిసెల్లో వెలుగులు నింపారు. ఊటవాగు ఆదివాసి ప్రజల దయనీయ పరిస్థితిని గివ్ స్వచ్ఛంద సంస్థకు ఎస్సై వివరించడంతో స్పందించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాపల్లి సత్య స్పందించి సుమారు 50 వేల రూపాయల ఖర్చుతో 26 సోలార్ దీపాలను కొనుగోలు చేసి ఎస్సై రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆదివాసి సమస్యపై స్పందించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం, పాఠశాల ఏర్పాటు కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ గూడెంలో వెలుగులు నింపిన ఎస్సై రామారావుకు ఆదివాసీ గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో గివ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పి వి అరుణ్, రంగు శివ, పరశురామ్, గూడెం పెద్ద కుంజం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు .

# భాకరాపేట బస్టాండ్‌లో మురుగుకు మరగాల్సిందే..!

- స్వచ్ఛభారత్ తిప్పలు ప్రయాణికులకు ఇంతింత కాదయ్యా





చిన్నగొట్టిగల్లు, జూలై 30, మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట బస్టాండ్ ఆవరణంలో ఉన్న మరుగుదొడ్లు సక్రమంగా పనిచేయకపోవడంతో, మలమూత్ర విసర్జనలకు వెళ్లాల్సిన ప్రయాణికులు, తీవ్రంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. తిరుపతి మదనపల్లికి వెళ్లాల్సిన జాతీయ రహదారి మార్గ ప్రయాణికులు, భాకరాపేట మీదుగా ప్రయాణించాల్సి ఉంది. మరోవైపు తిరుపతికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న తలకోన పుణ్యక్షేత్రానికి వెళ్లాల్సిన భక్తులకు ప్రయాణికులకు భాకరాపేట ప్రధానమైన కూడలిగా నిర్మితమై ఉంది. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే భాకరాపేట బస్టాండ్ పేరుకు మాత్రమే బస్టాండ్‌గా ఉంటుంది కానీ ఊరి దిబ్బంతా బస్టాండ్ ఆవరణంలోనే ఉంటుంది. మురుగునీటి కాలువల నిల్వ, హోటల్స్ గుండా వెళ్లే వ్యర్థపదార్థాలు, చెత్త చెదార నిల్వలు భాకరాపేట బస్టాండ్‌కు నిలయంగా ఉంటుంది. ఆ మురికి నీటి కాలువలలో పందులు సేద తీరుతు ఒడడంతో ప్రజలు రోగాల అంచున నిలబడి ఉండేటట్లుగా ఉంటుం ది.ఈగలు దోమలు తమ పిల్లా జల్లలతో ఏం చెక్క చక్కర్ల కొడుతూ తమ ఉనికిని చాటుకునే సామ్రాజ్య విస్తరణ, భాకరాపేట బస్టాండ్ లోనే సాధ్యమవుతుందన్న రీతిలో తమ పాలన కొనసాగి స్తున్నాయి. స్వచ్ఛ భారత్ లో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేయించే అధికారులు భాకరాపేట బస్టాండ్ వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం మురుగుకు పోవాల్సిన ప్రయాణికులు తమకు వస్తున్న మురుగుతోనే మురిగిపోవాల్సి వస్తుందని పలువురు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రతి గురువారం భాకరాపేట సంత కు వచ్చే పల్లె ప్రజలకు మహిళలకు అవసరమయ్యే మరుగుదొడ్లు పనిచేయకుండా మూలన పడడంతో, చిచ్చుకు పోవాలంటేనే వారి బాధలు చెప్పడానికే వర్ణనాతీతం. ఇప్పటికైనా సంబంధింత అధికారులు స్పందించి మరుగుదొడ్లను నిర్మించి స్వచ్ఛభారత్ లక్ష్యాన్ని చేరుకునేలా చర్యలను చేపట్టాలని కోరడం గమనార్హం.

## వైసీపీ పాలనలో అట్టడుగు వర్గాలకు అన్యాయం

- రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామీ



రామకుప్పం, జూలై 30, మనం న్యూస్ : రామకుప్పంలో ఆదివారం రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షాడు మునస్వామీ ఆధ్వర్యంకో తెలుగుదేశం పార్టీ ఎస్సీల సమీక్షా సమావేశం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షడు మునస్వామీ మాసట్లాడతూ వైసీపీ పాలనలో అట్టడువర్గాలకు అడుగడుగునా అన్యాయం జరిగిందని వై. సి. పి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. టీడీపీ పాలనలో సీఎంగా చంద్రబాబునాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ల ద్వారా విరివిగా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు వృత్తి పనిముట్లు, బిందు సేద్యం పరికరాలు అందించి ఆదుకున్నారన్నారు. అదేవిధంగా వారికి ప్రత్యేక కాలనీలు నిర్మించి , ఎల్ ఈ డీ వీధి బల్బులు, సీసీ రోడ్లు, రక్షిత మంచినీటి పథక నిర్మాణాలు చేపట్టారన్నారు. టీడీపీ పాలనలో ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా ఎస్సీలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ తో బాటు అన్ని కార్పొరషన్లు అలంకార ప్రాయంగా మారాయన్నారు. వాటి నిధులను పక్క దోవ పట్టించి ఎస్సీలకు మోసం చేస్తున్నారన్నారు. ఈ విషయాలన్నీ నేతలు, కార్యకర్తలు ప్రతి ఎస్సీ కుటుంబాలను నేరుగా కలిసి గత టి. డి. పి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికార్యక్రమాలను వివరించి , రానున్న ఎన్నికల్లో అందరూ టిడిపికి మద్దతు నియోజక వర్గంలో చంద్రబాబునాయుడు కి లక్ష్య ఓట్లు మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి జయశంకర్ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కామరాజునాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నియోజకవర్గ నాయకులు శంకర్ చలం, హనుమంతు,మజీ సర్పంచ్ లు రామకృష్ణప్ప, కృష్ణప్ప, శ్రీనివాసులు, వెంకటరమణ, నారాయణస్వామీ, అప్పి, బాలకృష్ణ, శంకర్, పెద్దురు బాబు, గిరి,బాబు తదితరులు పాల్గొన్నారు

## రాజకీయంగా ముదిరాజులు అభివృద్ధి చెందాలి



శ్రీకాళహస్తి, జూలై 30, మనం న్యూస్ : ముదిరాజులు రాజకీయంగా అభివృద్ధి సాధించాలని ముదిరాజు సంఘీ నేతలు కోరారు. శ్రీకాళహస్తి పట్టణం మహేష్ కళ్యాణ మండపంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నేతలు మాటాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముదిరాజు కులస్తులు 20 వేల మంది ఉన్నారు వారికి రావలసిన పదవులు దక్కడం లేదని అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రత్యక్ష పదవులు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. ముదిరాజ్ కులస్తులు శ్రీకాళహస్తి నియోజకవర్గంలొ ఐక్యమత్యమే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా ఉండాలని ముదిరాజ్ కులస్తులకు ఏ సమస్య వచ్చినా అందరూ వారికి భరోసాగా ఇవ్వాలని కోరారు. తొందరలో గ్రామ కమిటీలు. మండల కమిటీలు. వివిధ అనుబంధాలు కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కమిటీలు ద్వారా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు. ముదిరాజ్ వివాహ వేదిక. ముదిరాజ్ ప్రతిభావంతమైన విద్యార్థులకు ప్రోత్సాహకాలు. విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాలు. నిరుపేద కుటుంబాలకు తమ వంతు సాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య. పి బత్తినయ్య. వెంకటరమణయ్య. పూల ఆనంద్. చిట్టేటి చిన్నా. కోటేశ్వరరావు. గోవిందస్వామి. వెంకట కృష్ణయ్య. ఆకుల గురుమూర్తి. అయ్యప్ప. ఆర్ సుబ్రహ్మణ్యం. వెంకటేశ్వర్లు. సుధాకర్. ఈశ్వర్. రాజా. కృష్ణ. భాస్కర్. సతీష్. వేణు. నరేంద్ర. శివ. సురేంద్ర. దేశయ్య. అంకయ్య. తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తున్న జగన్

- టిడిపి గాండ్ల, తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు



శ్రీకాళహస్తి, జూలై 30, మనం న్యూస్ : వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జగన్మోహన్ రెడ్డి బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా అవహేళన చేస్తూ బీసీలను అణగదొక్కాలని ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ గాండ్ల, తెలికుల బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మరియు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ సోషల్ మీడియా ఇంచార్జ్ కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా విమర్శించారు 15 సంవత్సరాల పసిబిడ్డపై వైసిపి గుండాలు దాడి చేసి నోట్లో పేపర్ పెట్టి కాళ్లు చేతులు కట్టేసి పెట్రోల్ పోసి తగలబెట్టేసారని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా 9 ఏళ్ల అతి చిన్నారి బాలికపై అత్యాచారం చేసి కేసు కట్టనీయకుండా కుటుంబాన్ని బెదిరిస్తున్నారని మరో బీసీ వ్యక్తిని పీక కోసి చంపేశారని మరొకరిని అత్యంత పాశవికంగా హత్య చేశారన్నారు ఇలా అధికార పార్టీ నేతల చేతుల్లో బీసీ నేతల కుటుంబాలు హత్యకు గురై రోడ్డున పడి ఆవేదనతో ఉంటే మా రాష్ట్ర కార్యదర్శి అయినటువంటి నారా లోకేష్ ఒంగోలు పట్టణంలో యువగళం పాదయాత్ర వేదికగా ఆ యొక్క బీసీ కుటుంబాలకు భరోసా ఇస్తే పెయిడ్ ఆర్టిస్టులని అవహేళన చేయడానికి బీసీ వ్యక్తిగా ఉండి మోపిదేవి వెంకటరమణ సిగ్గుపడాలి అన్నారు. ఎప్పుడైనా సరే తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నంటే ఉంటారని తెలిపారు.

## చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ కుల క్షత్రియ చైతన్య యాత్ర

- భారీ ర్యాలీ బంగారుపాలెం నుండి పలమనేరుకు






బంగారుపాలెం, జూలై 30, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ బంగారుపాలెం మండలంలో వన్నియ .అగ్ని. కుల క్షత్రియ చైతన్య సదస్సును ఆదివారం 12:30 గంటల ప్రాంతంలోబంగారుపాలెం మండలంలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా వన్నియ కుల క్షత్రియ వారి అధ్యక్షులు. హేమగిరి. ఉప అధ్యక్షులు శంకర్. సెక్రటరీ సురేష్. జైన్ సెక్రెటరీ కుమార్ గౌడ్. పలువురు వారిఆధ్వర్యంలో భారీ గా బాన సంచల పేలుస్తూ వారి రాష్ట్రఅధ్యక్షులు. డాక్టర్ రాజన్నకు ఘనముగా సాలవల కప్పి గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్యకుల క్షత్రియ సంఘం సభ్యులందరూ పలమనేరులో జరుగు సంగం కులస్తులు భారీగా తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వన్నియ. అగ్ని. కుల క్షత్రియ సంఘం నాయకులకు ప్రభుత్వం పై తగు సహాయనిధిగా పది లక్షల రూపాయలు పలమనేరు జరుగు మహాసభలో వన్నియ కుల క్షత్రియ సంఘమునకు ఇచ్చుచున్నారు. పైగా మన కుల అభివృద్ధికి గాను వన్ వన్నియ కులస్తులకు పెద్దలు అందరూ కలసి ఈ చైతన్య సదస్సు నందు మన కులస్తులు అభివృద్ధికి గాను తీర్మానం లు. జిల్లాలో కుల గణ చేయుటకు. పిల్లల అభివృద్ధికి తోడ్పడుట. రాజకీయ ఎదుగుదలకు సహరించుట. నియోజకవర్గం నందు వృధఆశ్రమలకు ఏర్పాటు చేయుట. కృషి చేయుట కులస్తులు సూచనలపై తీర్మానం చేయడంపై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశానికి పలమనేరు ఎస్ వి ఎస్ కళ్యాణ మండపం మదనపల్లి రోడ్డులో జరునని తెలిపారు. ఈ అధ్యక్షులు సి ఆర్ రాజన్నకు బంగారుపాళ్యం నుండి పలమనేరు వరకు భారీగా స్వాగతం పనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మోహన్ గౌడ్. జైపాల్ గౌడ్. రవీంద్ర గౌడ్. త్రిమూర్తి. లోకనాథం. బాబు. జెసిబి జగ్గ. కనకాద్రి. బాలసుబ్రమణ్యం. సుబ్రహ్మణ్యం. పలువురు వన్నియ. కులస్తులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల విశ్వాసాల నుండి పుట్టింది తెలుగుదేశం పార్టీ

- బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లకు పూర్తిగా మోసం చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి..
- రాష్ట్ర భవిష్యత్ కు చంద్రబాబు గ్యారంటీ నియోజకవర్గ పరిశీలకులు
- గాజుల ఖాదర్‌భాషా





కుప్పం, జూలై 30, మనం న్యూస్: రాష్ట్ర అభివృద్ధి పేదరిక నిర్మూలన సంక్షేమ కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీకే సాధ్యమని కుప్పం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు.ఆదివారం నాడు మల్లనూరు మరియు వెండుగాం పల్లి పంచాయతీల నందు కుప్పం మండల రూరల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అధ్యక్షతన క్లస్టర్ మరియు బూత్ యూనిట్ ఇన్చార్జిలా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ..వైసీపీ నాయకులకు భయం పట్టుకున్నదని వారు రాష్ట్రం వదిలిపోయే పరిస్థితి తొందరలో ఉన్నదని తీవ్రంగా దుయ్యబట్టారు రాష్ట్రానికి చంద్రబాబు గ్యారెంటీ జగన్మోహన్ రెడ్డి గారికి వారి కుటుంబ సభ్యులే నమ్మడం లేదని మరి అటువంటి ముఖ్యమంత్రి నీ రాష్ట్ర ప్రజలు కూడా నమ్మే పరిస్థితిలో లేదన్నారురాష్ట్రంలో అభివృద్ధి అడ్రస్ లేదని సంక్షేమ కార్యక్రమాలు అన్ని రద్దుచేసి పేద ప్రజలను పాతాళానికి తొక్కేశారని గాజుల ఖాదర్ బాషాచెప్పారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గద్దెనెక్కుతారని చెప్పారు ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఎక్కడికి వెళ్ళినా బ్రహ్మ రథం పడుతున్నారని తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ ఎన్నికల మేనిఫెస్టో చూసి వైసిపి ప్రభుత్వానికి భయం పుట్టుకొచ్చిందని ఎద్దేవ చేశారు రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు తప్ప వాటిని కూడా సంవత్సరం కత్తిరిస్తూ బటన్ నొక్కడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో రోడ్లు డ్రైనేజీలు చెక్ డ్యాములు చెరువులు ప్రాజెక్టులపై దృష్టి పెట్టకుండా బటను నొక్కుతూ ప్రజలకు మేము ఎన్నికల మేనిఫెస్టో 98 శాతం పూర్తి చేశామని నాయకులు చెప్పుకుంటూ పోతున్నారని గాజుల ఖాదర్ బాషా అన్నారు ధరల పెరుగుదల విద్యుత్ చార్జీలు బస్సు చార్జీలు పెంపు ఇంటి పన్ను నీటి పన్ను చెత్త పన్ను రిజిస్ట్రేషన్‌ల పెంపు తదితర అంశాలు తో ప్రజలు చాలా బాధపడుతున్నారని చెప్పారు రాష్ట్రంలో బీసీలు 32 మందిని హతమార్చారని 720 మందిపై అక్రమ కేసులు బనాయించారని 2200 మందిపై దాడులు చేశారని చెప్పారు బీసీ లందరూ ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో కుప్పం రూరల్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జీలు రామచంద్ర మరియు యూనిట్ ఇన్చార్జీలు బూత్ ఇంచార్జీలు, బూత్ లెవెల్ ఏజెంట్లుతదితరులు పాల్గొన్నారు

## కురుబ సంఘం మేధావి ఫోరం సమావేశం

- కనకదాసు విగ్రహ ఏర్పాట్లు



తిరుపతి, జూలై 30, మనం న్యూస్ : కురవకుల మేధావి సంఘం ఫోరం సమావేశం లో భక్త కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటుకై మేధావి వారం సమావేశాన్నికురుబ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ జబ్బల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక యూత్ హాస్టల్ నందు ఆదివారం కురుబ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ జబ్బల శ్రీనివాసులు పాల్గొని కురుబ సంఘం మేధావి ఫోరమ్ నాయకులతో,స్థానిక, డిస్ట్రిక్ట్ నాయకులతో సమావేశం ఈ సమావేశ ముఖ్యాంశాలు ఏమనగా ,నూతనంగా ఏర్పడిన కార్యవర్గం నాలుగు అంశాలపై ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేస్తుంది .1 టీటీడీ వారి తరపున కనకదాస విగ్రహాన్ని అలిపిరి ప్రాంతాల్లో ప్రతిష్ఠింపజేయుటకు ప్రయత్నం .2 కనకదాసు భవనం కోసం తిరుపతిలో మూడు ఎకరాల స్థలం మంజూరు కోసం ప్రయత్నం .3)అలాగే భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదు కోట్ల నిధులు మంజూరుకు ప్రయత్నం .4 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్లుగా కురువ బంధువులకు గొర్రెలు మేకలు 90% సబ్సిడీతో ఆంధ్రప్రదేశ్‌లోని అన్నిజిల్లాలోని కురబలకు ఇవ్వాలని అందించడం 5 రాయలసీమలో ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్సీ గాని నామినేటెడ్ పోస్టు కురుబలకు ఇవ్వలేదు కాబట్టి ఇకమీదటైనా కురబలకు కేటాయించాలని మనవి చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాస్ దర్శకత్వం మేధావి ఫోరం సభ్యులు ఐఆర్ఎస్ యాదగిరి ప్రగతి ఆర్గనైజర్ కె.వి రమణ ,సీఐ లీలారాణి మాజీ జిల్లాకురవ సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య మరియు తిరుపతి జిల్లా కురవ సంఘం సభ్యులు కురవ బంధువులు పాల్గొన్నారు.

## నారాయణగిరి శ్రీవారి పాదాల వద్ద వేడుకగా ఛత్రస్థాపనోత్సవం





తిరుమల,జూలై 30, మనం న్యూస్: తిరుమల నారాయణగిరి శ్రీవారి పాదాల వద్ద ఆదివారంఛత్ర స్థాపనోత్సవంవే డుక గాజరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి పాదాల వద్ద టీటీడీ అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్ఠించారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి పూజా సామగ్రి, పుష్పాలు, నైవేద్యం, గొడుగుతో మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాడ వీధుల గుండా అర్చక బృందం మేదరమిట్టకు చేరుకున్నారు. అక్కడి నుండి నారాయణగిరికి విచ్చేశారు. ముందుగా శ్రీవారి పాదాలకు తిరుమంజనం చేపట్టారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం అలంకారం, పూజ చేసి నైవేద్యం సమర్పించారు. వేదపారాయణదారులు ప్రబంధ శాత్తుమొర నిర్వహించారు. ఆ తరువాత భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. తిరుమల ఏడుకొండల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామివారు మొదటగా కాలు మోపినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ద్వాదశి నాడుఛత్రస్థాపనో త్సవం నిర్వహిం చారు. ఈ ఉత్సవానికి మరో నమ్మకం కూడా ఉంది. సాధార ణంగా ఈ కాలంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణ గిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండడంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. ఈ గాలుల నుంచి ఉపశమనం కల్పించాలని వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్ఠిస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన ఎటి.గోవిందరాజ దీక్షితులు, అర్చకులు ఎ.గోవిందాచార్యులు, ఏఎస్.కృష్ణచంద్ర దీక్షితులు, పార్పత్తేదార్ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో కొనసాగుతున్న అక్రమ కట్టడాలు





గుర్రంకొండ, జూలై 30, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా గుర్రకొండ ఇందిరమ్మ కాలనీ అక్రమ కట్టడాలకు అడ్డాగా మారింది.ఇందిరమ్మ కాలనీ హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్నందున నివాస గృహాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో వ్యాపార సముదాయం నిర్మించడం కాకుండా ముందు భాగాన ఉన్న ఖాళీ స్థలంలో నూతనంగా మరో రూము నిర్మాణానం చేపట్టారు. దానికి ఎవరు అనుమతి ఇచ్చారో తెలియడం లేదని కాలనీ వాసులు అనుకొంటున్నారు.సదరు ఇంటిలో కాపురమైతే లేరు కానీ దుకాణాలు మాత్రం ఉన్నాయి.ఇలాంటి కట్టడాలు అధికారులు అడ్డుకోకుంటే కాలనీకి రోడ్డు పొడవునా ఎవరికి ఇష్టము వచ్చినట్లు వారు రూములు కట్టుకొనే అవకాశం ఉంది. ఇంతవరకు అధికారులు ఈ కట్టడాన్ని గమనించారో లేదో తెలియడం లేదని, వెంటనే అధికారులు స్పందించి అడ్డుకుంటారో లేదో వేచి చూద్దామని ప్రజలు గుసగుసలాడుకొనుచున్నారు.

## శివాలయ నిర్మాణం కోసం మేఘారెడ్డి రూ. 1లక్షా 50వేల విరాళం



వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : వనపర్తి ముద్దు బిడ్డ, నియోజకవర్గ నాయకులు, పెద్దమందడి ఎంపిపి తూడి మేఘారెడ్డి ఖిల్లాఘణపురం మండలం మల్కాపూర్ గ్రామంలో శివాలయం నిర్మాణం కోసం రూ. 1లక్షా 50వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తూడి మేఘారెడ్డిని అభినందించారు. శివాలయం నిర్మాణం కోసం ఆర్థిక సాయం చేయాలని గ్రామస్తులు తూడి మేఘారెడ్డి అడగడంతో స్పందించిన ఆయన రూ. 1లక్షా 50వేలను అందించారు. కార్యక్రమంలో ఘణపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు కె. రమేష్ గౌడ్, సురేందర్ గౌడ్, పోలీపూర్ ఖలీల్, గ్రామ పెద్దలు, ఎంఇఓలు కొండారెడ్డి, మణ్యపురెడ్డి, పిఇటి కొండారెడ్డి, మాజీ సర్పంచు నరేందర్ గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : వనపర్తి బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్తగా వంగూరు ప్రమోద్ రెడ్డి, వనపర్తి పట్టణ సమన్వయ కర్తగా అరుణ్ ప్రకాష్, సీనియర్ సమన్వయకర్తగా రాములు యాదవ్‌లను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి గడపూ ప్రభుత్వ పథకాలు చేరాలని, ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరించాలని మంత్రి వారికి సూచించారు. అలాగే 60ఏళ్లలో జరగని అభివృద్ధి 9ఏళ్లల్లో సిఎం కేసిఆర్ నాయకత్వంలో జరిగిందని ప్రజలకు వివరించాలన్నారు. అన్నీ రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రజలకు చెప్పాలని సూచించారు.

## గద్వాల కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన మందకృష్ణ



వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని దళిత వాడలో ఉన్న గద్వాల కృష్ణ కుటుంబాన్ని ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాతృమూర్తి గద్వాల సవరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంద కృష్ణ మాదిగ వారి నివాసానికి విచేచసి సవరమ్మచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మందకృష్ణతోపాటు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేశవులు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకలు గంధం గట్టయ్య, గంధం నాగరాజు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్ గంధం రత్నయ్య, మహాజన పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు డి. రవి ప్రసాద్ తదితరులు పాల్గొని కృష్ణ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన మదర్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ

- దుప్పట్లు పాదరక్షణలు దోమతెరలు పంపిణీ



భద్రాచలం,జులై 30( మనం న్యూస్) : భద్రాచలం వరద బాధితులకు పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు అండగా నిలిచి మేమున్నామని భరోసా కల్పిస్తున్నారు. అందులో ప్రధానంగా మదర్, ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహకారంతో భద్రాచలం వరద బాధితులకు సుమారు 500 కుటుంబాలకు దుప్పట్లు దోమతెరలు తో పాటు పాదరక్షలు అందించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీలో సర్వం కోల్పోయిన వరద బాధితులకు ఎంతో కొంత అండగా నిలటావాలని ఉద్దేశంతో గుంజి అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో మదర్ ఎన్జీవో ఆధ్వర్యంలో వరద బాధితులకు వస్తువుల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గతంలో కూడా అనేక సందర్భాలలో పేదలకు అండగా నిలిచిన సందర్భాలు ఉన్నాయని గుర్చి వేశారు. భద్రాచలం ఏజెన్సీలో వరదల వల్ల సర్వం కోల్పోతున్న పేదలకు మరింత మంది స్వచ్ఛంద సేవకులు ముందుకు వచ్చి ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలని కోరారు. మదర్ ఎన్జీవో ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా పేదలకు అండగా నిలిచేందుకు ముందుంటామని స్పష్టం చేశారు.

# చిన్నన్నకు మతిభ్రమించింది

- 3సార్లు ఎమ్మెల్యే, ఒక్కసారి మంత్రి అయినా అభివృద్ధి శూన్యం
- జిల్లా ప్రజలు చైతన్య వంతులు
- 'మనం'తో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : వనపర్తి మాజీ ఎమ్మెల్యే, మంత్రి జిల్లెల చిన్నారెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఏర్పుల గట్టు యాదవ్ పేర్కొన్నారు. మంత్రి, ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే జి. చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. మున్సిపల్ వైస్ ఛైర్మన్ గట్టు యాదవ్ 'మనం'తో ఆదివారం పలు విషయాలు వెల్లడించారు. వనపర్తి జిల్లా ప్రజలు చైతన్య వంతులని, ప్రజలు మిమ్మల్ని మూడు సార్లు ఎమ్మెల్యేను, ఒక్క సారి మంత్రిగా పట్టం కట్టారని గుర్తు చేశారు. కానీ మీరు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ భాగస్వామ్యాలు, వనపర్తి టాకీసుల కోసం కబ్జాలు, దొంగలకు దండాలు పెడుతున్నారని విమర్శించారు. 9ఏళ్లల్లో వనపర్తిలో ప్రతి ప్రగతి మంత్రి, ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నీళ్ల తేలేని చేతగాని చిన్నారెడ్డి ఆఖరుకు మంత్రి పదవి కోసం పోతిరెడ్డిపాడు కాల్వకు మద్దతు పలికి సైమన్‌గో బ్యాక్ అని అన్నారని చెప్పారు. మా నాయకుడు పదవి కోసం పాకులాడలేదని, అధికారం కోసం ఆశపడలేదన్నారు. సిఎం కేసిఆర్ అడుగు జాడల్లో 14ఏళ్ల తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. సర్కారు మట్టి, సర్కారు రహదారి ఎలా వేరవుతుందని, మీ విషయాల గురించి మాట్లాడాలి అంటే మాకు సంస్కారం అడ్డు వస్తుందని తెలిపారు. కాంగ్రెస్, టిడిపి నాయకులు చేసిన కబ్జాలు ఖాళీ చేయించి ప్రజల కోసం ఉపయోగిస్తున్న నాయకుడు మంత్రి నిరంజన్ రెడ్డి అనిఅన్నారు. ప్రజలు నమ్మి అధికారం ఇచ్చినప్పుడు పని చేయడానికి చేతగాని సన్నాసులు అన్నీ రంగాల్లో వనపర్తిని అభివృద్ధి చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి మీద పడి ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రిపై చేసిన ఆరోపణల్లో ఒక్క ఆధారంతోనైనా రండి చర్చిద్దామని చిన్నారెడ్డికి సవాల్ విసిరారు.

## మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెబ్బేటి మల్లికార్జున్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : మణిపూర్‌లో జరుగుతున్న హింస, దమనకాండ, దుర్మార్గ చర్యలకు పాల్పడ్డ హంతక ముఠాలపై చర్యలు తీసుకొని శాంతిని నెలకొల్పి ప్రజలకు రక్షణ కల్పించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెబ్బేటి మల్లికార్జున్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని సిఎన్ఆర్ హైస్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన నెల పొడుకు సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలంగాణ సాహితి, వెన్నెల సాహిత్య అకాడమీ, తెలంగాణ అరసం సంయుక్త ఆధ్వర్యంలో 'మణిపూర్ దమన కాండ'పై కవి సమ్మేళం నిర్వహించారు. ముందుగా మణిపూర్‌లో మృతి చెందిన ప్రజలకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ కవులు సంతాపం తెలిపారు. కవి సమ్మేళనానికి పెబ్బేటి మల్లికార్జున్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన సంఘటన దేశ సమగ్రతకు మచ్చుతునకలాంటిదని, బలహీన వర్గాల వారిని, గిరిజనులని అమాయక ప్రజల్ని, ఆడ బిడ్డలను హింసించడం అమానవీయమని, మైనార్టీలపై దాడులు చేయడం మనువాదన లక్ష్యంగా సాగుతున్న దుర్మార్గపు చర్యలు జరుగుతుంటే రాజ్యదండాలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నించారు. జిల్లా కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు డి. రాములు మాట్లాడుతూ మణిపూర్‌లో స్త్రీలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారంచేయడం అమానవీయమని, దేశానికే అవమానకరమని, మనుషులను మనుషులుగా చూడని సమాజం ఏ సమాజమని నిలదీశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఐడియాలజీ కార్యదర్శి ఓ శోభన్ బాబు మాట్లాడుతూ అక్కడున్న ఆభరణాలను, గనులను దోచుకోవడానికి వ్యాపారాల చాటున, మతాల చాటున కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న దుర్మార్గాలను వెంటనే అరికట్టి హంతకులను శిక్షించాలన్నారు. సాధారణ జనజీవనం అస్తవ్యస్థంగా మారిన మణిపూర్‌లో సాధారణ స్థితిని సత్వరమే పునరుద్ధరించాలని, మూడు నెలలుగా అట్టుడికి పోతున్న మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని కవులు తమ కవితలు, పాట ద్వారా కవితా గానం చేశారు. కవి సమ్మేళనంలో అర్కల రాజేష్, ఎదిరేపల్లి కాశన్న, బోనాసి తిరుపతయ్య, కాశీదాస్, రూప, కల్వకోలు మద్దిలేటి, ముచ్చర్ల దినకర్, కందికొండ మోహన్, వనపట్ల సుబ్బయ్య, భాను చందర్, వల్లభాపురం జనార్ధన్, ఖాజామైనోద్దీన్, ప్రమోద్ కుమార్, రాజశేఖర్ భరద్వాజ్, కోట్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణకు మొక్కలు నాటాలి



వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : ఆజాద్‌కి అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటి నీటిని సంరక్షించుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ సందేశం మన్‌కీ బాత్ 103వ. ఎపిసోడ్ జిల్లాలోని 33వ వార్డులో పాపమ్మ గృహంలో మాజీ కౌన్సిలర్, జిల్లా ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ అధ్యక్షతన మన్‌కీ బాత్ కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి నీటి సంరక్షణకు కృషి చేయాలని, ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయజెండాను ఎగరవేయాలని సూచించారు. యువకులు క్రీడల్లో రాణించాలని, అలాగే మత్తు పానీయాలకు, ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. భారత దేశానికి ప్రపంచ దేశాల్లో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. తిరుపతిలో జరిగిన సాంస్కృతిక, సాహిత్య కళాకారుల్లో భారత దేశానికి కీర్తి ప్రతిష్టలు పతాక స్థాయిలో ఉండాలని సూచించారు. అన్నీ సామాజిక రంగాల్లో ముందుడాలన్నారు. కార్యక్రమంలో మన్ కీ బాత్ జిల్లా ఇన్‌ఛార్జీ రామన్న, వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, సీతారాములు, అధికార ప్రతినిధులు బచ్చు రాము, పెద్దిరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, కవితా, సరోజా, భాగ్యమ్మ, పద్మ, జ్ఞానేశ్వర్ బాలయ్య, పట్టణ కార్యదర్శి సూగురు రాము, భవదీయ రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీకి సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- 3500 కోట్ల బకాయిలు చెల్లించాలి
- సేవ్ ఆర్టీసీ పేరుతో సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జూలై 30 (మనంప్రతినిధి): సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సేవ్ ఆర్టీసీ పేరుతో కొత్తగూడెం శేషగిరి భవన్లో సిపిఐ సిపిఎం వామపక్ష కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ కె సాబీర్ పాష మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో ప్రజలకు సేవ చేస్తూ ప్రజాదరణ పొందిన సంస్థగా పేరుగాంచిన ఆర్టీసీ ని పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని, తెలంగాణ ఏర్పడక ముందు 56 వేల మంది కార్మికులు ఉండగా నేడు ఆ సంఖ్య 44 వేలకు తగ్గిందని ఆర్టీసీలో, 15 వేల ఖాళీలు ఉండగా ఏ ఒక్కరిని కూడా రిక్రూట్ చేయలేదని వివిధ కారణాలతో చనిపోయిన ఉద్యోగుల పిల్లలు 1200 మందికి ఉద్యోగాలు ఇవ్వలేదని, 3500 కోట్లు ఆర్టీసీకి, ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా, మొత్తం ఆర్టీసీని అస్తవ్యస్తం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. బస్సుల సంఖ్యను కూడా గురించి ప్రైవేట్ బస్సులకు అవకాశం కల్పించటం దారుణమని, ఆర్టీసీ లక్ష కోట్ల ఆస్థితో తెలంగాణ ప్రజలకు భాండాగారంగా ఉందని దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీ సమ్మె కాలంలో సీఎం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేకుంటే సేవ్ ఆర్టిసి పేరుతో కమ్యూనిస్టు పార్టీలు ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంఘాలను కూడగట్టి రాష్ట్రవ్యాపిత ఉద్యమాలకు కార్యాచరణ చేస్తామని ప్రకటించారు.సిపిఐ ఎంఎల్ ప్రజాబండ జిల్లా కార్యదర్శి కెచ్చల రంగయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ అడ్వైజర్ దమ్మాలపేట శేషయ్య సిపిఎం న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, కందగట్ల సురేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో సకల జనుల సమ్మెతో ఆర్టీసీ, సింగరేణి, అసంఘటిత, సంఘటిత రంగాల కార్మికులు సాగించిన వీరోచితమైన పాత్ర మరువలేనిదని చెప్పారు. కార్మికుల కళ్ళల్లో నీళ్లు వస్తే, వాటిని చేతులతో తుడిచేస్తామని, కాలికి ముల్లు గుచ్చుకుంటే అంటితో పీకేస్తామని కార్మికులను ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బంగారు తెలంగాణలో కార్మిక కర్షకులు అన్ని రకాల హక్కులతో ఉంటారని చెప్పిన మాటలునీటి మూటలుగా మారిపోవడం దుర్మార్గమని, దుయ్యబట్టారు. తెలం గాణ వస్తే సమ్మెలు, ధర్నాలు, ఉండవని కాంట్రాక్టు కార్మికులు కూడా ఉండరని, అంతా పర్మనెంట్ అవుతారని కొత్త పరిశ్రమలు కొత్త ఉద్యోగాలు వస్తాయని చెప్పిన మాటలు ఎండమావులుగా, నీటి మీద రాతలుగా మారిపోయాయని, తెలంగాణ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని ప్రభుత్వ రంగ సంస్థలైన ఆర్టీసీని ప్రైవేటుపరం చేయాలని చూస్తే తీవ్ర ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల భాస్కర్ అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా నాయకులు వై శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, జి వీరస్వామి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే నాగభూషణం, సింగ్, సిపిఐ సిపిఎం ప్రజాసంఘాల నాయకులు కే రత్నకుమారి, మణి, మోత్కూరి మల్లికార్జున్, ఏఐటి యుసి నాయకులు వంగ వెంకట్, బోయిన విజయ్, గోనే సురేష్, గోనెల రమేష్, నాగయ్య, కే రామ్మోహన్రావు, వైస్ ఎంపీపీ మల్లికార్జునరావు, జరుపుల ఉపేందర్, హరికృష్ణ, ధనలక్ష్మి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ నందు జరిగిన బోనాల వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, వనస్థలిపురం సిఐ జలందర్ మరియు వ్యకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ జూలై 30(మనం న్యూస్)

## జావలీన్‌ను ప్రారంభించిన వైస్ ఛైర్మన్



వనపర్తి ప్రతినిధి, జులై 30 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ ఆదివారం ప్రారంభించారు. వచ్చే నెల 8న జావలిన్ డే సందర్భంగా వరంగల్‌లో రాష్ట్ర స్థాయి జావలీన్, త్రోబాల్ పోటీలకు వనపర్తి జిల్లా జట్టును ఎంపిక చేశారు. జిల్లాలోని అన్నీ మండలాల క్రీడాకారులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. కార్యక్రమంలో నరసింహ, షరీఫ్, అనిమల్ శ్రీకాంత్, తిరుపతి, క్రాంతి, పిఇటిలు, పీడీలు పాల్గొన్నారు.

## మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేయూత



భీంగల్ ,జూలై30 (మనంన్యూస్); భీంగల్ మండలంలోని పిప్రి గ్రామంలో వరదల వల్ల నిరాశ్రయులైన 20 కుటుంబాలకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, ముచ్కూర్ సొసైటీ ఛైర్మన్ మాలవత్ వెంకటేష్, సర్పంచ్ ఎస్పీ ప్రవీణ్, ఎంపిటిసి స్వామి, ఉపసర్పంచ్ తాంష రవీందర్, ర్రిఇ అధ్యక్షులు అరిగెల జనార్ధన్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భీమర్తి రాజేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్



భీంగల్ జులై 30 (మనం న్యూస్);భీంగల్ మండలం దేవక్క పేట్ గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయిలో స్వచ్ఛత కార్యక్రమాలపై నేషనల్ టీం సభ్యులు పాయాజ్ మరియు నిజామాబాద్ జిల్లా డిపిఎం సాయిల్ ఆదివారం సందర్శించారు. గ్రామంలో స్వచ్ఛభారత్ మరియు మరుగుదొడ్లు డంపింగ్ యార్డు. ఇంకుడు గుంతలు మరియు స్మశాన వాటికలను గ్రామంలో జరుగు సంక్షేమ కార్యక్రమాలపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించి వివరాలను ఆన్లైన్‌లో పొందుపరచారు.ఈ సంధర్బంగా డిపిఎం సాయిలు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరుమరుగు దొడ్లు వినియోగించువాలని అన్నారు. ఇంటింటికి మహిళలు తడి చెత్త పొడి చెత్త వాడటం పట్ల డీపీఎం సాయిలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంగ మోహన్, ఐకెపి ఎపిఎం కుంట శ్రీనివాస్, సీనియర్ సిసిపురస్తూ నరేష్,గ్రామ సర్పంచ్ అనిల్, గ్రామ సెక్రెటరీ విజేందర్, సి సి గంగాధర్,గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్

పినపాక, జులై 30(మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం విప్పల గుంపు వలస ఆదివాసి గ్రామంలో మడివి కమల అనే మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుందన్న విషయం తెలుసుకున్న ఈ బయ్యారం ఎస్సై నాగులు మీరా ఖాన్ వెంటనే స్పందించారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న వలస ఆదివాసి కమలను 108 కు సమాచారం అందించి మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స అందించాలని ఆయన కోరారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలుసుకుంటున్నామని తెలియజేశారు. మణుగూరు హాస్పిటల్‌కి ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. సమయానికి ఎస్ఐ స్పందించడంతో ఆదివాసి గిరిజన మహిళ కమలకు ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలియజేశారు. ఆపద సమయంలో మానవత్వం చాటుకున్న ఎస్ఐ నాగుల్ మీరా ఖాన్ ను పలువురు అభినందించారు



# ఛాంపియన్ జట్లకు మనకు అదే తేడా..

## టీమిండియాపై మాజీ క్రికెటర్ విమర్శలు

వెస్టిండీస్‌పై రెండో వన్డేలో భారత జట్టు ఓటమిని అభిమానులే కాదు మాజీ క్రికెటర్లు తేలికగా తీసుకోవడం లేదు. వరల్ క్లాస్ జట్టు అయి ఉండి అధ్వాన్నంగా ఆడడంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ టీమిండియాను కడిగి పారేశాడు. టెస్టు క్రికెట్ తప్పిస్తే.. గత కొన్నాళ్లుగా వన్డేలు, టీ20ల్లో భారత జట్టు దారుణంగా విఫలం అవుతోందని అన్నాడు. డబ్బులు, అధికారం అన్నీ ఉన్నా కూడా సాధారణ విజయాలకే పొంగిపోతున్నామని, చాంపియన్ జట్టు కావడానికి మనం చాలా దూరంలో ఉన్నాం అని విమర్శలు గుప్పించాడు.

'బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్ ఓడిపోయాం. గత రెండు టీ20 వరల్ కప్స్‌లో టీమిండియా చెత్త ఆటతో మధ్యలోనే ఇంటిదారి పట్టింది. అంతేకాదు వరల్ టాప్ జట్లు ఇంగ్లండ్ అంత దూకుడుగా, ఆసీస్ అంత విధ్వంసకంగా భారత జట్టు ఆడడం లేదు' అని వెంకటేశ్ ప్రసాద్ గుర్తు చేశాడు. ఈకాలం భారత క్రికెటర్లకు డబ్బు, గర్వం వల్ల ఆటపై దృష్టి పెట్టడం లేదని 1983 వరల్ కప్ కెప్టెన్ కపిల్ దేవ్ కూడా విమర్శించాడు.

### రోహిత్, కోహ్లీ గైర్హాజరీలో..

విండీస్తో టెస్టు సిరీస్ నెగ్గిన టీమిండియా వన్డే సిరీస్లో కూడా అవలీలగా సొంతం చేసుకుంటుంది అనుకున్నారంతా. కానీ, రెండో వన్డేలో ఆతిథ్య జట్టు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. తొలి వన్డే ఓటమి నుంచి అనూహ్యంగా పుంజుకొని భారత్ను చిత్తు చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గైర్హాజరీలోని ఇండియా 181 పరుగులకే ఆలౌటయ్యింది. ఇషాన్ కిషన్(57) ఒక్కడే వరుసగా రెండో హాఫ్ సెంచరీతో రాణించాడు. స్వల్ప లక్ష్యాన్ని విండీస్ 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

# ఇంగ్లండ్ కౌంటీ జట్టుకు షాకిచ్చిన రహానే.. కారణం అదేనా..?

భారత వైస్ కెప్టెన్ అజింక్యా రహానే ఇంగ్లండ్ కౌంటీ జట్టు లీసెస్టర్షైర్ కు షాకిచ్చాడు. త్వరలో జరుగున్న వన్డే కప్ నుంచి తప్పుకుంటున్నట్టు అతను యాజమాన్యానికి చెప్పేశాడు. అతడి నిర్ణయాన్ని క్లబ్ కూడా స్వాగతించింది. 'రహానే పరిస్థితిని మేము అర్థం చేసుకోగలం. డబ్ల్యూటీసీ ఫైనల్, వెస్టిండీస్ టూర్ కారణంగా రహానే జట్టుతో కలవలేదు.అయితే.. 35 ఏళ్ల రహానే ఆగస్టు – సెప్టెంబర్ మధ్య విశ్రాంతి తీసుకోవాలని అనుకుంటున్నాడు. అందుకనే అతను వన్డే కప్లో ఆడడం లేదని సమాచారం ఇచ్చాడు. దాంతో, కౌంటీ చాంపియన్షిప్, టీ20 బ్లాస్ట్ మ్యాచ్లకు రహానే స్థానంలో పీటర్ హ్యాండ్స్కాంబ్ను తీసుకుంటున్నాం' అని లీసెస్టర్షైర్ ఓ ప్రకటనలో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం అయితే.. జూన్లోనే రహానే లీసెస్టర్షైర్ జట్టుతో కలవాల్సింది.

### ఐపీఎల్ 16వ సీజన్లో రహానే

ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఫైనల్ చేరడానికి రహానే అద్భుత బ్యాటింగ్ ఓ కారణం. మిడిలార్డర్లో దంచికొట్టి సెలెక్టర్ల దృష్టిలో పడిన అతను ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్ జట్టుకు ఎంపికయ్యాడు. దాదాపు రెండేళ్ల తర్వాత జట్టులోకి వచ్చిన ఈ మాజీ కెప్టెన్ రెండు ఇన్నింగ్స్లోనూ విలువైన రన్స్ కొట్టాడు. గాయం బాధిస్తున్నా కూడా తొలి ఇన్నింగ్స్లో హాఫ్ సెంచరీ రెండో ఇన్నింగ్స్లో 46 పరుగులతో జట్టును ఆదుకున్నాడు.





# టెస్టుల్లో బ్రాడ్ అరుదైన ఫీట్..

## భారత జట్టుపై తొలి హ్యాట్రిక్ వీరుడు అతనే

ఇంగ్లండ్ లెజెండరీ బౌలర్ స్టువార్ట్ బ్రాడ్ అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ పలికి అభిమానులకు షాక్ ఇచ్చాడు. ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకడైన అతను యాషెస్ ఐదో టెస్టుతో ఆటకు గుడ్ బై చెప్తున్నట్టు ఈరోజు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ అతడి రికార్డులు గుర్తు చేసుకుంటున్నారు. టెస్టుల్లో తిరుగులేని బౌలర్ అయిన బ్రాడ్ 12 ఏళ్ల క్రితం భారత జట్టుపై అరుదైన ఫీట్ సాధించాడు.అవును.. టీమిండియాపై టెస్టు ఫార్మాట్లో హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్గా రికార్డు సృష్టించాడు. ఈ మధ్య ఎందరో గొప్ప బౌలర్లు వచ్చినా ఎవరూ కూడా సుదీర్ఘ క్రికెట్లో మన జట్టుపై హ్యాట్రిక్ తీయలేకపోయారు.

భారత జట్టు 2011లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. నాటింగ్హామ్ స్టేడియంలో జరిగిన రెండో టెస్టులో బ్రాడ్ హ్యాట్రిక్తో హడలెత్తించాడు. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అతను వరుస బంతుల్లో ఎంఎస్ ధోనీ, హర్భజన్ సింగ్, ప్రవీణ్ కుమార్‌లను ఔట్ చేశాడు. అప్పటివరకూ రాహుల్ ద్రవిడ్(117) సెంచరీతో భారత జట్టు పటిష్ఠ స్థితిలో ఉంది. అయితే.. బ్రాడ్ మ్యాజిక్‌తో 288 పరుగులకే ఆలౌటయ్యింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ బ్రాడ్ రెండు వికెట్లతో చెలరేగాడు. దాంతో, ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 319 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. సంచలన బౌలింగ్‌తో ఆకట్టుకున్న బ్రాడ్కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

### ఆస్ట్రేలియా పాలిట విలన్

ఇదొక్కటే కాదు పలుమార్లు ఈ కుడిచేతివాటం పేసర్ అద్భుత స్పెల్స్ వేశాడు. 2015లో జరిగిన యాషెస్ సిరీస్లో 15 పరుగులకే 8 వికెట్లు కూల్చి ఆస్ట్రేలియా పాలిట విలన్‌గా మారాడు. అంతేకాదు ఆసీస్‌పై 150 వికెట్లు తీసిన తొలి ఇంగ్లండ్ బౌలర్‌గా అతను ఈ మధ్యే చరిత్ర సృష్టించాడు.

# ఐపీఎల్ వల్లే ఆసియా గేమ్స్ జట్టులోకి..

## ఆ ఇన్నింగ్స్ నా జీవితాన్ని మార్చేసింది : రింకూ సింగ్



ఐపీఎల్ పదహారో సీజన్‌లో సంచలన ఇన్నింగ్స్ ఆడిన కోల్కతా స్టార్ రింకూ సింగ్‌ను ఎవరూ మర్చిపోలేరు. గుజరాత్ టైటాన్స్‌పై ఆఖరి ఓవర్లో ఐదు సిక్సులతో అతను ఒక్కసారిగా హీరో అయిన విషయం తెలిసిందే. దాంతో, ఆసియా గేమ్స్‌లో ఆడే భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. టీమిండియా జెర్సీ వేసుకొనే అవకాశం రావడంపై ఈ సిక్సర్ల కింగ్ తొలిసారి స్పందించాడు. ఐపీఎల్ వల్లే తాను భారత జట్టులోకి వచ్చానని ఓ వీడియోలో అన్నాడు. ఈ వీడియోను బీసీసీఐ ట్విట్టర్లో పెట్టింది.




# సీన్ టు సీన్ రీమేక్ చేయలేదు

## భోళాశంకర్‌పై తమన్నా ఇంట్రెస్టింగ్ కామెంట్స్

కొన్నాళ్లుగా నెట్టింట తమన్నా ఫీవర్ నడుస్తోంది. ఎందుకనేది నెటిజన్లు, మూవీ లవర్సుకు ఇప్పటికే అర్థమై ఉంటుంది. తమన్నా ప్రస్తుతం రెండు భారీ ప్రాజెక్టుల్లో నటిస్తోండగా.. వీటిలో ఒకటి టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్లో నటిస్తున్న చిత్రం భోళా శంకర్. వేదాళమ్ రీమేక్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మెహర్రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తమన్నా భాటియా ఫీ మేల్ లీడ్ రోల్లో నటిస్తోంది. ఆగస్టు 11న విడుదల కానుంది. ఈ చిత్రంలో చిరంజీవి సోదరిగా నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన భోళాశంకర్ గ్లింప్స్, పాటలు, టీజర్, ట్రైలర్ నెట్టింట మంచి వ్యూస్ రాబడుతున్నాయి. ఏకే ఎంటర్టైన్మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. భోళా శంకర్ లో సుశాంత్, మురళీ శర్మ, రఘుబాబు, రావు రమేశ్, వెన్నెల కిశోర్, పీ రవి శంకర్, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి, రష్మీ గౌతమ్, ఉత్తేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 10న విడుదల కానుంది.

### నితిన్- శ్రీలీల మెలోడీ
## సాంగ్ లుక్ అదిరింది..
#### ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ డేంజర్ పిల్లా అప్‌డేట్



మాచర్ల నియోజకవర్గం సినిమా తర్వాత వక్కంతం వంశీ దర్శకత్వంలో నితిన్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ ఎంటర్టైనర్గా వస్తున్న ఈ చిత్రానికి ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ టైటిల్ ఫిక్స్ చేశారు. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ సినిమా నుంచి డేంజర్ పిల్లా లిరికల్ ప్రోమోను నేడు ఉదయం 11 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేశారు మేకర్స్. సాంగ్ లుక్ చేస్తూ.. హర్ట్ టచింగ్ మెలోడీగా పాట ఉండబోతున్నదని తెలియజేశారు. ఈ చిత్రానికి హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తున్నాడు.

మనం సినిమా manamcinema

# మేడ్ ఇన్ హెవెన్‌లో వధువులుగా మృణాల్, రాధిక



ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ నుంచి వచ్చిన మేడ్ ఇన్ హెవెన్ వెబ్ సిరీస్ ఎంతటి విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 2019లో వచ్చిన ఈ సిరీస్ ఫ్యామిలీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. పెళ్లిళ్లు స్వర్గంలోనే అవుతాయన్న నానుడినే ఆధారంగా చేసుకొని ప్రముఖ బాలీవుడ్ రైటర్, నిర్మాత జోయా అక్తర్ ఈ సిరీస్ను నిర్మించగా.. వెడ్డింగ్ ప్లానర్స్గా మారిన ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్, వాళ్ల జీవితాల చుట్టూ తిరిగే కథనే ఈ మేడ్ ఇన్ హెవెన్. దీనికి కొనసాగింపుగా సీజన్ 2 వస్తున్న విషయం తెలిసిందే.. ఆగస్ట్ 10 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో సీజన్ 2 స్ట్రీమింగ్ అవ్వనుంది. అయితే సీజన్ 2 వెబ్ సిరీస్ సంబంధించి మేకర్స్ సాలిడ్ అప్డేట్ను అందించారు.

# టాక్ ఆఫ్ ది టౌన్‌గా ఫహద్ ఫాసిల్..

## రత్నవేలు పాత్రకు మూవీ లవర్స్ ఫిదా

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ యాక్టర్లలో టాప్ ప్లేస్‌లో ఉంటాడు మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్. ఈ స్టార్ యాక్టర్ వడివేలు, ఉదయనిధి స్టాలిన్ ప్రధాన పాత్రల్లో నటించిన నాయకుడు కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఇందులో రత్నవేలుగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించాడు. జులై 14న నాయకుడు (మామన్నన్ తెలుగు వెర్షన్) చిత్రాన్ని విడుదల చేశారు. ఫహద్ ఫాసిల్ తన పాత్రలో జీవించాడని, ఈ మాస్టర్ పీస్ యాక్టింగును అస్సలు మిస్సవద్దని సినిమా చూసిన నెటిజన్లు చెబుతున్నారు. రత్నవేలు క్యారెక్టరుకు సంబంధించిన స్టిల్సును షేర్ చేస్తూ.. సినిమాపై హైప్‌ను మరింత పెంచేస్తున్నారు మూవీ లవర్స్. నాయకుడు సినిమాకు ఫహద్ ఫాసిల్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడని, తన యాక్టింగ్‌తో చంపేశాడని అంటున్నారు సినీ జనాలు. ఫహద్ ఫాసిల్‌ను తమిళ దర్శకుడు మారి సెల్వరాజ్ ప్రజెంట్ చేసిన తీరుకు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. పుష్ప సినిమాతో నెట్టింట హాట్ టాపిక్‌గా నిలిచిన ఫహద్ ఫాసిల్ మరోసారి నాయకుడు చిత్రాన్ని వన్ మ్యాన్ షోలా నడిపిస్తూ.. ట్రెండింగ్‌లో నిలుస్తున్నాడు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.